

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ప్రపంచదేశాల్లో పెరుగుతున్న భారత్ క్రేజ్ 9లో
భారతీయ రైల్వేలపైనే ఐఎస్ఐ ఫోకస్

గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-8-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 196 పేజీలు: 12 వెల: 6.50

# తాగునీటికి ప్రాధాన్యత

వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
డేటా సెంటర్లకు నీటి సీటి సరఫరాపై దుష్ప్రచారం
అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
జలవనరుల శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం


శుక్రవారం జలవనరుల శాఖపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార జలహారతి కార్యక్రమాల అమలుపై సిఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సిఎంకు తెలియచేసింది. ఇసిఆర్ఎఫ్ గ్యాప్-1, గ్యాప్-2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సిఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో >>2



ఉగ్రవాదులు మూల్యం చెల్లించాల్సిందేనని చెప్పిన ఆపరేషన్ సింధూర్
శాంతి, పరస్పర సహకారమే విదేశాంగ విధానానికి పునాది
స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతికి రాష్ట్రపతి ముర్ము సందేశం

వికసిత్ భారత్ లక్ష్యసాధనలో

# భాగస్వాములు కండి

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** వికసిత్ భారత్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్క భారతీయ పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యసాధనవైపు వడివడిగా అడుగులు పడుతోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. 80వ స్వాతంత్రయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. జాతీయభద్రతకోసం ప్రభుత్వం, సమాజం ఏకతాటిపై నిలిచి >>2

సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణకు

# సుప్రీంలో ఊరట

ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్ కొట్టివేత

- హైకోర్టు తీర్పును సమర్థించిన ధర్మాసనం
- అమరావతి అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకున్న తర్వాత ల్యాండ్ పూలింగ్ చేశారని ఆళ్ల ఆరోపణ

**విజయవాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి పి.నారాయణకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. అమరావతి అసైన్డ్ భూముల ల్యాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో పూర్తిగా డిస్మిస్ చేసింది. రాజకీయ కారణాలతో ఇలాంటి అంశాలు లేవనెత్తుతున్నారని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఈ వ్యవహారంపై సిఐడి నమోదు >>2



అర్ధరాత్రి వెలుగొండ టన్నెల్స్‌లోకి మంత్రి నిమ్మల

# పనుల పరిశీలన

అధికారులకు, గుత్తేదారులకు మార్గ నిర్దేశం
అలసత్వం వహిస్తే సహించం: మంత్రి హెచ్చరిక

**మార్కాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్తప్రతినిధి:** మూడు జిల్లాల సాగునీరు, తాగునీరు అందించే భారీ సాగునీటి ప్రాజెక్ట్ అయిన వెలుగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర ప్రయత్నాలు సాగిస్తుంది. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి కృష్ణానది నుంచి నీటిని విడుదల చేసేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు స్వయంగా వెలుగొండ పనులను పరివేక్షిస్తున్నారు. గురువారం సాయంత్రం వరకు వెలుగొండ నిర్వాసితులతో మాట్లాడిన రామనాయుడు ఆ తర్వాత అర్ధరాత్రి సమయములో సొరంగా నిర్మాణాల్లోకి వెళ్లి పనులను పరిశీలించారు.

వారం రోజుల్లో మిగిలిపోయిన పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలని అధికారులకు, గుత్తేదారులకు మార్గ నిర్దేశం చేశారు. సొరంగ నిర్మాణాల్లో పూర్తి కావలసిన పనులపై మంత్రి రామనాయుడు స్వయంగా సొరంగాలోకి వెళ్లి పరిశీలించారు. దాదాపు 4 గంటల పాటు టన్నెల్‌లోనే ఉండి, టీబీఎం మెషిన్ వెలికితీత, లైనింగ్ పనులను అధికారులు, ప్రతినిధులతో కలిసి స్వయంగా చర్చించారు. ఉన్న పనులను మరో వారంలో పూర్తి చేయాల్సి ఉంది. ఈ నెలలోనే జంట సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను విడుదల చేసేందుకు పనులను సర్వ వేగంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నల్లమల సాగర్‌లో కృష్ణా జలాలకు జలహారతి ఇస్తారని మంత్రి స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా ప్రజల 3 దశాబ్దాల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతుందన్నారు. గతంలో గొడ్డలి పార్టీ నాయకుడు వెలుగొండను జాతికి అంకితం చేశామంటూ ప్రజలను మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. వెలుగొండ నీటిని విడుదల చేసేందుకు ముందుగా రైల్ రన్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పనులను కృతజ్ఞతలు పూర్తి చేసి నెలాఖరులోపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయడమే తమ కర్తవ్యమన్నారు.

డ్వాక్రా సభ్యులకు శుభవార్త

# రూ.3 లక్షల రుణం



ఆపై సబ్సిడీ అందజేత
పిఎంఎఫ్ఎంఇ - స్త్రీనిధి సరికొత్త పథకం
ఆహార శుద్ధి రంగంలో సరికొత్త అవకాశాలు
ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొండపల్లి శ్రీనివాస్


**విజయవాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** డ్వాక్రా మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. మహిళలను ఉపాధి కలిపంచే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'పిఎంఎఫ్ఎంఇ- స్త్రీనిధి' అనుసంధాన పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ పథకం ద్వారా అర్హులైన డ్వాక్రా మహిళలకు ఆహార శుద్ధి యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్వాక్రా మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్ది, వారు ఉద్యోగం కోరుకునే స్థాయి >>2

# పోలవరం సివిల్ వర్క్స్ 90శాత్తం పూర్తి: మంత్రి నిమ్మల

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులతో పాటు మొత్తం 36ప్రాధాన్యతా ప్రాజెక్టులు,ఐడిసి లిఫ్ట్ స్కీమ్ వంటి అంశాలతో పాటు ఎల్‌నినో వంటి సందర్భంలో తాగునీటి అవసరాల నిమిత్తం ఏరకంగా ప్రణాళిక తీసుకుంటున్నాం అనే అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా సమావేశంలో చర్చించడం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అమరావతి సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సివిల్ వర్క్స 90శాతం పూర్తయ్యాయని, భూసేకరణ 94శాతం పూర్తి చేశామని, అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులకు తరలింపు 52శాతంపూర్తయిందని, ఇలా మొత్తం పోలవరం ప్రాజెక్టు ఇప్పటివరకు 77శాతం పూర్తిచేయడం జరిగిందని స్పష్టం చేశారు. మిగిలిన బ్యాలెన్స్ పనులు కూడా త్వరితగతిన, అంటే ఇచ్చినటువంటి షెడ్యూల్డ్ ప్రకారమే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**2027మార్చినాటికి పోలవరం పూర్తి:** పోలవరం ప్రాజెక్టుకు వాస్తవంగా ఇచ్చినటువంటి షెడ్యూల్ 2027 డిసెంబర్, కానీ చంద్రబాబు పుష్కరాలు వస్తున్నాయి కాబటి పుష్కరాల కంటే ముందుగానే పూర్తిచేయండి, మార్చినెలకే అని ఆదేశాలు ఇచ్చారని, దాని ప్రకారమే ఈ 2027మార్చి కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసే లక్ష్యంగానే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో బాగంగానే ఇటీవల మొదటి సారి, గోదావరికి 14లక్షల క్యూసెక్కుల వరద వచ్చినటవంటి పరిస్థితిలో కూడా పనులు ఆగకుండా జరగడం పట్ల సిఎం చంద్రబాబునాయుడు అభినందించారని తెలిపారు. అందుకే గ్యాప్-1 ఈసిఆర్ఎఫ్ పనులు 48శాతం, గ్యాప్-2 ఈసిఆర్ఎఫ్ పనులు 36శాతం పూర్తయ్యాయని వివరించారు. ఈ విధంగా ఈసిఆర్ఎఫ్ డిజైన్స్ ప్రకారం 45.72మీటర్లకుపూర్తి చేసుకోగలుగుతున్నామని, ఈసిఆర్ఎఫ్‌డ్యాంనిర్మాణం వల్ల ఆప్రాంతంలోగండి పోచమ్మ దేవాలయాన్నిపరిరక్షిస్తూ సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారన్నారు.

# సీదిరి అప్పలరాజు జైలు నుంచి విడుదల



షరతులతో బెయిల్ మంజూరు చేసిన సోంపేట కోర్టు
న్యాయస్థానాలపై నమ్మకముంది: మాజీ మంత్రి వ్యాఖ్య

**పలాస (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 14 ప్రభాతవార్త:** వైసిపి నేత, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు జైలు నుంచి విడుదలయ్యారు. అప్పలరాజుకు శుక్రవారం మధ్యాహ్నం సోంపేట ఆరో అదనపు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేయగా, సాయంత్రం జైలు నుంచి విడుదలయ్యారు. రోడ్డు ప్రమాదం కేసులో సాక్ష్యాధారాలను తారుమారు చేశారన్న ఆరోపణలతో జులై 22న పోలీసులు అప్పల రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి >>2

## 21 మంది పోలీసులకు అవార్డులు

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు, అగ్నిమాపక, హోంగార్డు, పౌర రక్షక విభాగాల్లో విశేష సేవలందిస్తున్న సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గ్యాలంట్రీ, సేవా పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న మొత్తం 1057 మందిని ఈ పతకాల కోసం కేంద్ర హోంశాఖ ఎంపిక చేసింది. ఇందులో 92 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 301 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ (శౌర్య పతకాలు), 664 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలు (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) దక్కనున్నాయి. ఈ అవార్డులో >>2

# సెప్టెంబరు నుంచి కులగణన

నోటిఫికేషన్ విడుదల




**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** జనాభా లెక్కల సేకరణకు చెందిన ప్రశ్నావళిని కేంద్ర హోంశాఖ రిలీజ్ చేసింది. 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా 40 ప్రశ్నలు అడగనున్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ నోటిఫికేషన్ జారీ చేశారు. 1948 జనాభా లెక్కల చట్టం కింద ఆ నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. ఇంటింటి సర్వేలో సమాచార సేకరణ కోసం మొత్తం 40 ప్రశ్నలు వేస్తారు. భౌగోళిక, సామాజిక, విద్యా, ఆర్థిక అంశాల వివరాలను ప్రశ్నావళిలో అడగనున్నారు. వ్యక్తి పేరు, ఇంటి యాజమానితో రిలేషన్, లింగం, పుట్టిన తేది, వయసు, మ్యారేజ్ స్టేట్, జీవిత భాగస్వామి పేరు, నేషనాలిటీ లాంటి సమాచారాన్ని సేకరించనున్నారు. ఇక మతపరమైన అంశాల్లో షెడ్యూల్ కులమా లేక షెడ్యూల్ తెగకు చెందిన వారా అని తెలుసుకోనున్నారు. కులం, తల్లితండ్రులు, వైకల్యం, మాతృభాషతో పాటు ఇతర అంశాలను సేకరిస్తారు. అక్షరాస్యత, డిజిటిల్ లిటిరసీ స్టేటస్ కూడా తెలుసుకుంటారు. కోవిడ్19 టీకా తీసుకున్నారా, ఎన్ని బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి, డాక్యుమెంట్ల వివరాలు, మొబైల్ నెంబర్, ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు వివరాలు కూడా సేకరించనున్నారు. లడాక్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు జనాభా లెక్కల సమాచారాన్ని సేకరించనున్నారు. దేశంలోని మిగితా ప్రాంతాల్లో వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ జరగనున్నది. జనాభా లెక్కల్లో భాగంగా తొలిసారి కులం వివరాలను సేకరించనున్నారు. గత ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ భేటీలో కుల వివరాల సేకరణ కూడా చేపట్టాలని నిర్ణయించారు. యావత్ జనాభా లెక్కల ప్రక్రియ మొత్తం డిజిటల్ విధానంలో జరగనున్నది. తొలి దశలో భాగంగా ఇప్పటి హౌజ్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ జరుగుతున్నది. సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆ సమాచారాన్ని సేకరిస్తారు. ఏప్రిల్ 16వ తేదీన ఈ ప్రక్రియ మొదలైంది. దేశవ్యాప్తంగా ఉన్న కట్టడాలు, ఇండ్లు, ఇంటి నిర్మాణాల సమాచారాన్ని ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న విషయం తెలిసిందే. జనాభా లెక్కల నిర్వహణ కోసం కేంద్రం సుమారు 11 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

# తిరుమలలో నెలాఖరున వరుణ యాగం

**తిరుమల,ఆగస్టు 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో దాదాపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సకాలంలో కురవాల్సిన వర్షాలు కురవకపోవడంతో ఎట్టకేలకు టిటిడి వరుణయాగం నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈనెలాఖరులో 30,31తేదీల్లో వరుణయాగం జరిపించేలా తాజాగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. శుక్రవారం ఈ విషయంపై తిరుమలలో టిటిడి అర్చకులు, వేదపండితులు, అదికారులతో చర్చించడం జరిగింది. వరుణయాగంతో దేశం సుభిక్షంగా ఉంటుందని భావిస్తున్నారు. గతంలోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురైనపుడు టిటిడి కారీరిష్టి వరుణయాగం, వరుణజపం నిర్వహించింది. వర్షాభావ పరిస్థితుల్లో వరుణయాగం జరిపించడంపై గతనెలలో "వార్త"ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై టిటిడి బోర్డులో చర్చించినా ఆ దిశగా నిర్ణయాలు తీసుకోలేదు. తాజాగా వైసిపి నుండి ,భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తులతో టిటిడి బోర్డు వరుణయాగం నిర్వహించేందుకు సుముఖత చూపుతున్నట్లు సమాచారం. ఈనెలారులలో రెండురోజులు ఈ యాగం జరిపించేందుకు ఆలోచన చేస్తున్నారు. దీనిపై అదికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ప్రభావం కూడా తెలుగురాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌పై ఆశాజనకంగా లేదు. దీంతో జులై రెండవ వారంలో కూడా వర్షాలు చినుకు అనేది లేకపోవడంతో ప్రజలు ఏప్రిల్, మేనెల ఎండలను చవిచూస్తున్నారు. ఓ వైపు సూర్యుని వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా మరోవైపు రాత్రి వేళ ఉష్ణోగ్రతలు కూడా మరీ దారుణంగా ఉన్నాయి.

# ఆంక్షలు విధించడానికి మీరెవరు?

నల్సార్ విద్యార్థులపై బార్‌కౌన్సిల్ ఆదేశాలు
తప్పుబట్టిన సిజె సూర్యకాంత్




**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** నల్సార్ విద్యార్థులపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాలను, నిరసనను వ్యక్తం చేసే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. ఈ విషయంలో బీసీఐ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు ఏదైనా సమస్యపై నిరసన తెలిపే కారణం ఉంటే ఇందులో బీసీఐకి ఎలాంటి సంబంధం లేదు. మేము మీకు అండగా ఉన్నాం. విద్యార్థులు నాకు లేఖ రాశారు. ఇది విద్యార్థులకు, నాకు మధ్య జరిగే సంభాషణ. బీసీఐ తీసుకున్న చర్య పూర్తిగా అనవసరం. ఎలాంటి కారణం లేకుండా తీసుకున్న చర్య. నేను కూడా విద్యార్థిగా ఉన్నప్పుడు విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాను. వారు శాంతియుతంగా తమ గొంతు వినిపిస్తున్నారు. అలా చేయడానికి వారిని అనుమతించాలని సీజేఐ పేర్కొన్నారు. ఏ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లేదా ఇతర న్యాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, అధ్యాపకులపై బీసీఐ లేదా ఏ రాష్ట్ర బార్ కౌన్సిల్ అయినా శిక్షాత్మక చర్యలు తీసుకోరాదని సీజేఐ ఆదేశించారు. నోటీసులు జారీ చేయాలి. ఈలోగా ఏ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం/న్యాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థి లేదా అధ్యాపకుడిపై ఎలాంటి శిక్షాత్మక చర్యలు తీసుకోకూడదని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. కోర్టు నోటీసును బీసీఐ అంగీకరించింది. వివాదానికి కారణమైన సర్క్యులర్‌ను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు తెలిపింది. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు బీసీఐకి సుప్రీంకోర్టు రెండు వారాల సమయం ఇచ్చింది. లేఖల్లో పేర్కొన్న ఘటనలకు సంబంధించి నల్సార్ విద్యార్థులపై ఎలాంటి శిక్షాత్మక చర్యలు తీసుకోరాదని మరోసారి స్పష్టం చేసింది. యువకులు చేసిన ఏదైనా తప్పు వ్యాఖ్య కారణంగా వారి నిరసన తెలిపే హక్కును హరించరాదని సీజేఐ అన్నారు. విద్యార్థులు నిరసనల్లో పాల్గొనేందుకు వెనుకాడవద్దని సూచించారు. యువకులుగా ఉన్నప్పుడు ఎవరైనా తప్పుగా ఏదైనా వ్యాఖ్య చేసినంత మాత్రాన వారికి నిరసన తెలిపే హక్కు ఉండదని కాదు. విద్యార్థులందరికీ ఈ విషయాన్ని చెప్పండి. వారు బార్‌లో నమోదు చేసుకుని సుప్రీంకోర్టు బార్‌లో చేరాలి. మేము వారిని న్యాయ సహాయ కోర్సులకు ఎంపిక చేస్తామని సీజేఐ వ్యాఖ్యానించారు. బీసీఐ అన్ని రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు ఆదేశాలు జారీ చేస్తూ, నల్సార్‌నుంచి 2026లో పట్టభద్రులైన విద్యార్థులను తదుపరి ఆదేశాలు వెలువడే వరకు న్యాయవాదులుగా నమోదు చేయవద్దని పేర్కొంది. ఈ వ్యవహారానికి బాధ్యులైన విద్యార్థులను గుర్తించి నివేదిక ఇవ్వాలని కూడా కోరింది. అయితే ఈ ఆదేశాలపై సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో కొన్ని గంటల్లోనే బీసీఐ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఈ అంశంపై తమ వద్ద సమర్పించిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం ఆగస్టు 19న తుది నిర్ణయం తీసుకుంటామని న్యాయవాదుల అత్యున్నత చట్టబద్ధ సంస్థ తెలిపింది. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీకి చెందిన కొంతమంది విద్యార్థులు ఈ ఏడాది జూలైలో వీసీ, రిజిస్ట్రార్, ప్రొఫెసర్లకు లేఖ రాశారు. విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి సీజేఐని ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను వారు వ్యతిరేకించారు. అయితే స్నాతకోత్సవ తేదీ ఇంకా ఖరారు కాలేదు.

15-8pg2exHMNWJQE_15-8pg2exHMNWJQE.qxd 15/Aug/26 1:47 AM Page 1



# విద్యుత్ అలంకరణతో ఆకట్టుకుంటున్న అసెంబ్లీ, సచివాలయ భవనాలు



స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్న సచివాలయ విభాగాలు

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించేలా సచివాలయంలోని ఐదు భవనాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు.అసెంబ్లీ భవనాన్ని సైతం వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో భవన సముదాయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపు తోంది. అసెంబ్లీ,సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.దీంతో మొత్తం ప్రాంగణం విద్యుత్ వెలుగులతో శోభాయమానంగా మారి పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడు కల సందర్భంగా విజయవాడలోని లోక్ భవన్, ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం,ప్రకాశం బ్యారేజ్,ప్రఖ్యాత ఉండవల్లి గుహలు,ఇతర చారిత్రక ప్రాముఖ్యత కలిగిన భవనాలు, ప్రముఖ కట్టడాలను సైతం విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఈ ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలకు మరియు నగరానికి మరింత శోభను తీసుకువచ్చాయి.



సచివాలయ ప్రాంగణంలో విద్యుత్తు అలంకరణ

# తాగునీటికి ప్రాధాన్యత

>> గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు.

**డేటా సెంటర్లకు 3.5 టీఎంసీల నీరు చాలు:** డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జలధార- జలహారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇఎన్సి, సిఇలు హాజరయ్యారు.

# సీదిరి అప్పలరాజు జైలు నుంచి విడుదల

>> ఆయన అంపోలు జైలులో ఉన్నారు. అప్పలరాజు బెయిల్ కోసం సోంపేట కోర్టును ఆశ్రయించగా, గతంలో పిటిషన్‌పై విచారణలు, వాయిదాలు కొనసాగాయి. తాజాగా శుక్రవారం బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం అనంతరం షరతులతో బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి దానయ్య మృతి చెందారు. ఈ ఘటనలో అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మపై కేసు నమోదైంది. అనంతరం కేసులో సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై అప్పలరాజును పోలీసులు నిందితుడు ఏ3గా చేర్చి అరెస్టు చేశారు. అప్పలరాజు అరెస్టు, రిమాండ్, బెయిల్ వ్యవహారం స్థానికంగానూ, రాజకీయంగా కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. 'కోర్ట్ మీద మన రాజ్యాంగం మీద ఉన్న నమ్మకాన్ని మరింత బలపడింది' అని బెయిల్‌పై విడుదలైన అనంతరం మాజీ మంత్రి, వైసిపి నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు. తనకోసం ఎంతో అభిమానంతో ఎదురు చూసిన కార్యకర్తలకు, పూర్తిగా సహకరించిన నాయకులు ధర్మాన సోదరులకు, వైఎస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల ఆందోళన వాయిదా

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** కొంత కాలం నుంచి వివిధ సమస్యలపై నిర్వహిస్తున్న దశలవారి ఆందోళనలను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఆర్టీసీ జేఏసీ ఎలక్ట్రిక్ బస్సుల వ్యవహారం, నియామకాలు, సహా పలు సమస్యలతో యాజమాన్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పలు మార్లు సంబంధిత అధికారులతో చర్చలు జరిగి విఫలమవగా, కొన్ని మీటింగ్ లలో వివిధ సమస్యలకు పరిష్కారం దక్కింది. కానీ తమ డిమాండ్లు పూర్తిస్థాయిలో ఫలించలేదని ఆర్టీసీ ఐకాస నిరసన కొనసాగించింది. ఆ విషయంలో నమ్మకం కలిగింది: ఇప్పటికే వారు తమ డిమాండ్లపై ఆర్టీసీ ఎండీతో అయిదు సార్లు సమావేశమైనట్లు ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ బస్సుల అంశంపై సానుకూల నిర్ణయం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నియామకాల విషయంలో తమకు నమ్మకం కలిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ ఎండీ నుంచి లిఖితపూర్వక హామీ వచ్చిందని జేఏసీ సభ్యుడు దామోదర్ వివరించారు.ఇచ్చిన వాటిపై సర్క్యులర్ ఇస్తామని ఎండీ భరోసా ఇచ్చారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం కొత్త జిల్లా కేంద్రాల్లో ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామన్నారని దామోదర్ తెలిపారు. విశాఖలో 20 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనలో ఏపీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. ఈ మేరకు వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తుంది. విద్యుత్ బస్సుల సమస్యపై ముందే స్పష్టత: గతంలో జరిగిన చర్చల్లో ఆర్టీసీలో విద్యుత్ బస్సులు ప్రవేశ పెట్టడంవల్ల వచ్చే సమస్యలు, ఇబ్బందులు అధిగమించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని సంస్థ ఎండీ బాలసుబ్రహ్మణ్యం గత నెలలోనే ప్రకటించారు.ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేయగా, ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులతో చర్చలు సానుకూలంగా జరిగాయని జులై నెలలోనే తెలిపారు. ఈ క్రమంలో ఆర్టీసీ జెఏసీ నిరసనలు తాత్కాలికంగా వాయిదా వేసింది.

# బిసి రిజర్వేషన్‌లపై సిఎంకు డెడికేటెడ్ కమిషన్ నివేదిక

## కమిషన్ సిఫారసులపై నిర్ణయం తీసుకోనున్న ప్రభుత్వం

## కూటమి ప్రభుత్వం హామీ అమలు దిశగా అడుగులు

## స్థానిక సంస్థల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్?

**విజయవాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వ హామీ అమలుకు మరో కీలక అడుగు పడింది. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా, బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేసిన ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని కమిషన్ సిఫార్సులపై ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంశన్ మిశ్రా సిఎం చంద్రబాబును కలిసి నివేదికను అందించారు. నివేదికలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల అమలు పై చేసిన సిఫారసుల్లో స్థానిక జనాభా ప్రకారం రిజర్వేషన్ల అమలు చేసేందుకు వీలుగా సూచనలు చేసినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో బిసిలకు ఇచ్చిన ప్రధాన హామీల్లో 34శాతం రిజర్వేషన్ ఒకటి. స్థానిక సంస్థల్లో బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచేలా ఈ రిజర్వేషన్లు అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అయితే రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన అంశాలు అడ్డంకిగా మారకుండా.. ముందుగా సమగ్ర అధ్యయనం చేయాలని నిర్ణయించింది. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను నిర్ణయించేందుకు కేవలం జనాభా లెక్కలు సరిపోవు. బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు స్థానిక సంస్థల్లో వారి రాజకీయ ప్రాతినిధ్యం, వెనుకబాటుతనాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా వివరాలను సేకరించి అధ్యయనం చేయించారు.

**రాజీవ్ రంజన్ మిశ్రా కసరత్తు:** రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ జిల్లాల వారీగా పర్యటించింది. బిసి సంఘాలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, ఇతర వర్గాలతో సంప్రదింపులు జరిపింది. బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులు, స్థానిక సంస్థల్లో వారి ప్రాతినిధ్యం, రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై వివరాలు సేకరించింది. కమిషన్ నివేదిక ఇప్పుడు ప్రభుత్వానికి చేరింది. బిసిలకు ఎంత శాతం రిజర్వేషన్ కల్పించాలి? ఏ విధంగా అమలు చేయాలి? స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్లను ఎలా ఖరారు చేయాలి? అన్న అంశాల్లో కమిషన్ చేసిన సిఫార్సులు ఇప్పుడు కీలకం కానున్నాయి. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

# దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** యావత్ భారతావని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న చారిత్రాత్మక సందర్భాన దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్: "ఎక్స్" వేదిక పోస్టు చేసారు.ఈ పోస్టులో ఆయన మన స్వేచ్ఛ, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను మననం చేసుకుంటూ భవిష్యత్ భారతాన్ని నిర్మించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగస్వాములు కండి

>> నల్లే విద్యార్థుల వర్తమాన, భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పరీక్షల్లో సమగ్ర సంస్కరణలు తీసుకురావడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పరీక్షల్లో అక్రమ మార్గాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టడం, పరీక్షల విధానాన్ని మరింత పారదర్శకంగా, సురక్షితంగా, యువతకు విశ్వసనీయంగా మార్చడం ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యాలని ముర్ము చెప్పారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలు కల్పిస్తున్న యువతలో పెరుగుతున్న వ్యాపార స్ఫూర్తిని రాష్ట్రపతి ప్రశంసించారు. ఉద్యోగాల కోసం వెతకడం కంటే స్వయం ఉపాధి, ఉద్యోగాల కల్పన వైపు యువత అడుగులు వేస్తోందని చెప్పారు. యువ పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో దేశంలో బలమైన స్టార్టప్ వ్యవస్థ ఏర్పడిందన్నారు. భారత యువత ప్రతిభ, అంకితభావంతో ఆకట్టుకుంటున్న అంతర్జాతీయ సంస్థలు వారికి కీలక నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తున్నాయని తెలిపారు. యువత సాధిస్తున్న విజయాలు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠను పెంచుతున్నాయని, భారత సాయుధ దళాల అసమాన ధైర్యసాహసాలు దేశ ప్రతిష్టను ఇనుమడింపచేస్తున్నాయన్నారు. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారు ఎక్కడ దాక్కున్నా తమ చర్యలకు మూల్యం చెల్లించాల్సిందేనన్న స్పష్టమైన, కఠినమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ ఇచ్చిందని ముర్ము అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం దేశ ప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా రైతుల ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాత్మక చర్యగా రాష్ట్రపతి అభివర్ణించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్రమైన సవాలుగా ఉన్న నక్సలిజాన్ని నిర్మూలించడం గొప్ప విజయమని ముర్ము అన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పాండుమ్ వంటి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ఆమె ప్రస్తావించారు. సారనాథ్‌కు యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపుభారత నాగరికత, వారసత్వ గొప్పతనాన్ని ప్రస్తావిస్తూ.. భగవాన్ బుద్ధుడు తొలిసారిగా ధర్మబోధ చేసిన సారనాథ్‌ను ఈ ఏడాది యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చినట్లు రాష్ట్రపతి తెలిపారు. గత ఏడాది 12 మరాఠా సైనిక కోటలకు ఈ గుర్తింపు లభించిందన్నారు. ఆధ్యాత్మికతకు ప్రతీకలైన స్మారక చిహ్నాలతో పాటు సైనిక శక్తి, పోరాట స్ఫూర్తికి ప్రతీకలైన చారిత్రక కట్టడాలను కూడా భారత్ గర్వంగా సంరక్షిస్తోందని చెప్పారు.

**శాంతి,పరస్పర సహకారమే విదేశాంగ విధానానికి పునాది:** భారత విదేశాంగ విధానానికి శాంతి, సంభాషణ, సహకారం, వసుధైవ కుటుంబకం సూత్రాలు పునాదిగా ఉన్నాయని రాష్ట్రపతి తెలిపారు. నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థను భారత్ విశ్వసిస్తోందన్నారు. ఐక్యరాజ్యసమితి, ఇతర బహుపాక్షిక సంస్థల్లో ప్రపంచ సమాజంలోని అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు భారత్ కృషి చేస్తోందని చెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో భారతదేశ ప్రాధాన్యం పెరుగుతోందని పేర్కొన్నారు.70 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యందేశంలో ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్నప్పటికీ వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోందని ముర్ము తెలిపారు. 70 ఏళ్లు పైబడిన సుమారు 6 కోట్ల మంది వృద్ధులు ప్రభుత్వ పథకాల కింద ఏడాదికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం కల్పించినట్లు చెప్పారు.



శుక్రవారం అగ్నిమాపక వాహనాలను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

# అగ్నిమాపక శాఖకు అధునాతన వాహనాలు

## -రూ.40 కోట్లతో 58 ఫైర్ ఫైటింగ్ వాహనాలు

## ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అగ్నిమాపక శాఖను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక వాహనాలతో మరింత బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపకశాఖను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన సుమారు రూ.40 కోట్ల విలువైన 58 అగ్నిమాపక వాహనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో ఫైర్ సేఫ్టీ వాహనాలకు సీఎం జెండా ఊపారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఆ వాహనాల ప్రత్యేకతలను సీఎంకు వివరించారు. అలాగే గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడేలా... ప్రమాద ప్రాంతాలకు వేగంగా చేరుకుని తక్షణమే అగ్నిమాపక సేవలు అందించేలా రూ.18.68 కోట్ల విలువైన 25 అధునాతన అగ్నిమాపక వాహనాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. పెద్ద అగ్నిప్రమాదాల సమయంలో నిరంతర నీటి సరఫరాకు ఉపయోగపడేలా రూ.14.79 కోట్ల విలువైన 20 వాటర్ బౌజర్లను సిద్దంగా ఉంచుకున్నామని సీఎంకు అధికారులు చెప్పారు. ఒక్కో వాటర్ బౌజర్ 14 వేల లీటర్ల నీటిని తరలించే సామర్థం కలిగి ఉంటాయని... పట్టణ, పారిశ్రామిక ప్రాంతాల్లో మంటలను అదుపు చేయడంలో ఇవి కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. ఇరుకైన, రద్దీగా ఉండే ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకునేలా రూ.6.37 కోట్ల విలువైన 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటింగ్ వాహనాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మొత్తం రూ.252.86 కోట్ల వ్యయంతో దశలవారీగా ఆధునిక వాహనాలు, పరికరాలను సమకూరుస్తున్నాం. తొలిదశలో రూ.33 కోట్ల వ్యయంతో 65 అగ్నిమాపక వాహనాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చాం. రెండో దశలో రూ.40 కోట్లతో 58 వాహనాలను ఇప్పుడే ప్రారంభించుకున్నాం. ఇక త్వరలో మూడో దశలోనూ మరిన్ని అగ్నిమాపక వాహనాలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నాం. వీటితో పాటు ఫైర్ స్టేషన్లల్లో మౌలిక వసతులపైనా ప్రత్యేక దృష్టి సారించాం. రాష్ట్రంలో 17 కొత్త ఫైర్ స్టేషన్ భవనాల నిర్మాణం జరుగుతుండగా, ఒక్కో భవనానికి రూ.2.25 కోట్ల చొప్పున ఖర్చు పెడుతున్నాం. వీటిలో ఆరు భవనాల నిర్మాణం పూర్తయింది. మరో 36 ఫైర్ స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక సేవల మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాదు... ప్రమాద తీవ్రతను తగ్గించేలా వేగంగా స్పందించగల వ్యవస్థను నిర్మించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని హోంమంత్రి అనిత ఈ కార్యక్రమంలో తెలిపారు. అందుకు అనుగుణంగానే అగ్నిమాపక శాఖను దశలవారీగా ఆధునీకరిస్తున్నాం" అని పేర్కొన్నారు.పట్టణాలు, నగరాల్లోని ఇరుకైన వీధులు, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాలు, సాధారణ భారీ అగ్నిమాపక వాహనాలు వేగంగా చేరుకోలేని ప్రాంతాల్లో తక్షణమే స్పందించేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్‌ఫైటింగ్ వాహనాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వాడే భాష పరిధి దాటవద్దు: డి.సిఎం పవన్

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో వాడేభాష, భావ వ్యక్తీకరణ విషయంలో పరిధి దాటవద్దని పార్టీ కార్యకర్తలకు వీరమహిళలకు జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక విజ్ఞప్తి చేశారు."ఎక్స్" వేదిక చేసిన పోస్టులో సోషల్ మీడియా వేదికగా వివిధ విషయాలపై మాట్లాడే సమయంలో, అలాగే పోస్టులు పెట్టేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణకు సుప్రీంలో ఊరట



>> చేసిన ఎఫ్ఐఆర్‌లను క్వాష్ చేస్తూ గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా సమర్థించింది. హైకోర్టు ఇచ్చిన ఆ తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. రాజధాని ల్యాండ్ పూలింగ్, జిఒల జారీ అనేవి కేవలం పరిపాలనాపరమైన విధాన నిర్ణయాలని, ఇదిపూర్తిగా రాజకీయ కక్షసాధింపుతో నమోదైన కేసు అని, గతంలో ఏపి హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. అసైన్డ్ భూముల విషయంలో అసలైన బాధితులెవరూ కోర్టుకు రానప్పుడు, రాజకీయ ప్రత్యర్థులు దాఖలు చేసే ఇలాంటి పిటిషన్లకు చట్టబద్ధత ఉండదన్న హైకోర్టు అభిప్రాయంతో సిజెఐ ధర్మాసనం పూర్తిగా ఏకీభవించింది. ఈ సందర్భంగా న్యాయస్థానాలను రాజకీయ కక్షసాధింపులకు వేదికగా మార్చవద్దని సుప్రీంకోర్టు హితవు పలికింది.

# 21 మంది పోలీసులకు అవార్డులు

>> ఆంధ్రప్రదేశ్ నుంచి మొత్తం 21 మంది ఈ జాబితాలో చోటు సంపాదించుకున్నారు. వీరిలో ఏడుగురు పోలీసులకు గ్యాలంట్రీ మెడల్స్, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 11 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలు లభించాయి. ఏపీకి చెందిన ఐజీ గుడి విజయ్ కుమార్, ఐజీ బలంకారి వెంకట రామిరెడ్డి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలకు ఎంపికయ్యారు.హెడ్ కానిస్టేబుళ్లు కొర్లాన మహేశ్, పైడి శ్రీరామమూర్తి అడారి హేమసుందర రావు, చింతపల్లి సత్యనారాయణ, రౌతు మహేశ్, ఆబోతుల అప్పలనాయుడు, రుతాల కన్నబాబు గ్యాలంట్రీ మెడల్స్ దక్కాయి.

# ఇండియన్ పోలీస్ మెడల్‌కు సయ్యద్ మహబూబ్ బాషా ఎంపిక



**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో విశిష్ట, ప్రశంసనీ యమైన సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ) అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ ర్యాంక్) సయ్యద్ మహబూబ్ బాషాను భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఖిఇండియన్ పోలీస్ మెడలకు ఎంపిక చేసింది. విధి నిర్వహణ పట్ల అసాధారణమైన అంకితభావం, నిబద్ధత, నిష్కళంకమైన నిజాయితీ ఇంకా ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యాన్ని కనపరిచినందుకు అత్యున్నతమైన జాతీయ ఖిఇండియన్ పోలీస్ మెడల్ పురస్కారంతో సత్కరించనున్నారు.

# రూ.3 లక్షల రుణం

>> నుంచి ఉపాధి కల్పిం చే పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఇ) పథకాన్ని స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌తో అనుసంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో అర్హత కలిగిన డ్వాక్రా మహిళలు రూ.3 లక్షల వరకు యూనిట్ వ్యయంతో ఆహార శుద్ధి యూనిట్లను స్త్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చని, దీనికి పిఎంఎఫ్ఎంఇ పథకం కింద లభించే క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ అందుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకంలో మహిళలు పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, చిరుధాన్యాలు, పప్పులు, మసాలాలు, పచ్చళ్లు, పిండి పదార్థాలు, స్నాక్స్ వంటి స్థానిక ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చని, ప్రతి జిల్లాలోని జిల్లా సమాఖ్యలను (డిస్ట్రిక్ట్ రీసోర్స్ ఆర్గనైజేషన్స్) డిఆర్ఒలుగా పరిగణించి, వారి ద్వారా ఆసక్తి, సామర్థ్యం ఉన్న డ్వాక్రా మహిళలను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ఎంపికైన మహిళలకు ముడిసరుకు సేకరణ, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం తరపున కల్పిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు కేవలం రుణం ఇవ్వడమే కాకుండా, వారి వ్యాపారం విజయవంతం అయ్యే వరకు ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ మహిళలు కూడా పారిశ్రామిక వేత్తలుగా తయారు కావడంతో పాటు ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష ్యం అని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన డ్వాక్రా మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం అభివృద్ధితో పాటు పలువురికి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు.



# ఎస్వీబిసి ఛైర్మన్ శ్రీధర్‌వర్మ

## 22న బాధ్యతలు స్వీకరణ

**తిరుమల,ఆగస్టు 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్టీఆర్ అభిమాని తిరుమల ఎన్టీఆర్ రాజు కుమారుడు బి.శ్రీధర్‌వర్మను టిటిడి ఎస్వీబిసి ఛైర్మన్ పదవిలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర నుండి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. తిరుపతికి చెందిన యువనేత శ్రీధర్‌వర్మకు అనూహ్యంగా ఎస్వీబిసి ఛైర్మన్ పదవి దక్కింది. ఇప్పటికే టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బాధ్యతలు ఆయన నిర్వహిస్తున్నారు. శ్రీధర్ వర్మ కుటుంబానికి తొలినుండి టిడిపితో ఎన్టీఆర్ కుటుంబంతో దశాబ్దాల అనుబంధం ఉంది. ఆయన తండ్రి ఎన్టీఆర్ రాజుగా సుపరిచితులు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ తరువాత ఖాళీగా ఉన్న ఎస్వీబిసి ఛైర్మన్ పదవిలో శ్రీధర్‌వర్మను కూర్చోబెట్టడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు దేశంలోని వివిధ ఆలయాల్లో భక్తిఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రసారం చేసే ఎస్వీబిసి ఛైర్మన్ పదవి ఇప్పుడు భర్తీ చేశారు. ఈ పదవిలో శ్రీధర్ వర్మ రెండేళ్ళపాటు కొనసాగుతారు. ఎన్టీఆర్‌తో సన్నిహితంగా మెలిగి, తిరుపతి టిడిపిలో కీలకంగా పనిచేసిన ఎన్టీయార్ రాజు గతంలో టిటిడి పాలకమండలి సభ్యుడిగా పనిచేశారు. శ్రీధర్ వర్మ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడిగా, స్టేట్ మీడియా కో ఆర్డినేటర్‌గా పని చేసారు. ఈనెల 22వ తేదీన ఎస్వీబిసి ఛైర్మన్‌గా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. తెలుగుతో పాటు తమిళం,కన్నడ, హిందీ భాషల్లోనూ ప్రసా రాలు అందుబాటులో ఉన్నాయి. ఎస్వీబిసి నూతన ఛైర్మన్‌గా నియమితులైన శ్రీధర్ వర్మ శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడునుమర్యాదపూర్వకంగా కలిశారు.

## వారం - వర్జ్యం

15-08-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఆశ్లేషకార్తె
తి.తదియ సా.5.34
న.ఉత్తరఫాల్గుణి రా.3.27
వ. ఉ.10.51-మ.12.26
దు.1. ఉ.5.51-ఉ.7.30
రాహు ఉ.9.00-ఉ.10.30
శుభ ఉ.7.00-ఉ.8.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులతో దేవాలయ దర్శన భాగ్యమునకు ఆస్కారము ఉన్నది. మిత్రుల కలయిక. స్వల్ప ధనలాభం పొందుతారు.

**వృషభం :** చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సోదరుల కలయిక.

**మిథునం :** కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. గృహనిర్మాణ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**కర్కాటకం :** నూతన పరిశ్రమలు వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్త్ర లాభం.

**సింహం :** ఎంత సాధించినా ఇంకా సాధించాలనే ధోరణి అప్రశాంతతకు గురి చేస్తుంది. కొన్ని అవకాశాలు అప్రయత్నంగా కలిసి వస్తాయి.

**కన్య :** భూముల విషయంలో నెలకొన్న వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. నూతన ఒప్పందాలలో జాగ్రత్తలు పాటించండి.

**తుల :** జీవిత భాగస్వామి సహాయం అందుకుంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం :** చాకచక్యంగా వ్యవహరించి ముందుకు సాగుతారు. గృహ నిర్మాణ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కళలు, రాజకీయ రంగాల వారికి పదవులు లభిస్తాయి.

**మకరం :** నూతన పెట్టుబడులతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగిన సూచన. ప్రయాణాలు.

**కుంభం :** దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. కాంట్రాక్ట్‌లు లభిస్తాయి. వస్త్ర లాభం.

**మీనం :** వాక్చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టు కొని పనులు పూర్తి చేస్తారు. స్వల్ప ధనలాభం పొందుతారు. ఇంటా బయటా అనుకూలం

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-8Pg3exHMNWJQEA_15-8Pg3exHMNWJQEA.qxd 15/Aug/26 12:11 AM Page 1





# ఆర్థిక స్వాతంత్ర్యానికి స్త్రీశక్తి బాట

### ఉచిత బస్సు ప్రయాణానికి ఏడాది

### 87 కోట్ల ప్రయాణాలు... సగటున రోజుకు 24 లక్షలు..

### మహిళలతో రేపు ప్రత్యేకంగా భేటీ కానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీ శక్తి పథకం కొత్త అర్థాన్ని తీసుకొచ్చింది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్టు 15న ఈ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తూ వారి రోజువారీ ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా పరిమితులు లేకుండా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభం నాటి నుంచి ఇప్పటి వరకు 87 కోట్ల ప్రయాణాలు వివిధ వర్గాల మహిళలు చేశారు. మహిళల ప్రయాణానికి ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్లను సబ్సిడీగా అందిస్తోంది. పథకం అమల్లోకి వచ్చిన ఏడాది కాలంలో ఇప్పటివరకు రూ.3,095 కోట్లు ఈ పథకం కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టింది.

**ఆర్టీసీలో 76 శాతం బస్సులకు వర్తింపు..**

ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ.. ఇలా ఐదు కేటగిరీల బస్సుల్లో స్త్రీ శక్తి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మొత్తం 9,978 ఆర్టీసీ బస్సుల్లో 76 శాతం బస్సులు .. అంటే 7,631 బస్సులను ఈ పథకానికి వినియోగిస్తున్నారు. ఆలయాలకు నడిపే ప్రత్యేక బస్సు సర్వీసుల్లోనూ ఈ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. స్త్రీ శక్తి పథకం రాకముందు ఆర్టీసీ బస్సుల్లో మహిళల వాటా 40 శాతం ఉండగా.. ఇప్పుడు అది 62 శాతానికి పెరిగింది. రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా 9.47 లక్షల నుంచి 24 లక్షలకు చేరుకుంది. పథకం అమలవుతున్న బస్సుల్లో ఆక్యుపెన్సీ 93 శాతానికి చేరింది.

**చిరు వ్యాపారులకు ఊతం..**

స్త్రీ శక్తి పథకం ద్వారా కేవలం ప్రయాణ ఖర్చును తగ్గించడం మాత్రమే కాకుండా.. మహిళలకు విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపారం, ఇతర అవసరాలకు ఉపయోగపడుతోంది. కాలేజీలకు వెళ్లే వారికి, చిరు వ్యాపారాల నిమిత్తం ఒక ఊరి నుంచి మరొక ఊరు వెళ్లేవారికి, దైవ దర్శనాలకు వెళ్లేవారికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆధార్ కార్డును చూపిస్తే రాష్ట్ర సరిహద్దుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఇదే తరహా పథకాన్ని 4 కేటగిరీ బస్సుల్లోనే అమలు చేస్తున్నారు. కానీ ఏపీలో 5 రకాల బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. మరోవైపు ఈ పథకం అమలు చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని అధికారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. చాలా మంది షేర్ ఆటోలు, వ్యక్తిగత వాహనాల ద్వారా ప్రయాణాలు తగ్గించుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కుతుండటంతో ప్రమాదాల సంఖ్య కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గినట్టు అంచనా.

**స్త్రీశక్తి లబ్ధిదారులతో కలిసి ప్రయాణించనున్న సీఎం**

పథకం ప్రవేశపెట్టి ఏడాదైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మహిళలతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. స్త్రీ శక్తి సంవత్సరం రెట్టింపైన ఆత్మగౌరవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం చేపట్టనున్నారు. రాజధాని పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవాల కార్యక్రమం అనంతరం స్త్రీ శక్తికి సంవత్సరం రెట్టింపైన ఆత్మగౌరవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. పరేడ్ గ్రౌండ్ నుంచి సీఎం క్యాంప్ కార్యాలయం వరకు స్త్రీశక్తి లబ్ధిదారులతో కలిసి బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణించనున్నారు. క్యాంప్ కార్యాలయంలో మహిళలతో కలిసి హైటీలో పాల్గొననున్నారు. పథకం అమలవుతున్న తీరు... కలుగుతున్న లబ్ధి వంటి అంశాలపై మహిళలతో మాట్లాడి.. వారి అభిప్రాయాలు తెలుసుకోనున్నారు.

# 103 మందితో ఏపి బిజెపి టీం

**విజయవాడ, ఆగస్టు 14 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా 68 మంది, శాశ్వత ఆహ్వానితులుగా ముగ్గురు, ప్రత్యేక ఆహ్వానితులుగా 32 మంది కలిపి మొత్తం 103 మందిని నియమిస్తూ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పోరాటం, రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు.

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరే..**

శ్రీకాకుళం - బిర్లంగి ఉమా మహేశ్వరరావు, పోకతోట సింహాచలం, పార్వతీపురం మన్యం - బట్టుల పవన్ సాయి కుమార్, విజయనగరం - పాక రాణి నాగ మల్లిక, పెంట స్వామినాయుడు, బూర్లె శ్రీధర్, విశాఖపట్నం - మేడపాటి రవీంద్ర రెడ్డి, జి. ప్రేమ కుమారి, అనకాపల్లి - పిళ్ల రామకుమారి, చుక్కాకుల వెంకటరావు, అల్లూరి సీతారామరాజు - కుడా కృష్ణారావు, సల్లా రామకృష్ణ, పోలవరం - కె.వి.వి. సత్యనారాయణ రెడ్డి, నోముల వెంకట రామారావు, కాకినాడ - ముట్టా నవీన్ కృష్ణ, కంబాల శ్రీనివాస్, తుమ్మల పద్మజ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ - కర్రి చిట్టిబాబు, తామలంపూడి రామకృష్ణారెడ్డి, ఆకుమర్తి బేబీ రాణి, తూర్పుగోదావరి - నర్సిపల్లి హారిక, కురగంటి సతీష్, పిల్లమర్రి మురళీకృష్ణ, పశ్చిమగోదావరి - పెరిచర్ల శ్రీనివాసరాజు (సుభాష్), ఎటకోట తాతాజీ, కయిత సురేంద్ర, ఏలూరు - కొరళ్ల జ్యోతి సుధాకర కృష్ణ, బురగం వెంకటలక్ష్మి  ్మ, కట్నేని లక్ష్మీ  ్మకృష్ణ ప్రసాద్, కృష్ణా - గుత్తికొండ రాజాబాబు, ఆలపాటి లక్ష్మీ  ్మనారాయణ, పంతం గజేం ద్ర, ఎన్‌టీఆర్ - ముప్వల వెంకట రామ సుబ్బారావు, పోతంశెట్టి నాగేశ్వ రరావు, లాకా వెంగళరావు యాదవ్, గుంటూరు - యడ్లపాటి స్వరూ పారా ణి, పాలపాటి రవికుమార్, పల్నాడు - ఆలకం సుధాకరబాబు, అన్నం శ్రీనివాసరావు, బాపట్ల - పోతుల సురేష్, రాంపల్లి జగన్నాథ.

# పిఠాపురంలో అన్నా కొణిదెల ప్రత్యేక పూజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు14,ప్రభాతవార్త :** డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం లో శుక్రవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజెనోవా కొణిదెల పాదగయ క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పదో శక్తిపీఠంగా ప్రసిద్ధిగాంచిన పురూహూతిక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల సన్నిధిలో

ఆమె ఆధ్యాత్మిక ప్రశాంతతను ఆస్వాదించారు. ఆలయ పండితులు పాదగయ క్షేత్ర మహత్యం, పురాణ ప్రాశస్తం, ఇక్కడి దేవతామూర్తుల విశిష్టతను వివరించారు. పవిత్ర పాదగయలో స్వామి, అమ్మవార్ల దర్శనం భక్తిభావాన్ని మరింత పెంచిందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆమెను శ్రీ స్వామివారి శేష వస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు, ప్రసాదాలను ఆలయ ఈవో జగన్మోహన శ్రీనివాస్ అందజేశారు.

# కుంటుపడిన అభివృద్ధిని గాడిన పెడుతున్నాం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం/గార, ఆగస్టు 14 ప్రభాతవార్త :** గత సర్కారు పాలనలో అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని.. నేడు కూటమి పాలనలో మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం గార మండలం, శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలిసి ఆయన పర్యటించారు. మొత్తంగా సుమారు 11 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు. తొలుత గార మండల కేంద్రంలో 2.55 ప్రత్యేక నిధులతో నిర్మించిన కళింగపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. అనంతరం వమరవల్లి వరకు తారంగా రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వమరవల్లిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. అనంతరం శ్రీకాకుళం నగరంలోని మహాలక్ష్మీనగర్‌లో 2కోట్ల అరవై లక్షలతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. శ్రీకాకుళం ప్రధాన మార్కెట్-మేదరవీధి వద్ద 52 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రహదారి ప్రారంభోత్సవం, ఏడు రోడ్ల జంక్షన్ వద్ద 56 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం, నగరంలోని కృష్ణ పార్కు వద్ద కల్వర్టు ప్రారంభోత్సవం, డే అండ్ నైట్ జంక్షన్ వద్ద 2 కోట్ల 90లక్షల నిధులతో నిర్మించిన సెంట్రల్ డివైడర్ ప్రారంభోత్సవం, కోటి 75 లక్షలతో నిర్మించిన శ్రీకాకుళం నీటిపారుదల శాఖ ఈఈ కార్యాలయ ప్రారంభోత్సవం, నగరంలోని వరం కాలనీ వద్ద సీసీ డ్రైన్స్ సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలిసి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. గార-పోలాకి బ్రిడ్జ్ గతంలో తమ ప్రభుత్వం శంకుస్థాపన చేసి.. శరవేగంగా పనులు ప్రారంభించామని, ప్రభుత్వం మారగానే పనులు సైతం మూలకు చేరి నిర్మాణ వ్యయాన్ని పెంచాయని తెలిపారు. తిరిగి కూటమి ప్రభుత్వ హయంలోనే వాటిని పూర్తి చేస్తామని



శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

ధీమా వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ చొరవతో 11 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని.. తద్వారా లక్షలాది ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన గడువు కన్నా ముందే పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 26 మాసాలుగా కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడం వలన, తాను ఊహించని విధంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నా మన్నారు. సూపర్ సిక్స్‌పై తాను ధైర్యంగా వమరవల్లిలో చెప్పుతున్నా, ఒకటో రెండు తప్ప 98శాతం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. వంశధారలో నీరు సద్వినియోగం కావాలంటే నేరడిలో ఒక బ్యారేజ్ కడితే తప్ప ఈ జిల్లాకి నీరిచ్చే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ సభ్యుడు రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో ఉండి అనునిత్యం పరివేక్షించి, ఏదైతే ఒడిశాకి మనకున్నటువంటి తగాదా ఉందో దాన్ని తీర్చి, కేంద్ర ప్రభుత్వం ద్వారా గెజిట్ ఇప్పించినటువంటి ప్రభుత్వం విదితి ప్రభుత్వమని, కూటమి నాయకులకు ఆ ఘనత దక్కుతుందన్నారు. వచ్చే సెప్టెంబర్ నెలలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంకొక కొత్త కార్యక్రమానికి కూడా శ్రీకారం చుడుతున్నామన్నారు. రేపు సెప్టెంబర్ నెలలో కొత్తగా పెన్షన్లు ఇవ్వడానికి తీవ్రంగా కృషి చేస్తున్నామని, ఎవరైతే భర్తలు చనిపోయినటువంటి భార్యలు ఉన్నారో వాళ్లకి, అర్హత కలిగిన వాళ్లకి కొత్తగా పెన్షన్లు ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుడతామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో సాయి ప్రత్యూష, వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అరవల రవీంద్ర, ఎపిఎస్ఐడిసి ఎస్ఈ సుబ్రహ్మణ్యం, సంచాలకులు కోటగిరి నారాయణరావు, ఈఈ కామరాజు, కార్పొరేషన్ సభ్యులు పివెంజె బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ ఏడవ సమావేశాలు, శాసనమండలి 50వ సమావేశాలు ఆగస్టు 17వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించారు. సభా కార్యక్రమాల సన్నద్ధతపై అధికారులు, పోలీసులతో వీరు చర్చించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నిర్వహణపై ఒక సమావేశం, అలాగే భద్రతా ఏర్పాట్లపై మరొక సమావేశం వేర్వేరుగా జరిగాయి. ఈ సమీక్షా సమావేశాల్లో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, స్పెషల్ సిఎస్. శంషేర్ సింగ్ రావత్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్యామల రావు మరియు అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) మధుసూదన్ రెడ్డి, ఎస్ పి గుంటూరు వకుల్ జిందాల్ తదితర ఉన్నతస్థాయి పోలీస్, పౌర అధికారులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పెండింగ్ లో ఉన్న ప్రశ్నలు మరియు మంత్రుల ద్వారా ఈయబడిన పరిష్కారం కానీ హామీలు, చర్చించి పెండింగ్ లో ఉన్న ప్రశ్నల పైన తగు సూచనలు చేసారు. సమావేశాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని, సభ్యులకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా చూడాలని స్పీకర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈసారి సందర్శకులకు డిజిటల్ రూపంలో పాసులు జారీ చేస్తున్నామని ఆయన తెలిపారు. సందర్శనకు వచ్చిన వారు తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డు (ఐడెంటిటీ) చూపించడంతో పాటు, లోపలికి వచ్చేటప్పుడు, తిరిగి బయటకు వెళ్లేటప్పుడు పాసులను స్కాన్ చేసుకోవాలని సూచించారు. సభ ప్రారంభమైన అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలోనే సభను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఇతర ప్రభుత్వ వ్యవహారాలు తదితర కీలక అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## ప్రజల మధ్యకు ప్రజాస్వామ్య దేవాలయం

## అమరావతి అసెంబ్లీలో మన సభ-జన సభ

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ. ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర శాసనసభ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టానికి శ్రీకారం చుడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజా పండుగలా నిర్వహించేందుకు అమరావతి అసెంబ్లీ ప్రాంగణం ముస్తాబైంది. కేవలం విద్యుత్ దీపాల అలంకరణలు, అధికారుల జెండా వందనానికే పరిమితం కాకుండా సామాన్య ప్రజలను, విద్యార్థులను ఇందులో భాగస్వాములను చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీసుకున్న సంచలన నిర్ణయంతో అసెంబ్లీలో సరికొత్త సందడి నెలకొంది. మన సభ - జన సభ స్ఫూర్తితో అమరావతి అసెంబ్లీలో సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోలీసు అందించిన బ్యాండ్ ప్రదర్శన, కళాకారులు పాడిన దేశభక్తి గీతాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకోగా, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఫుడ్ కోర్టును కూడా ఏర్పాటు చేశారు. ఆగస్టు 14, 15 తేదీల్లో సాయంత్రం వేళల్లో ప్రజలు, విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించడంతో అసెంబ్లీ భవనాన్ని చూడటానికి భారీ సంఖ్యలో తరలివచ్చి ఆసక్తి కనబరిచారు. ప్రజలతో కలిసి స్వాతంత్ర్య సంబరాలు చేసుకోవాలన్న స్పీకర్ ఆలోచన పట్ల సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలను ప్రజాస్వామ్యానికి మరింత చేరువ చేసేలా మన సభ జన సభ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శాసనసభ అనేది కేవలం ప్రజాప్రతినిధులు సమావేశమయ్యే భవనం మాత్రమే కాదని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిధ్వనిగా నిలిచే ప్రజాస్వామ్య దేవాలయమని ఆయన అభివర్ణించారు.

# ఉత్తరాంధ్రకు హిలోరా రిసార్ట్

### రెండేళ్లలో ప్రారంభోత్సవానికి ఒప్పందం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విశాఖపట్నం, ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రకు హిలోరా రిసార్ట్ మరో కలికితురాయి లాంటి వంటిదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నోవాటెల్ హోటల్‌లో జరిగిన హిలోరా ఈకో రిసార్ట్స్ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హిలోరా ఈకో రిసార్ట్, ద ఓజోన్ కలెక్షన్, కలర్స్ ఆఫ్ ఓ బ్లూ సంయుక్తంగా ఏవిఎన్‌జి డెవలపర్స్ ఆధ్వర్యంలో 60 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు పెట్టుబడితో కార్పొరేట్ స్థాయిలో రిసార్ట్ కట్టడానికి ఒప్పందం చేసుకోవటం చాలా గర్వంగా ఉందని, భోగాపురం అనంతరం తొలి ప్రాజెక్టుకి తొలి అడుగు పడిందన్నారు.

ఎస్ కోటలో నిర్మించే ఈ రిసార్ట్ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఊటీ, కొడైకెనాల్ లను తలపిస్తుందన్నారు. రెండు సంవత్సరాల లోనే ఈ టూరిస్ట్ రిసార్ట్‌ను ప్రారంభిస్తామని సంస్థ సభ్యులు చెప్పటం సంతోషకరమన్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధికి నాంది పలికే ప్రతి ఒక్కరికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారం అందజేస్తారని, ఈ రిసార్ట్ ద్వారా ఉత్తరాంధ్రకు మరింత ఖ్యాతి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆసియా ఎట్మాస్ఫియర్ కోర్ ఎండి సౌభాగ్య మహాపాత్రో, ఏవిఎన్జీ డెవలపర్స్ ఎండి ఏవిఎన్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# అనంత కరువుపైనా సిఎం సమీక్ష నిర్వహించాలి

### వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో నిర్మిస్తున్న బిల్డింగులు, రోడ్ల పనులపై సమీక్ష నిర్వహిస్తూ ప్రచారంచేసుకుంటున్నారని, అదే విధంగా అనంతపురం జిల్లాలో నెలకొన్న కరువుపై దృష్టి సారించి రైతాంగాన్ని ఆదుకునేందుకు సమీక్ష నిర్వహించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురంజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల మూలంగా తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లాకు కరువు కొత్త కాకపోయినా, ఈ సారి మాత్రం దారుణమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జూన్‌లో వర్షాలు కురవలేదని, జులైలో 70 శాతం లోటు నమోదైందని, ఆగస్టులో ఇప్పటి వరకు వర్షాలు కురవలేదన్నారు. సాధారణంగా జిల్లాలో ఖరీఫ్ సాగు విస్తీర్ణం 8.48 లక్షల ఎకరాలు ఉంటే ఇప్పటి వరకు 4 లక్షల ఎకరాలకు పైబడి విత్తనం వేయలేదని, వేసిన పంటలు కూడా వర్షాభావ పరిస్థితుల్లో చేతికి వచ్చే పరిస్థితి ఎక్కడా కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మిగిలిన రైతులు కూడా పంటల సాగు కోసం ఎకరాకు 3 నుంచి 6 వేల దాకా ఖర్చు చేశారన్నారు.

వర్షాలు లేక పంటలు పండే పరిస్థితి లేకపోని పరిస్థితి ఒకవైపు, పశుగ్రాసం కూడా లేక ఉన్న పశువులను కలేబరాలకు అమ్ముకునే దయనీయ పరిస్థితిని జిల్లా రైతులు ఎదుర్కొంటున్నారన్నారు.

జిల్లాలో 40 లక్షల వరకు పశు సంపద ఉందని, ప్రతి ఆదివారం అనంతపురంలో జరిగే పశువుల సంతకు రైతులు వాటిని తెచ్చి అమ్ముకునే పరిస్థితి కళ్లకు కనిపిస్తోందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం ఒక్క సమీక్ష కూడా వీటిపై చేసిన పాపాన పోలేదని ఆయన విమర్శించారు. వ్యక్తిగతంగా మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం ఆర్ అండ్ బిలోనూ, సత్యకుమార్ ధర్మవరంలో, సవితమ్మ పెనుకొండలోనూ నామ మాత్రపు సమావేశాలు పెట్టుకున్నారు తప్పా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులపై సమీక్షించలేదని విమర్శించారు.

మరోవైపు ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గ పరిస్థితులను పట్టించుకోకుండా వ్యక్తిగత స్వలాభాలు, ఆధాయాలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. మరోవైపు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాల వల్ల జిల్లాకు హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి నీరు విడుదలైందని, తాగునీరు అవసరం అయిందని, ఆ నీటికి ప్రాధాన్యత ఇస్తున్నామని అధికారుల చేత చెప్పిస్తున్నారని, అదే మాట ఎమ్మెల్యేలు చెప్పి రైతులలో భరోసా ఎందుకు కల్పించలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు.

# తల్లిని దూషించాడని...

### కన్నతండ్రిని హత్య చేసిన కొడుకు

**చిత్తూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త:** తన కన్న తల్లిని తన సొంత కన్న తండ్రి దూషించడంతో ఆగ్రహానికి గురైన కుమారుడు కన్న తండ్రిని దారుణంగా హత్య చేసిన సంఘటన చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం క్షీరసముద్రం దళితవాడలో చోటు చేసుకుంది. సొంత తండ్రిని మద్యం మత్తులో కత్తితో దారుణంగా కుమారుడే హత్య చేశాడని తెలియడంతో ఈ వార్త జిల్లా వ్యాప్తంగా సంచలనం అయ్యింది. ఎస్ఆర్‌పరం మండలం క్షీరసముద్రం దళితవాడకు చెందిన కన్న తండ్రి ఆనంద్(45)ను అతని సొంత కుమారుడు జ్యోతి(23) గురువారం రాత్రి దారుణంగా కత్తితో పొడచి హత్య చేశాడు. వివరాలిలా వున్నాయి. క్షీరసముద్రం గ్రామంకు చెందిన ఆనంద్ వికలాంగుడు. ఇతనికి పాతికేళ్ళ క్రితం అరగొండ గ్రామంకు చెందిన మీనాతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు జన్మించారు. భర్త ఆనంద్, భార్య మీనాల మధ్య అవగాహన లోపించడంతో కుటుంబంలో తరచు గొడవలు జరిగేవి.

ఈ క్రమంలో కొద్ది రోజులకు భార్యభర్తల మధ్య గొడవలు పెద్దవి కావడంతో భార్య మీనా భర్త ఆనంద్‌ను గ్రామంలోనే వదలి ఇద్దరు పిల్లలతో కలసి చిత్తూరుకు వచ్చి చేరింది. భార్య మీనా గత 20 సంవత్సరాలుగా ఒంటరిగా వుంటూ పిల్లలను చితూరులోనే చదివించుకుంటూ వుండేది. ఈ క్రమంలో మీనా పెద్ద కుమారుడు జగదీష్ ఇంటర్మీడియేట్ వరకు చదవడంతో అతనికి షిఫ్ట్ ఆపరేటర్‌గా ఉద్యోగం వచ్చింది. అయితే గ్రామంలో వికలాంగుడుగా వున్న ఆనంద్ తరచు మద్యం సేవించి తన భార్య మీనాతో పాటు పిల్లలతో ఫోన్‌లో సంభాషించేవాడు. కుమారుడు జగదీష్ కూడా మద్యంకు బానిస కావడంతో మద్యం సేవించిన సమయంలో తండ్రి, కుమారులు మద్యం మత్తులో ఒకరిని ఒకరు దూషించుకునే వారు. ఈ క్రమంలో ఇటీవల మద్యం సేవించిన ఇద్దరు ఫోన్‌లో మాట్లాడుకుంటున్న సమయంలో తండ్రి ఆనంద్ తన భార్య మీనాను దూషించాడు. తన తల్లిని కన్న తండ్రి ఫోన్‌లో దూషించడంతో గ్రామంకు వచ్చినీ అంతు చూస్తా అని కుమారుడు జగదీష్ బెదిరించాడు.

తన తండ్రి అంతు చూడాలని గురువారం రాత్రి క్షీరసముద్రంకు చేరుకున్న జగదీష్ తండ్రిని వెతికాడు. గ్రామంలో ఎక్కడ తండ్రి కన్పించకపోవడంతో అతని కోసం ఎదురుచూశాడు. ఈ పరిస్థితుల్లో రాత్రి 11 గంటల సమయంలో తండ్రి ఆనంద్ ఇంట్లో వున్నాడని తెలుసుకున్న జగదీష్ ఇంటికి చేరుకుని తండ్రి ఆనంద్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆనంద్ అరవడంతో సమీపంలోనే వున్న జగదీష్ అత్త గీత అక్కడికి చేరుకుని జగదీష్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించింది. అయితే జగదీష్ అత్త గీతపై సైతం కత్తితో దాడి చేయడంతో ఆమె సైతం గాయపడింది. తండ్రి ఆనంద్ శరీరంలో తొమ్మిది చోట్ల కత్తితో జగదీష్ పొడవటంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ మేరకు గీతతో పాటు గ్రామస్తులు 108కు సమాచారం అందించడంతో 108 వాహనంలో ఆనంద్‌కు చికిత్స చేయడానికి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అయితే అప్పటికే ఆనంద్ తీవ్రంగా గాయపడటంతో అతను మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్ఐ సుమన్ సంఘటనా స్థలంకు చేరుకుని కేసు నమోదు చేసి కుమారుడు జగదీష్‌ను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఒడిశా మహిళ శవాన్ని ఆంధ్రాలో ఖననం

**విజయనగరం (మరుపల్లి), ఆగస్టు 14 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా గజపతినగరం పోలీస్ స్టేషన్ పరిధిలో మరుపల్లి పెట్రోల్ బంకు సమీపంలో ఒరిస్సా రాష్ట్రం సిమిల్ గూడ నిందితుడు మోహన్ కిల్లా యువతి మృత దేహాన్ని ఖననం చేసిన విషయం ఒరిస్సా పోలీసులు ద్వారా గజపతినగరం పోలీసులకు తెలిసింది.

ఇరు పోలీస్ స్టేషన్ సిబ్బంది వెళ్లి యువతి శవాన్ని బయటికి తీశారు. ఒరిస్సా రాష్ట్రం, సిమ్లిగూడ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అజిత్ గజపతినగరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో సిఆర్.నెం.126/26 యు/ఎస్ 302 ఐపీసీకేసులో మృతురాలిని, నిందితుడు మోహన్ కిల్లా గజపతినగరం మండలంలోని, మరుపల్లి పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న తోటలో పాతిపెట్టినట్లు నిందితుడు తెలియజేయడంతో సదరు కేసులో మృతురాలి శవాన్ని బయటకు తీయుట కోసం రిక్విజేషన్ రూపంలో గజపతినగరం పోలీస్ వారి అసిస్టెన్సీ కావాలని కోరడం జరిగింది. అదే విధంగా గజపతినగరం మండలం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌కి కూడా సమాచారం అందించగా, గజపతినగరం మండల ఎంఈఎం, గజపతినగరం పోలీసులతో పాటుగా వారి రాష్ట్రం నుంచి వచ్చిన ఇతర పోలీసు అధికారులు, రీజనల్ ఫోరెన్సిక్ అధికారులు, మృతురాలు కుటుంబ సభ్యులు, పెద్దలు సమక్షంలో నిందితుడు మోహన్ కిల్లా శవాన్ని పాతిపెట్టిన ప్రదేశాన్ని చూపించగా మృతదేహాన్ని వెలికి తీయడం జరిగింది.

వివరాలలోకి వెళితే.. ఈ కేసులో మృతురాలైన అల్బీన గరుడ నిందితుడైన మోహన్ కిల్లాతో గత రెండు సంవత్సరాలుగా లివింగ్ రిలేషన్ షిప్‌లో ఉన్నట్లు, వారిద్దరి మధ్య తేదీ 28.7.2026న గొడవ జరగడంతో ఆ గొడవలో నిందితుడు మృతురాలిని చంపినట్లు, అనంతరం మృతదేహాన్ని గజపతినగరం మండలంలోని, మరుపల్లి సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు దగ్గరలో ఉన్న మామిడి తోటలో తేదీ 29.7.2026న పాతిపెట్టినట్లు అనంతరం సునాబేడ వెళ్లిపోయి అక్కడ తేదీ 1.8.2026న అల్బీన గరుడ కనిపించడం లేదని రిపోర్ట్ ఇచ్చాడు.

కానీ మృతిరాలి తండ్రి బెనూధర్ గరుడ మోహన్ కిల్లా పై అనుమానం కలిగి అతనే తన కుమార్తెను చంపాడని రిపోర్టు ఇవ్వగా పోలీసులు సదరు మోహన్ కిల్లాను విచారించుగా మోహన్ కిల్లా సదరు నేరం ఒప్పుకుని జరిగిన విషయాన్ని తెలియజేసి సదరు మృతురాలి శవంను పాతిపెట్టిన విషయంను తెలియపర్చగా శవంను వెలికి తీయుటకు గాను ఒరిస్సా పోలీసులు గజపతినగరం రావడం జరిగింది.

వార్త

ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే, ఈ సూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

న- సాధి

# మాటల్లోనే గాంధీయిజం!


కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండెనా.. ఎంతో ఆవేదనతో అన్నాడో ఓ కవి. వాస్తవానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు జాతికి అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయేకాదు, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులెందరో మద్యపానాన్ని ఈ దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో తీర్మానాలు చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలో మొట్టమొదటిసారిగా అమలు చేసింది. అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే ఆనాడు తాగుబోతులంటనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవి కావు. ఒక రకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్టుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పది మందిలోకి రావడానికి ఏమనుకుంటారోనని సిగ్గు, బిడియం ఉండేవి. తాగుబోతుల విషయంలో ఆనాటి పాలకులు ఎంతో కఠినంగా వ్యవహరించేవారు. దొంగసారా, గుడుంబ, మద్యం తయారీ, అమ్మకందారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. మద్యం సేవించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. స్వాతంత్ర్యం వచ్చి ఈ ఎనభై ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించినా, మరెన్నో రంగాల్లో ఘనవిజయాలు సొంతం చేసుకున్నా మద్యం విషయంలో మాత్రం చతికిలపడిపోతున్నారు. ప్రభుత్వం ఆదాయం కోసం దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీ వారసులమని చెప్పుకుంటున్నవారు, పార్టీలు వేరైనా గాంధీ సిద్ధాంతాలను అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దలు మద్యం నిషేధం విషయంలో మాత్రం అందుకు పూర్తిగా భిన్నమైన బాటలో నడుస్తున్నారు. దశలవారీగా ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. అసలు యేడాది యేడాదికి పెరుగుతున్న మద్యం ఆదాయం చూస్తే మద్యం ఏస్థాయిలో వినియోగం అవుతుందో తెలుస్తుంది. ఏమి చేసి అయినా మద్యం ద్వారా ఎంత వీలైతే అంత, ఎలా వీలైతే అలా పెంచుకోవాలనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్ల కొద్దీ నడిచే పరిస్థితుల నుండి ఇప్పటికీ బయటపడని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణి పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపు విధానం ఎవరి ఆలోచనో కానీ గ్రామాలకు గ్రామాలను మద్యంలో ముంచెత్తుతున్నాయి. రికార్డు పరంగా సారాను నిషేధించారు. కానీ అమలు చేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకుండాపోతున్నది. కారు చౌకగా లభించే నాటుసారా, గుడుంబ తయారీకొన్ని ప్రాంతాల్లో కుటీర పరిశ్రమగా మారిపోయింది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగలగొట్టి కేసులు పెడుతున్నారు. అసలు అక్రమంగా మద్యంఅమ్ముకునేవారికి కానీ, నాటుసారా తయారీదారులకు కానీఎక్సైజ్ అధికారులన్నా, పోలీసు అధికారులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఒకప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులంటే గడగడలాడే అక్రమ మద్యం వ్యాపారులు ఇప్పుడువారిని పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఒకపక్క మామూళ్లు, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలు వారు వానపాముల్లా మారికాలం గడుపుతున్నారు. అందుకు వారిని నిందించే కంటే ఈ పాపానికి పాలకులను బాధ్యులను చేయాలి. చివరకు పరిస్థితి ఎక్కడవరకు వచ్చిందంటే నాటుసారా, గుడుంబాను నియంత్రించలేక మద్యంపేరుతో చీప్‌లిక్కర్‌ను తయారు చేసి సారా తాగేవారిని తమవైపు తిప్పుకునేందుకు మద్యం వ్యాపారులు రూపకల్పన చేశారు. ఒక రకంగా చెప్పాలంటే రంగుకలిపిన నాటుసారా రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్ల కలిపి రంగుపొడి చల్లి సీసాలు నింపితే చీప్ లిక్కర్ తయారవుతుంది. తగిన పరిణామంలో నీళ్ల కలపకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీ సీసాలు సరిగ్గా శుభ్రం చేయకపోయినా, కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్త విషతుల్యంగా మారుతుంది. దీనికితోడు కిక్ బాగా ఎక్కించాలని కొందరు వ్యాపారులు రసాయనాల పెస్టిసైడ్స్ కలుపుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. వ్యాపారులకు అంచనాలకు మించి ఆదాయం తెచ్చి పెట్టే ఈ చీప్ లిక్కర్ అమ్మకాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ చీప్ లిక్కర్ తాగి లక్షలాది నిరుపేదలు అనేక రోగాలబారినపడి ఆస్పత్రి పాలవుతున్నారు. అందులో కొందరి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరి కొందరు తాగి, తాగి కృంగి, కృశించిమంచానికే పరిమితమై లేవలేని స్థితిలోపరలోకానికి పయనం కడుతున్నారు. ఇంకొందరు కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులబారిన కూడా పడుతున్నారు. తాగుడు కారణంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలువంటి నేరాలు ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. నిర్భయ, దిశ కేసులతోసహా అఘాయిత్యాల్లో నిందితుల్లో అధికశాతం మద్యంమత్తులో ఉన్నవారే. రహదారుల్లో జరుగుతున్న అధిక శాతం ప్రమాదాలు వాహన చోదకులు మద్యం సేవించి నడపడంవల్లనే జరుగుతున్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. రోడ్లపక్కనే వెలసిన అనధికార మద్యం కేంద్రాలు డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. కొందరు మైనర్లు కూడా ఈమత్తుకు అలవాటుపడుతున్నారు. ఎన్నికల్లో కూడామద్యం పంపిణీ కీలకమైపోయింది. ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు నిరుపేదలు ఇలా బలైపోతున్నా అధికారం, డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తుంటే ఎవరికిచెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా అందరూ ప్రజాప్రతినిధులు ఆలోచించాల్సిన తరుణమిది.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.




శామ్యూల్ జాన్సన్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### పెట్టుబడులు సమాంతరంగా సాగాలి

**భారత** ఆర్థిక ప్రస్థానంలో మరో కీలక మైలురాయి నమోదైంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ2026 ఏప్రిల్ వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్ అంచనాల ప్రకారం 2025లో భారతనామమాత్ర స్థూల దేశీయోత్పత్తి3.92 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. దీంతో ప్రపంచంలో ఆరోఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచింది. ఇది కేవలం గణాంకాల్లో కనిపించే విజయంకాదు. కోట్లాదిమంది ప్రజలశ్రమ, వ్యాపార రంగం చొరవ, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, తయారీ రంగ విస్తరణ వంటి అనేక అంశాల సమ్మిళిత ఫలితమే ఈపురోగతి. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం వంటి చర్యలుదేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచేందుకు దోహదపడుతున్నాయి. వ్యవసాయంలో సాంకేతికత, సాగునీటి సదుపాయాలు, విలువ ఆధారిత ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం.

– సి. సాయిరుత్విక్, శ్రీకాకుళం

### స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

**దాదాపు** రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల శాంతియుత సత్యాగ్రహ, వీరోచిత ఆయుధ పోరాటాలతో దేశానికి 1947 ఆగస్టు 15న విముక్తి లభించడంతోఏటా ఆగస్టు15న దేశవ్యాప్తంగా జెండావందన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర వేడుకలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతీయులమైన మనం జరుపుకుంటూ 2026 ఆగస్టు 15ను 80వ స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నాం. కొన్ని రంగాలలో వెట్టిచాకిరీ పెరిగి సమతుల్యత లోపించి నాటి పరిపాలకుల బానిస బతుకులు గుర్తు చేసుకుంటూ ఎవరి ఉనికికోసం వారుపోరాడవలసి వస్తుంది. స్వతంత్ర పదం మసకబారక ఫలాలుఅందరికీ అందేలా అన్నిస్థాయిల వారు ప్రయత్నించి దేశౌన్నత్యం కోసం పాటుపడాలి.

– డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు

**ఓటరు** ప్రక్షాళన జాబితానే లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు మీ ఓటును చెక్ చేస్తాం లేదా మీ అప్లికేషన్ రిజెక్ట్ అయింది అని రకరకాల పేర్లతో ఓటర్లను ఓటీపీలు అడుగుతూ బురిడి కొట్టిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మీ వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు. మిమ్మల్ని ఏ అధికారి ఫోన్ చేసిఓటీపీలుఅడగరు. ఎవరైనాతెలియని వ్యక్తులు అడిగితే పోలీస్‌కంప్లైంట్ ఇవ్వండని అధికారులు సూచిస్తున్నారు.

### ఉద్యోగుల ఆవేదన పట్టేదెవరికి?

**రాష్ట్రవ్యాప్తంగా** విద్యాశాఖలో వివిధ విభాగాలలోగత 15ఏళ్లుగా సుమారు 20,000 వేల మంది వివిధ హోదాలలో పని చేస్తున్న సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత ప్రభుత్వానికి ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినా స్పందన శూన్యం అని ప్రస్తుత ప్రభుత్వంఅయినా తమసమస్యలుపట్టించుకో వాలని వాపోతున్నారు. 2023 ఆగస్టు17 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో, ప్రదేశాల్లో సామూహిక, రిలే నిరాహార దీక్షలుచేశారు. అధికారులకుఎన్నోసార్లు వినతి పత్రాలను సమర్పించారు. దీక్షలు విరమించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గతప్రభుత్వం ప్రకటించడంతో విధులలో చేరారు. అప్పటి పి.సి.సి అధ్యక్షులు ప్రస్తుత సి.యం రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ సమస్యలు తప్పక నెరవేరుస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికీ సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు.

– నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణాలు

**వాతావరణ** మార్పులతో ఇటీవలకాలంలో తీవ్రమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతుండడంతో గ్రామీణ రోడ్ల వెంట ప్రయాణాలు ప్రమాదకరంగామారుతున్నాయి. తరుచుగా చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడుతుండడం, విద్యుత్ స్తంభాలు విరిగి పడుతుండడంతో కరెంట్ తీగలు తెగి రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామస్థాయిలో అధికారులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండిఇలాంటి పరిస్థితులలో వెంటనే రోడ్లపైఉన్న చెట్లనుతొలగించే విధంగాచర్యలు చేపట్టాలి.

– టి. యోగేందర్, నల్లగొండ జిల్లా

### యువతను పురుగులతో పోల్చడం సరికాదు

**నల్సర్**దేశంలోనే పేరెన్నికగల న్యాయ విద్యాలయం. అయితే ఇక్కడ ఒకటి గుర్తు పెట్టుకోవలసి ఉంది. దేశ అత్యున్నత న్యాయమూర్తి నిరుద్యోగులను పురుగులతో పోల్చడం యువతకు నచ్చడంలేదు. ఎంతో జ్ఞానం సంపాదించి ఎంతో కష్టించి చదివిన చదువుపట్టాను మానవత్వంలేని పురుగులుగా చూసే మనసుతో ఆలోచించే వారి చేతఎట్లా తీసుకుంటాం అనికూడా వారు అంటున్నారు. జంతర్‌మంథర్ పోరాటంలో పోలీసులు విచక్షణరహితంగా విద్యార్థులను చావాబాదుతున్న ఫోటోలను చూసే టైంలేదని చెప్పడం ప్రధానన్యాయమూర్తికే చెల్లింది.

–భారత అవినాష్, జనగాం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

**ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితులేననేది వాస్తవం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి పేదరికం వారి నోరువిప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై, వారి ప్రేమవాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు ఇటు తమకు ఇష్టంలేని వ్యవస్థలో పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్రమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం, సమీక్షలు చేస్తున్నామంటూ అంతా అయిపోయినట్టుగా ప్రకటించుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.**

దామెర్ల సాయిబాబ

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అందరికీ సాధ్యం కాదు. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చేముందు అన్నికోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? తదితర అంశాలను కూలకషంగా పరిశీలించుకొని మాట ఇవ్వాలి. అందులోనూ కీలకపదవుల్లో ఉన్న నేతలు మరింత లోతుగా ఆలోచించి హామీలివ్వాలి. ఎందుకోఏమో కానీ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. అందుకు కారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ నానాటికీ పెరిగిపోతున్నది. వాస్తవంగా పరిశీలిస్తే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంత మేరకు ఫలితాలు కూడా సాధించారని చెప్పొచ్చు. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా ఆ కోణంలో నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో ఈ వ్యవస్థకు అడ్డులేకుండాపోతున్నది. మొన్న కరోనా రక్కసి విజృంభించిన తర్వాత బాలకార్మిక వ్యవస్థ మరింతగా పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి కార్మికుల అవతారమెత్తారు. ఆర్థిక వసతులులేకపోవడం, కంప్యూటర్, వాట్సాప్, ఫోన్‌లుకొనలేక, కొన్నాసాంకేతిక పరిజ్ఞానం రాక, ఇవన్నీ ఉన్నా పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలామంది విద్యార్థులుచదువులకు స్వస్తి చెప్పారు. అధికారిక లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా బాలబాలికలు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయరంగంలోనో, లేక పారిశ్రామిక రంగంలోనో అవి, ఇవి కాకపోతే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏదోరకం పనుల్లో చేరిపోయారు. ఆ తర్వాతపాఠశాలలు తెరిచినా పాలకులు మళ్లీ బడిబాట పట్టించేందుకు ఎంతప్రయత్నాలు చేస్తున్నా పాఠశాలలవైపు మళ్లించలేకపోతున్నారు. ఒకవేళ ఉచితాలకు ఆశపడి వచ్చినా ఉండలేకపోతున్నారు. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన ఎంతోమంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నిటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకుతీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నో

**ఒక్క మాట**

ఏళ్ల నుంచి జరుగుతున్నా, చాలామంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏవో రాసుకొని కాలం గడుపుతున్నారు. దీనికితోడు ఇటీవలకాలంలో బాలబాలికలను అపహరించి అమ్మే వ్యాపారం చేసే ముఠాలు పెరిగిపోతున్నాయి. ఈముఠాలు కూడా బాలలను అమ్ముకోవడంతోపాటు భిక్షాటన కూడా చేయించడం ద్వారా వ్యాపారంగా మలుచుకుంటున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా యేటా వేలాదిమంది బాలబాలికలు అపహరణకు గురవుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలాం, తదితర పెద్ద లెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలుచూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఆశించినవారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణం బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. బాలబాలికలను సంస్థలు కానీ, వ్యక్తులు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వాళ్ల వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు తమ ఆర్థిక పరిస్థితుల నిమిత్తం పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. మరొకపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టంతీసుకువచ్చారు. ఇప్పటివరకు ఇలాఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. పెద్ద ఎత్తున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలకార్మికులకు విముక్తి కల్పించారు. వెట్టిచాకిరి నుంచి వారిని బయటకు తీసుకువచ్చి వారి, వారి స్వస్థలాలకు పంపారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు ఎంతో కృషిచేశారు. వెట్టిచాకిరిలో ఏళ్లతరబడి మగ్గిపోతూ బయటకు వచ్చి స్వగ్రామాలకు చేరుకున్నవారు ఎంతోకాలం అక్కడ ఉండలేకపోయారు. ఏదోమార్గం ద్వారా పాతపనులకు వచ్చి చేరుకుంటున్నారు. బాలకార్మికులను ఆ కూపం నుంచి బయటకు తీసుకువచ్చామని, పునరావాసం కల్పించామని చేస్తున్న ప్రకటనలు ప్రచారార్భాటాలుగానే మిగిలిపోయాయి. ఇప్పటికీ ఆశించిన లక్ష్యం చేరుకునే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణాలు ఏమిటనేది పాలకులకు తెలియందేమీ కాదు. అలాగే తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేర్పిస్తున్నారనే వాదనను తోసిపుచ్చలేం. పాలకులు ఒకవిషయాన్ని మనసుపెట్టి ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో, ఆటపాటలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో వేరేచెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితులేననేది వాస్తవం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి పేదరికం వారి నోరువిప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై, వారి ప్రేమవాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు ఇటు తమకుఇష్టంలేని వ్యవస్థలో పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్రమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం, సమీక్షలు చేస్తున్నామంటూ అంతా అయిపోయినట్టుగా ప్రకటించుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే. ●

# విశ్వవిద్యాలయాలకు అధ్యాపకుల కొరత!

సి. హెచ్. ప్రతాప్

దేశంలో ఉన్నత విద్య విస్తరిస్తోంది. కొత్త విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, కొత్త కోర్సులు, పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య ఇవన్నీ విద్యా విస్తరణకు సంకేతాలే. కానీ తరగతి గదిలో బోధించే అధ్యాపకులు లేకపోతే ఈ విస్తరణ ఎంతవరకు ప్రయోజనకరం? విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న వేగానికి అనుగుణంగా అధ్యాపక నియామకాలు జరగకపోవడం ఉన్నత విద్యనాణ్యతకు ముప్పుగా మారుతోంది. విశ్వవిద్యాలయానికి భవనాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు అవసరమే. అయితే వాటికి ప్రాణం పోసేది నాణ్యమైన అధ్యాపక బృందమే. దేశంలోని 23 ఐఐటీల్లో 12,498 మంజూరైన బోధనా పోస్టులకు గాను 4,804ఖాళీగా ఉన్నట్లు 2026జనవరి 30నాటి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంటే 38.4శాతం పోస్టులు భర్తీ కాలేదు. ఐఐటీ పట్నాలో 54.6శాతం, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో 51.3 శాతం పోస్టులు ఖాళీగా ఉండగా, మరో 12 ఐఐటీల్లో మూడో వంతుకు పైగా ఖాళీలున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యలో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఎఐఎస్‌హెచ్‌ఇ గణాంకాల ప్రకారం 2014–15లో 3.42 కోట్లుగా ఉన్న ఉన్నత విద్యలో విద్యార్థుల నమోదు 2022–23 నాటికి 4.46 కోట్లకు చేరింది. విద్యార్థుల సంఖ్య ఈస్థాయిలో పెరుగుతున్నప్పుడువారికి తగిన అధ్యాపక బలం కూడా ఉండాలి. అధ్యాపకుల కొరత ప్రభావం ఒక్కతరగతి గదితో ఆగదు. అందుబాటులో ఉన్న సిబ్బందిపై అదనపు బోధనా భారం పడుతుంది. విద్యార్థుల సందేహనివృత్తి, వ్యక్తిగత మార్గదర్శకత్వం, ప్రాజెక్టుల పర్యవేక్షణకు సమయం తగ్గుతుంది. ప్రయోగశాల బోధన, పరిశోధన, పీహెచ్‌డీ విద్యార్థుల పర్యవేక్షణ కూడా దెబ్బతినవచ్చు. అధ్యాపకుల సంఖ్య తక్కువగా ఉంటే విశ్వవిద్యాలయం జ్ఞానాన్ని సృష్టించే కేంద్రం నుంచి కేవలం పాఠ్యాంశాలను పూర్తిచేసే సంస్థగా మారే ప్రమాదం ఉంది. ఈవిషయంలో ప్రైవేటు విద్యాసంస్థల నుంచి నేర్చుకోవాల్సిన అంశాలున్నాయి. విద్యార్థులను ఆకర్షించడంలో పరస్పర పోటీ పెరగడంతో పలు ప్రైవేటుసంస్థలు అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయి. మెరుగైన వేతనాలు, పరిశోధనా అవకాశాలు, పరిశ్రమ అనుసంధానం, ఆధునిక బోధనా విధానాలు, ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతిభను నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నాయి. విద్యార్థులు కూడా ఇప్పుడు సంస్థ భవనాల కంటే అక్కడి అధ్యాపకుల నాణ్యత, పరిశోధన, బోధనా ఫలితాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఐఐటీల్లో ఖాళీలకుప్రపంచవ్యాప్తంగా పరిశోధకులకు ఉన్న డిమాండ్, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, బహుళజాతి పరిశోధనా సంస్థలు, డీప్‌టెక్ కంపెనీలతో పోటీ, కఠినమైన ఎంపిక ప్రమాణాలు కారణమవుతున్నాయని ఆయాసంస్థలు చెబుతున్నాయి. కాబట్టి ఖాళీలను భర్తీ చేయడం కోసం ప్రమాణాలను తగ్గించడం పరిష్కారం కాదు. ప్రతిభావంతులైన అధ్యాపకులను ఆకర్షించే, నిలుపుకునే విద్యా వాతావరణం కల్పించడమేఅసలు మార్గం. రాష్ట్రవిశ్వవిద్యాలయాల పరిస్థితిపైనా ప్రత్యేకదృష్టి అవసరం. దేశంలోని ఉన్నత విద్యార్థుల్లో అత్యధికులురాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ద్వారానే ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. అక్కడ అధ్యాపక ఖాళీలు దీర్ఘకాలం కొనసాగితే దాని ప్రభావం లక్షలాది మంది విద్యార్థులపై పడుతుంది. అందువల్ల ఖాళీలను ఎప్పటికప్పుడు గుర్తించి, కాలపరిమితితో కూడిన నియామక ప్రక్రియను అమలు చేయాలి. నియామకాలు వేగంగా జరగాలి. అయితే వేగంతోపాటు మెరిట్, పారదర్శకత, అనుభవం, పరిశోధనా సామర్థ్యం కూడాకీలకం. అధ్యాపక నియామకం ఒక ఉద్యోగ భర్తీ ప్రక్రియ కాదు. దేశ భవిష్యత్తుకు మేధో పునాదినిర్మించే కార్యక్రమం. విద్యార్థుల సంఖ్య పెరగడం విద్యా విస్తరణ, వారికి నాణ్యమైన గురువులు అందడం విద్యా ప్రగతి. ●

# స్వతంత్ర భారత మార్గదర్శకులు



సి.పి. రాధాకృష్ణన్

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతీయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులందరికీ నివాళులు అర్పిస్తున్నాను. గతవారం అండమాన్, నికోబార్ దీవుల్లో పర్యటించినప్పుడు 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసే గౌరవం నాకు లభించింది. శ్రీ నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ 1943 డిసెంబర్ 30న భారత భూభాగంపై తొలిసారి మువ్వన్నెల జెండాను ఎగరవేసిన పవిత్ర భూమి పై నిలబడటం నా హృదయాన్ని కదిలించే అనుభవం. పసుంపోన్ ముత్తురామలింగ థేవార్ ఆహ్వానం మేరకు 1939 సెప్టెంబరులో శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ మధురైని సందర్శించిన విషయాన్ని ఈ సందర్భం నాకు గుర్తు చేసింది. ఆ ప్రాంతంలోని అనేక మంది దేశభక్తుల్లో ఈ చారిత్రక ఘట్టం స్ఫూర్తిని రగిలించింది. జాతీయ స్మారకమైన సెల్యూలార్ జైలును సందర్శించడం కూడా నా పర్యటనలో మరో స్ఫూర్తిదాయకమైన సందర్భం. శ్రీ వీర్ సావర్కర్, శ్రీ యోగేంద్ర శుక్లా, శ్రీ బతుకేశ్వర్ దత్, శ్రీ సచ్చీంద్రనాథ్ సన్యాల్‌తో సహా ఎందరో భరతమాత వీర పుత్రులను వలసవాద శక్తులు ఇక్కడ బంధించాయి. ఏకాంత కారాగార వాసాన్ని విధించాయి. స్వేచ్ఛగా, గౌరవంగా భారత్ మను గడ సాగించాలనే లక్ష్యంతో ప్రాణాలర్పించిన వారి ధైర్యాన్నీ, వేదననూ, మహోన్నత త్యాగాల గాథలు నేటికీ ఈ జాతీయ స్మారకం గోడలు ప్రతిధ్వనిస్తున్నాయి. లక్షలాది ప్రజల్లో దేశభక్తి జ్వాలను రగలించి దేశాన్ని స్వాతంత్రం దిశగా నడిపించిన ఈ మార్గదర్శకులందరికీ నివాళిగా ఈ వ్యాసం రాయడానికి ఈ సందర్శనే నాకు స్ఫూర్తి నిచ్చింది. క్విట్ ఇండియా ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ ఆగస్టు 9న అండమాన్ దీవుల్లో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. జాతిపిత మహాత్మాగాంధీ 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించి 'డూ ఆర్ డై' అనే స్ఫూర్తిదాయక నినాదాన్ని ఇచ్చారు. ఈ పిలుపుతో దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం సాధించాలనే ఆకాంక్ష తీవ్రమయింది. భరతమాతకు స్వేచ్ఛ కోసం దేశ వ్యాప్తంగా లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు చెక్కు చెదరని సంకల్పంతో పోరాడారు. ఉత్తరాన కాశ్మీర్, దక్షిణాన తమిళనాడు, పశ్చిమాన గుజరాత్, తూర్పున అస్సాం ఇలా అన్ని ప్రాంతాలకూ, నేపథ్యాలకూ, వయసు లకూ చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, ధీరవనితలూ ఒకే ఉమ్మడి లక్ష్యం కోసం ఏకమయ్యారు. అదే – భరత మాతకు స్వాతంత్ర్యం. మొదటి స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాటానికి శాశ్వత ప్రతీకగా నిలిచిన ఝాన్సీ రాణి లక్ష్మీబాయి శౌర్యం, మంగళ్ పాండే ధైర్యం, స్వరాజ్యం నా జన్మ హక్కు, నేను దానిని సాధిస్తాను అనే నినాదంతో దేశాన్ని జాగృతం చేసిన బాలగంగాధర తిలక్ పిలుపు – ఇలా ప్రతి స్వరం స్వాతంత్ర్యం దిశగా చేపట్టిన ప్రయాణాన్ని బలోపేతం చేసింది. తొలి స్వదేశీ నౌకారవాణా సంస్థను ప్రారంభించి వలస పాలన ఆర్థిక ఆధిపత్యాన్ని వీవో చిదంబరం సవాలు చేశారు. యుద్ధభూమిలో మాత్రమే కాకుండా.. వాణిజ్య రంగంలోనూ స్వాతంత్ర్య పోరాటం సాగిందని ఆయన నిరూపించారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల విప్లవ కాంక్ష... స్వేచ్ఛా సాధనకు త్యాగం చేసేలా తరతరాలకూ స్ఫూర్తిగా నిలిచింది. ఈశాన్యంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రతిఘటన జ్వాలను రాణి గైడిన్లియు రగలించారు. అస్సాంలో అంచంచలమైన ధైర్యంతో జాతీయ పతాకాన్ని మోస్తూ, క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ కనకలతా బారువా అనే యువతి ప్రాణాలను అర్పించారు. భగవాన్ బిర్సా ముండా, అనేక మంది ఇతర గిరిజన నాయకులు వలస పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన చారిత్రక పోరాటానికి నాయకత్వం వహించారు. మనచరిత్ర పుటల్లో పోరాట పటిమనూ, ధైర్యాన్నీ, పట్టుదలనూ ప్రదర్శించే అనేక గాథలున్నాయి. అవన్నీ కలసి ధైర్యాన్నీ, సాహసాన్నీ తనలో ఇముడ్చుకున్న గొప్ప చిత్రాన్ని ఆవిష్కరిస్తాయి. కొడి కాథ కుమరన్ (పతాక రక్షకుడు కుమరన్)గా ప్రసిద్ధి చెందిన తిరుప్పూర్ కుమరన్‌కు నివాళి అర్పిస్తున్నారు. నా స్వస్థలమైన తిరుప్పూర్‌లో, స్వాతంత్ర్య పోరాట సమయంలో జాతీయపతాకాన్ని కింద పడనీయకుండా పట్టుకొని మృత్యుఒడిలోకి చేరారు. అందుకే ఆయనకు ఈ బిరుదు లభించింది. చిన్నవయసులోనే కుమరన్ మనసులో దేశభక్తి జ్వాలప్రజ్వరిల్లింది. మహాత్మా గాంధీ ఆదర్శాలతో ప్రభావితమైన కుమరన్ ప్రజల్లో, ముఖ్యంగా యువతలో జాతీయవాది స్ఫూర్తిని మేల్కొలపడానికి దేశబంధు యూత్ అసోసియేషన్‌ను ప్రారంభించారు. వలసవాద పాలనలో అన్యాయాల పట్ల ప్రజలు చైతన్య వంతులైనప్పుడే, వలస పాలకులను ఎదుర్కొనే ధైర్యాన్ని, స్పష్టతను పెంపొందించుకున్నప్పుడే అసలైన స్వేచ్ఛ సాధ్య మవుతుందని కుమరన్ దృఢంగా విశ్వసించారు. గాంధీజీ బోధించిన సామాజిక సంస్కరణలకు కట్టుబడి, మద్యపానాన్ని విడిచిపెట్టి ఆత్మ నియంత్రణను అలవర్చుకోవాలని ప్రోత్సహిస్తూ.. కల్లు దుకాణాల వద్ద పికెటింగ్‌లో పాల్గొన్నారు. 1932 జనవరి 10న జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలో కుమరన్ ఓ యాత్రకు నాయకత్వం వహించారు. చేతిలో జాతీయ వాద పతాకాన్ని పట్టుకొని, మరికొందరు ధైర్యవంతులతో కలసి చేపట్టిన ఆ యాత్రలో వందేమాతరం నినాదాలతో తిరుప్పూర్ వీధులుప్రతిధ్వనించాయి. ఈ బృందంపై వలస వాద శక్తులు దాడిచేశాయి. ఈ దాడిలో తలకుగాయమైన కుమరన్ వందేమాతరం అని నినదిస్తూ.. జెండాను శరీరానికి హత్తుకొని దేశం కోసం ప్రాణా లర్పించారు. మరణించే నాటికి ఆయన వయసు కేవలం 27 ఏళ్లు. తిరుప్పూర్ కుమరన్ వయసు గురించి రాస్తున్న ప్పుడు, మాతృభూమి కోసం తమ ప్రాణాలను అర్పించిన ఎందరో యువకులు గుర్తుకు వస్తున్నారు. భగత్ సింగ్ (23), సుఖ్‌దేవ్ (23), రాజ్‌గురు (22), ఖుదీరామ్ బోస్ (18), కనకలతా బారువా (18), అనంత లక్ష్మణ్ కన్హేరే (19), వంచినాథన్ (25) లాంటి ఎందరో యువకులు తమ ప్రాణాలను త్యాగం చేసి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులయ్యారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అజ్ఞాత వీరులను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ చొరవను ప్రశంసిస్తున్నాను. సుప్రసిద్ధమైన, అజ్ఞాత స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పిస్తున్నాను. ఈ మహత్తర సందర్భంలో, మన మాతృ భూమి పట్ల మన మన బాధ్యతను సమీక్షించుకొని, నవీకరించుకుందాం. ఈ అమృత కాలంలో 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడానికి మనల్ని మనం అంకితం చేసుకుందాం. మన దేశ పురోగతి, శ్రేయస్సు కోసంకలిసికట్టుగా కృషిచేద్దాం. అచంచలమైన ధైర్యంతో పోరాడి, మన స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధు లకు

MN 5 PAGE-GNT :MN 5 PAGE-GNT 01/01/2001 09:51 Page 1



# గుంటూరు వార్త

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపటమే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రత్తిపాడు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ప్రజల నుండి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి ఆ సమస్యకు పరిష్కారం చూపటమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలు, వినతులు, అభ్యర్థనలను స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అనంతరం ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ..ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీని బాధ్యతా యుతంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుం దని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంగళగిరిలో 400 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ

**మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలో 400 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్డు, నుండి మిద్ది సెంటర్ మీదుగా మెయిన్ బజార్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ భారీ ర్యాలీ కొనసాగింది.



# నమ్మకం,భరోసా కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### కేంద్రమంత్రి పెమ్మసాని,ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి ఆగస్టు14,(ప్రభాతవార్త):**

ప్రజల్లో నమ్మకం కలిగిస్తూ వారికి ఆర్థికంగా భరోసా ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఏర్పడి రెండేళ్ల అయిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని చెంచుపేట 30,31 వ వార్డులలో రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి, సంక్షేమం,కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అమలుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల అయిన సందర్భంగా ప్రజలకు అందుతున్న పథకాలు నిర్వహణపై వారికి తెలియజేస్తూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వంపై నమ్మకం చూపిస్తున్న ప్రజలకు భవిష్యత్తులో ఇంకా ఏ రకమైన పథకాలు నిర్వహించాలో ప్రభుత్వ పరంగా వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన కార్యక్రమాలపై ప్రజాభిప్రాయాన్ని తీసుకున్నామని,ముఖ్యంగా ప్రజలందరూ సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారని,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. అనంతరం శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ, ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావిస్తూ నిరంతరం ప్రజాసేయస్కై పాటుపడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అమలులో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని,దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలులో లేవని అందుకు మనమందరం గర్వపడాలన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి, కొల్లిపర మండలాల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి పార్టీల నేతలు, మహిళా కార్యకర్తలు,పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో
# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని, త్రివర్ణ పతాక గౌరవాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే సంకల్పంతో గుంటూరు నగరం లో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని చేయడం జరిగిందని నగర పాలకసంస్థ అదనపు కమిషనర్ ఐ.కిషోర్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్స వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం, జిల్లా కలెక్టర్ సిఎం సాయికాంత్ వర్మ, కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా నగరంపాలెం లోని మూడు బొమ్మల సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు విధ్యార్ధులతో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించేలా, ప్రజలలో దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిచెప్పేలా ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనారన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యకమంలో సిటీ ప్లానర్ రాంబాబు, ఏఓ తిరుపతి నాయుడు, ఉపా సెల్ పి.ఓ సింహాచలం, మేనేజర్ బాలాజీ బాష, ఎస్ఎన్.ప్రసాద్, సి.ఓలు, విద్యార్థులు, జియంసి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జూనియర్ వైద్యుల నిరసనకు భారీ సంఘీభావం

-సమ్మె ఐదో రోజు గుంటూరులో భారీ బైక్ ర్యాలీ రిలే..
-నిరాహార దీక్షకు వైద్య సమాజం మద్దతు.

**గుంటూరు మెడికల్,ఆగస్టు 14,ప్రభాతవార్త :** వేతన సవరణ, స్టైపెండ్ పెంపు సహా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ గుంటూరు మెడికల్ కాలేజీ జూనియర్ వైద్యులు చేపట్టిన సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. జీఎంసీ జూడా–ఏపీ జూడా ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్ష కొనసాగుతుండగా, గుంటూరు నగరవ్యాప్తంగా భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఇంటర్న్లు, పీజీ రెసిడెంట్లు, వైద్య విద్యార్థులు, జూనియర్ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.

గుంటూరు ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీని ఏపీ జూడా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఈశ్వర్ శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. రెండు గంటలకు పైగా కొనసాగిన ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగి ప్రజలకు జూనియర్ వైద్యుల డిమాండ్లపై అవగాహన కల్పించింది. ట్రాఫిక్ పోలీసుల అనుమతులతో క్రమశిక్షణగా నిర్వహించిన ర్యాలీలో "న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి", "ప్రభుత్వం వెంటనే స్పందించాలి" అంటూ వైద్యులు నినాదాలు చేశారు. ర్యాలీ సందర్భంగా ప్రజల నుంచి కూడా సానుకూల స్పందన లభించినట్లు జూడా నాయకులు తెలిపారు. అంతకుముందు కళాశాల ప్రాంగణంలో జరిగిన రిలే నిరాహార దీక్షకు వివిధ విభాగాల వైద్యులు, అధ్యాపకులు, ఇంటర్న్లు విశేషంగా హాజరయ్యారు. ఉద్యమం కేవలం జూనియర్ వైద్యుల సమస్య మాత్రమే కాదని, మొత్తం వైద్య సమాజానికి సంబంధించిన అంశమని వక్తలు పేర్కొన్నారు. ఇంటర్న్లు ఉత్సాహభరితమైన నినాదాలతో తమ సీనియర్ సహచరులకు మద్దతు తెలుపుతూ ఆందోళనలో చురుకుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీఎంసీ జూడా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజులుగా శాంతియుత నిరసనలు, రిలే నిరాహార దీక్షలు, ప్రభుత్వానికి పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సానుకూల స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఉద్యమ తదుపరి దశ గురించి ఇప్పటికే సమాచారం ఇచ్చామని, ప్రభుత్వం స్పందించేందుకు తగిన సమయం ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేయక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని బలహీనతగా భావించవద్దని, న్యాయం జరిగే వరకు జూడా, ఇంటర్న్లు, పీజీ రెసిడెంట్లు, విద్యార్థులు ఐక్యంగా పోరాటాన్ని కొనసాగిస్తారని స్పష్టం చేశారు.




## నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని
# పూర్తి స్తాయిలో అమలు చేయాలి

### సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ

**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 14 (ప్రభాతవార్త ) :**
గుంటూరు నగరంలో ఆగష్టు 17 నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తి స్తాయిలో అమలు చేయాలని నగర పాలక సంస్థ సిఎంఒహెచ్ డాక్టర్ శాంతికళ స్పష్టం చేశారు. నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో ప్రజారోగ్య విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేదం ఉన్నందున ఆగస్ట్ 17 ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తి స్తాయిలో అమలు చేయాలని, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను



ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాని గురించి నగరంలోని వ్యాపారస్తులకు తెలియచేయాలని, ఆగష్టు 17 నుండి ఎవరైనా సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడినట్లైతే వారికి అపరాధ రుసుము విధించాలన్నారు. ముఖ్యంగా గార్బేజ్ పాయింట్లు లేకుండా చూడాలని, రోడ్ల పై గార్బేజ్ పాయింట్లు ఉన్నట్లయితే వెంటనే వాటిని తొలగించాలని యస్.ఐ లను ఆదేశించారు. పారిశుధ్యానికి సంబంధించి ప్రజల దగ్గర నుండి ఏమైనా పిర్యాదులు అందినట్లైతే, సదరు పిర్యాదులను వెంటనే పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హాజరు తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ ద్వారానే తీసుకోవాలని, దాని ప్రకారమే జీతాలు చేస్తారన్నారు. బల్క్ వేస్ట్ జనరేటర్స్ ని గుర్తించి, వివరాలను ఆన్ లైన్ చేయాలన్నారు. . ఈ సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, బయాలజిస్ట్ శేషయ్య, వెటర్నరీ డాక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రతా ఏర్పాట్లు పరిశీలన

**గుంటూరు క్రైమ్,ఆగస్టు14,ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో అమరావతి పెరేడ్ గ్రౌండ్స్లో నేడు చేపట్టిన భద్రతా ఏర్పాట్లు,పెరేడ్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు.

ఈ సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సమగ్రంగా బ్రీఫింగ్ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉన్నతాధికారులు,వివిధ శాఖల అధికారులు,పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రధాన వేదిక, వీఐపీ/ప్రేక్షకుల గ్యాలరీలు, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు,వాహనాల పార్కింగ్ ప్రాంతాలు,ప్రభుత్వ శాఖల శకటాల ఏర్పాటు ప్రాంతాలు తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. సంబంధిత మ్యాప్ను పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాల క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ డైవర్షన్లు, వాహనాల రాకపోకల నియంత్రణ, వీఐపీ/వీవీఐపీ మార్గాల్లో భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.వేడుకల భద్రతను అధునాతన ఏఐ ఆధారిత సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షించనున్నట్లు ఎస్పీ తెలిపారు.ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ పనితీరు, సాంకేతిక పర్యవేక్షణ ఏర్పాట్లపై ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ మిస్బార్ భాషాని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ బి. రాజకుమారి చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్గా, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ సమన్వయ అధికారిగా వ్యవహరిస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు ఏఎస్పీ యు. విభూ కృష్ణ పెరేడ్ కమాండర్గా, 14వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. మహబూబ్ బాషా సెకండ్ ఇన్ కమాండ్గా,14వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ టి. రాఘవేంద్ర పెరేడ్ అడ్జుటెంట్గా వ్యవహరిస్తున్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏపీఎస్పీ బెటాలియన్లు,కర్ణాటక స్టేట్ పోలీస్, సీఆర్పీఎఫ్, ఎన్సీసీ బాలురు–బాలికలు ,రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, రెడ్ క్రాస్ సొసైటీ, ఏపీ సైనిక్ వెల్ఫేర్ శాఖకు చెందిన కంటింజెంట్లు పాల్గొంటున్నాయి.వేడుకలకు హాజరయ్యే ప్రజలు పోలీస్ అధికారులు సూచించే పార్కింగ్ ప్రాంతాలను వినియోగించి, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని జిల్లా పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎస్పీ సుప్రజ,అదనపు ఎస్పీ లా అండ్ ఆర్డర్ ఏటివి రవికుమార్,అదరపు ఎస్పి అడ్మిన్ రమణమూర్తి,ఎస్బి డీఎస్పీ అలహరి శ్రీనివాస్,ఏ ఆర్ డి ఎస్ పి సుంకరయ్య,పోలీస్ అధికారులు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.




**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, OBULASETTY UMA SRI VANI D/o: SOMAIAH SANKA & W/o: OBULASETTY RAMESH BABU, residing at 18-4-96, Markandeya St, Near BSNL Office, Salipet, Tenali, Guntur Dist, A.P-522201. have changed my minor son's name OBULASETTY SOUMITRII to OBULASETTY SHASHANKK, born on 30-11-2021. (Ro.No.19687)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# 25వ రోజుకు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షలు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్14, ప్రభాతవార్త:** ఏఎన్యులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల బృందం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 25వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష,




ఉపాధ్యక్షులు డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ పి.రవి, కోశాధికారి డా. తౌసిఫ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఎం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సునీత, డాక్టర్ పుణ్యశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ విజయ్కిషోర్ తదితరులు పాల్గొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం 25రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ గతంలో ఆమోదించిన యూజిసి పే స్కేల్ను వెంటనే మాకు వర్తింప చేయాలన్నారు. మా సేవలను ప్రభుత్వ ఉత్వర్వుల ప్రకారం పాలకమండలిలో మా సమస్యలపై చర్చించి తమ సర్వీసులను క్రమబద్ధీకరించి మాకు న్యాయం చేయాలని విన్నవించారు. తమ వేతనాల పెంపుకోసం నియమించిన కమిటీ సిఫార్సులను అమలుచేయాలని విజ్ఞప్తిచేశారు.

# అన్నక్యాంటీన్ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** స్థానిక పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న అన్నక్యాంటీన్ను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్లో అందిస్తున్న



ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్లో భోజనం తయారీ విధానం, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్న క్యాంటీన్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించడమే లక్ష్యంగా ఈ ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే చదలవాడ

**ప్రజావేదికకు18 ఫిర్యాదులు**

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు కై శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు.ప్రజావేదికలో నియోజవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు అర్జీలు సమర్పించారు.శానిటేషన్, సామాజిక పింఛన్లు, డ్రైనేజీ, కుటుంబ కలహాలు తదితర సమస్యలకు సంబంధించి మొత్తం 18 అర్జీలు నమోదయ్యాయి. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన ఓపికగా విని వివరాలను తెలుసుకు న్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కించేలా సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు

# శ్రావణమాస 31వ కోటి కుంకుమార్చనలు ప్రారంభం

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 14,ప్రభాతవార్త :** స్థానిక అరండల్పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ప్రధాన పూజారి మర్రిపాతి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రావణ మాస పూజలు ప్రారంభమైయ్యాయి.తొలుత గోపూజ,విఘ్నేశ్వరారాధాన,శ్రీచక్ర మహామేరుకు విశేష అభిషేకార్చనలు నిర్వహించారు.అనంతరం విశేషంగా పాల్గొన్న సువాసినులతో కోటి కుంకుమార్చన విశేష వేద మంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి తీర్థప్రసాదాలను,అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ శ్రావణ మాస శుక్ర,మంగళవారాలు విశేషార్చనలు నిర్వహిస్తున్నామని,మంగళవారాల్లో లక్ష విరజాజుల పూజ,108కిలోల పసుపు,కుంకుమ,గంధం పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం,కలువపూల పూజ,అభిషేకాలు జరుగుతాయని భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు..




**కెనరా బ్యాంక్ Canara Bank** — ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) శ్రీ వెంకటేశ్వర్లు మరుపూడి, తండ్రి: కృష్ణారావు, చింతలపూడి, పొన్నూరు, గుంటూరు. (ఋణగ్రహీత)
2) శ్రీ లక్ష్మీ మణికంఠ కందుల, తండ్రి: శ్రీనివాసరావు, మూలుకుదురు పోస్ట్, పొన్నూరు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-523315. (హామీదారు)

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, మూలుకుదురు [13274] బ్రాంచ్ నుండి శ్రీ వెంకటేశ్వర్లు మరుపూడి, తండ్రి: కృష్ణారావు వారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ తేది | తేది.31.07.2026 నాటికి బకాయి వడ్డీతో కలిపి | వడ్డీ రేటు |
|---|---|---|---|
| 1934-HOUSING LOAN NEW CONSTRUCTION A/c No.32749340000024 | రూ.5,00,000/- తేది: 26/12/2019 | రూ. 3,30,069.22 వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి | 8.35% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.29.07.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన బకాయి రూ.3,30,069.22/- (అక్షరాల మూడు లక్షల ముప్పై వేల అరవై తొమ్మిది రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, పొన్నూరు సబ్-జిల్లా, చింతలపూడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డి నెం.312/1 నందు విస్తీర్ణం ఎ. 0-26 సెంట్లు, డి నెం. 312/3 నందు విస్తీర్ణం ఎ. 0-14 సెంట్లు మరియు డి నెం.312/4 నందు విస్తీర్ణ ఎ. 0-12 సెంట్లు. ఈ మూడు సర్వే నెంబర్లలోని స్థలాలు ఒకదానికొకటి ఆనుకుని ఉండి, మొత్తం విస్తీర్ణం 460/48 చ॥గ॥లు లేదా ఎ. 0-09 1/2 సెంట్లులోని ఇంటి స్థలం మరియు ఆర్‌సిసి భవనం డోర్ నెం.2-14, అసెస్‌మెంట్ నెం.214 తో కలదు. **హద్దులు: తూర్పు:** దరఖాస్తుదారు మరుపూడి వెంకటేశ్వర్లు నుండి కొడాలి లక్ష్మి గార్లు కొనుగోలు చేసిన స్థలం, **దక్షిణం:** లకారపు కోటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** G.B.C. రోడ్డు, **ఉత్తరం:** దరఖాస్తుదారు మరుపూడి వెంకటేశ్వర్లు గారు వదిలిన 3 గజాల వెడల్పు గల దారి.
**టైటిల్ హోల్డర్ పేరు :** శ్రీ వెంకటేశ్వర్లు మరుపూడి, తండ్రి: కృష్ణారావు

తేది: 05.08.2026, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

15 PLD 6ffff.qxd:15 PLD 6.qxd 01/01/2001 10:45 Page 1



## టీటీడీ ఎస్వీబీసీ విరాళం

### శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి

### రూ.20 లక్షల విరాళం అందించిన డాక్టర్ కోడెల



**సత్తెనపల్లి టౌన్ ఆగస్టు 14ప్రభాతవార్త** :పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలోని ఖీశ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికిఖీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కుటుంబ సభ్యులు రూ. 20 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు.డాక్టర్ కోడెల శివప్రసాద్ ఆశయ సాధనలో భాగంగా ఆయన మనవళ్లు చిరంజీవి కోడెల గౌతమ్ రూ. 10 లక్షలు, చిరంజీవి కోడెల జేయాదిత్య రూ. 10 లక్షల చొప్పున ఈ విరాళాన్ని సమకూర్చారు.ఈవో రవిచంద్రకు డీడీల అందజేతశుక్రవారం తిరుమలలోని టీటీడీ ఈవో కార్యాలయంలో డాక్టర్ కోడెల శివరాంకృష్ణ, టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీ ముద్దాడ రవిచంద్రను కలిసి విరాళానికి సంబంధించిన డిమాండ్ డ్రాఫ్ట్ లను నేరుగా అందజేశారు.ఈవో అభినందనలు:పేదలకు ఉచిత వైద్య సహాయం అందించే పవిత్ర లక్ష్యంతో టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చి విరాళం అందించిన డాక్టర్ కోడెల కుటుంబాన్ని టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర ప్రత్యేకంగా అభినందించారు. శ్రీవారి భక్తులు, దాతలు టీటీడీ చేపడుతున్న ఇలాంటి అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు మరింతగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .

## ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి

### శిఖాశాంసన్



**క్రోసూరు( ఆగస్టు 14 ప్రభాతవార్త )**భారతదేశ స్వాతంత్ర్యమున కు గుర్తుగా ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసే విధంగా ప్రజలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఇంటిపై జండా ఎగరవేసి దేశభక్తిని పెంపొందించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి శిఖా శాంసన్ శుక్రవారం పేర్కొన్నారు. మన జాతీయ పతాకం దేశానికి గర్వకా రణవని , త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుడికి నిరంతర స్ఫూర్తి , ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటిపైజాతీయ జెండాను ఎగు రవేసి , జాతీయ జెండాతో సెల్ఫీ తీసుకొని " హర్ ఘర్తిరంగ "పోంట్ల్ లో అప్లోడ్ చేసి ప్రశంసా పత్రం పొందవచ్చునని శాంసన్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పట్టణ నూతన కమిటీ ఎన్నిక



**సత్తెనపల్లి (ఆగస్టు 14, ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి పట్టణ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు ఎలిశెట్టి వెంకటప్రసాద్, కార్యదర్శి వల్లెం లక్ష్మి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులుగా పొత్తూరి రామకోటయ్య, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులుగా గుర్రం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కలపాల ప్రేమ్కుమార్, కార్యదర్శిగా కల్లూరి నాగబ్రహ్మాచారి, కోశాధికారిగా పి. సత్యనారాయణరాజు ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా కట్టా వెంకటేశ్వర్లు, బ్రహ్మం, మస్తాన్వలి, పెద్దబ్బాయి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్ అభినందించారు.


## వృద్ధురాలిపై దాడి చేసి బంగారు నగలు చోరీ..

### - నిందితుడి అరెస్ట్



**రాజుపాలెం, ఆగస్టు 14 (ప్రభాత వార్త):** రాజుపాలెం మండలం పెదనెమలిపురి గ్రామంలో వృద్ధురాలిపై దాడి చేసి బంగారు నగలు చోరీ చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు రాజుపాలెం పోలీస్ స్టేషన్లో క్రైం నంబర్ 78/2026గా కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం పెదనెమలిపురి గ్రామానికి చెందిన 80 ఏళ్ల వృద్ధురాలు దిగుమర్తి వెంకట రామమ్మ భర్త నరసయ్య (లేట్ ) ఫిర్యాధి కి కొడుకు,భర్త చనిపోవటము వలన ఆమె వృద్ధాప్యంలో ఒంటరిగా పెదనెమలిపురి గ్రామంలో తన ఇంట్లో నివసిస్తోంది. ఈనెల 12న మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమెను భయభ్రాంతులకు గురిచేసి, దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న నాలుగు బంగారు గాజులు, ఒక బంగారు ఉంగరాన్ని అపహరించుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు.ఈ ఘటనపై వెంటనే సత్తెనపల్లి డీఎస్పీ డాక్టర్ ఎం.వి.కె. చైతన్య, సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.కిరణ్ పర్యవేక్షణలో రాజుపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీహెచ్ మణికృష్ణ వారి సిబ్బందితో రెండు టీములుగా ఏర్పడి నిందితుడి సమాచారము కొరకు జాడ కనుగొనగా నిందితుడు ఫిర్యాదు ఉండే ఇంటికి కొద్ది దూరములో ఉన్న రైస్ మిల్లు నందు కూలి పని చేస్తున్నట్లు ఈ నేరం అతనే చేసినట్లు నిర్ధారించి ఈరోజు అనగా 14 8 2026 తేదీన నిందితుడిని రాజుపాలెం మండలం కొండమోడు జంక్షన్ వద్ద మధ్యాహ్నము 12 గంటలకు పట్టుకుని అరెస్టు చేసి అతని వద్ద నుంచి చోరీ చేసిన బంగారపు ఆభరణములను పూర్తిగా రికవరీ చేయడమైనది నిందితుడు రాచకొండ శ్రీనివాసరావు పై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి అతనిపై గట్టిగా నిఘ ఉంచబడును. పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా బంగారు ఆభరణములు కలిగిన ఒంటరి వృద్ధ మహిళలు తగు జాగ్రత్తగా ఉండాలని వారి రక్తబంధువులు తగు రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము బాలికలు వృద్ధ మహిళలపై నేరాలు చేసే వారిపై చట్టపరమైన కఠినచర్యలు ఉంటాయని తెలియజేశారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరణ



**రాజుపాలెం, ఆగస్టు 14 (ప్రభాత వార్త):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కార్యాలయాన్ని ముస్తాబు చేశారు.రేపు నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసరావు ప్రజలకు, అధికారులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. వేడుకల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం

### - మొక్కల నాటే కార్యక్రమం



**విజయపురిసౌత్ , ఆగస్టు 14,ప్రభాతవార్త**:విజయపురిసౌత్:నాగార్జునసాగర్లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షి యల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.యస్.యస్.మరియు ఎన్.సి.సి. విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు.అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతబట్టి, దేశ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె. యల్.కృపారావు,వాలినాథ్,రామకృష్ణ ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా త్రివర్ణ పతాక ర్యాలీ,వృక్షారోపణ

**సత్తెనపల్లిటౌన్ఆగస్టు14ప్రభాతవార్త:** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి ప్రాంగణంలో గురువారం దేశభక్తి, పర్యావరణ స్పృహ ప్రతిబింబించేలా పలు కార్యక్రమాలు విలక్షణంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్, ఐఏఎస్ అధికారి డా. కృతికా శుక్లా ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ఆమెకు హృదయపూర్వక స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు.

దేశ భక్తి ఉప్పొంగిన త్రివర్ణ పతాక ర్యాలీకార్యక్రమం భవ్యమైన త్రివర్ణ పతాక ర్యాలీతో ప్రారంభమైంది. కలెక్టర్ డా. కృతికా శుక్లా విద్యార్థులతో కలిసి స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు చేతబూని విద్యార్థులు చేసిన నినాదాలతో ప్రాంగణమంతా దేశప్రేమ ఉప్పొంగింది. విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, సమగ్రత మరియు కర్తవ్యబోధను పెంపొందించడానికి ఈ ర్యాలీ దోహదపడింది. హరిత విద్యాలయం వైపు అడుగులుర్యాలీ అనంతరం ప్రాంగణంలో విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ డా. కృతికా శుక్లా స్వయంగా మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం నాటిన ప్రతి మొక్కను ఇంట్లోని కుటుంబ సభ్యుడిలా సంరక్షించాలి. నేడు నాటే చిన్న మొక్క రాబోయే





తరాలకు స్వచ్ఛమైన గాలిని, నీడను, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తుందిఅని పిలుపునిచ్చారు. ప్రతిభావంతులకు సర్టిఫికెట్ల ప్రదానంవివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు. కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాలు, పర్యావరణ పరిరక్షణ, నాయకత్వ లక్షణాలలో విద్యార్థులు ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.కలెక్టర్ ప్రశంసలు:కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లిలో విద్యా వాతావరణం, క్రమశిక్షణ, పరిపాలనా సమర్థత ప్రశంసనీయం. విద్యతో పాటు సంస్కారం, పర్యావరణ స్పృహను పెంపొందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీ జగదీశ్ కుమార్ గుప్తా మరియు ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయం. ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, కలెక్టర్ విద్యాలయానికి వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలతో పాటు బాధ్యతాయుతమైన, దేశభక్తి కలిగిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు.దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల ప్రోత్సాహాల కలయికగా సాగిన కార్యక్రమం కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి చరిత్రలో ఒక స్మరణీయ అధ్యాయంగా నిలిచింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

### ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (ఆగస్టు 14, ప్రభాతవార్త):** గుంటూరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు.ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గృహాలు, పింఛన్లు, వైద్యం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.సమస్యల తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కన్నా అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## వెల్దుర్తి కేజీబీవీలో ఎమ్మెల్యే జూలకంటి ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి ఆగస్టు 14 (ప్రభాత వార్త):**మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం శుక్రవారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలోకి వచ్చిన ఆయన, విద్యార్థినులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజనశాలలోని నాణ్యత, తాగునీటి వ్యవస్థతో పాటు పరిసరాల పరిశుభ్రతను నేరుగా పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులతో ముఖాముఖిగా మాట్లాడి బోధనాపరమైన అంశాలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల కొరత సమస్యను తన దృష్టికి తీసుకురాగా, ఉపాధ్యాయుల కొరతను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల నిర్మాణాల పరిశీలన**

అనంతరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే సందర్శించారు. నిర్మాణ వేగం, కల్పిస్తున్న మౌలిక వసతులు మరియు నాణ్యతా ప్రమాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులను వేగవంతం చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు యువ నాయకుడు జూలకంటి అక్కిరెడ్డి, కూటమి పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

### - ప్రతిరోజూ పౌరాణిక నాటక ప్రదర్శనలు

### - భక్తులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

**రాజుపాలెం, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను ఆగస్టు 15వ తేదీ శనివారం నుంచి 19వ తేదీ బుధవారం వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఫౌండర్, ఆలయ చైర్మన్ పొత్తూరి వేంకట రమణ సుబ్బారావు తెలిపారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రతిరోజూ పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.19వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహా సహస్రావధాని, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మహత్యం ప్రవచనం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పొత్తూరి వేంకట రమ సుబ్బారావు తెలియజేసినారు.

## ఓటర్ల జాబితాలో సవరణలపై సవరణలు చేసుకునేందుకు హాజరైన ఓటర్లు

### - ఓటర్ల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మార్వో

### - మద్యాహ్నం నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు కొనసాగుతున్న పక్రియ





**మాచర్ల, ఆగస్టు14 వార్త :** విజయపురిసౌత్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియపై మాచర్ల మం డలం విజయపురిసౌత్లో ఎమ్మార్వో కిరణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించారు. సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు జాబితాలో పలు సవరణలు చేసుకునేందుకు సచివాలయ్యా లో ఆయన పలువురు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు జాబితాలో సవరణలు చేసుకునేందుకు వారి వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు తక్షణమే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. స్థానిక సచివాలయంలో అధికారులందరూ ఓటర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆయన సూచించారు. ఓటర్లందరూ సకాలంలో సర్ ప్రక్రియకు సంబంధించిన సవరణలు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సాతులూరి మరియదాసు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నంబూరు, యడ్లూరి



**పెదకూరపాడు ( ఆగస్టు 14 ప్రభాతవార్త )**మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆధ్వర్యంలో లింగంగుంట్ల వైసీపీ నేత యడ్లూరి నాగమల్లి మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల వారీగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేస్తున్నారని జగన్ కు వివరించారు. రానున్న పంచాయతీల్లో అధిక శాతం వైసీపీ కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని వారు జోష్యం చెప్పారు. రానున్న రోజుల్లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని నాగమల్లేశ్వరరావు అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు

## కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లికి మరో ఘనత

### కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ర్యాలీ, వృక్షారోపణ

### ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**సత్తెనపల్లి (ఆగస్టు 14, ప్రభాతవార్త):** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లిలో శుక్రవారం త్రివర్ణ పతాక ర్యాలీ, విస్తృత వృక్షారోపణ కార్యక్రమం, ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీశ్కుమార్ గుప్తా కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు.దేశభక్తి భావాన్ని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన త్రివర్ణ పతాక ర్యాలీలో కలెక్టర్ డా. కృతికా శుక్లా స్వయంగా పాల్గొన్నారు. జాతీయ పతాకాలను చేతబట్టి విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన ర్యాలీ విద్యాలయ ప్రాంగణంలో దేశభక్తి, జాతీయ ఐక్యత, కర్తవ్యబోధను చాటింది.అనంతరం విద్యాలయ ప్రాంగణంలో విస్తృతంగా వృక్షారోపణ కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ స్వయంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. నాటిన ప్రతి మొక్కను కుటుంబ సభ్యుల మాదిరిగా సంరక్షించాలని సూచించారు. పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు.

**ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు**

విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ డా. కృతికా శుక్లా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యాలయ నిర్వహణ, క్రమశిక్షణ, విద్యా వాతా వరణం, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ జగదీశ్కుమార్ గుప్తా నాయకత్వంలో విద్యాలయం సాధిస్తున్న ప్రగతిని అభినందించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధితో పాటు దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడంలో విద్యాలయం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ జగదీశ్కుమార్ గుప్తా మాట్లాడుతూ కలెక్టర్ విద్యాలయానికి విచ్చేసి విద్యార్థులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనడం తమకు ఎంతో ప్రేరణనిచ్చిందన్నారు. విద్యార్థులు ర్యాలీ, వృక్షారోపణ కార్యక్రమాల్లో చూపిన ఉత్సాహం, క్రమశిక్షణ అభినందనీయమన్నారు.పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లి లక్ష్యం ఉత్తమ విద్యా ఫలితాలతో పాటు బాధ్యతగల, సంస్కారవంతమైన, పర్యావరణంపై అవగాహన కలిగిన, దేశభక్తితో కూడిన పౌరులను తీర్చిదిద్దడమేనని ప్రిన్సిపాల్ తెలిపారు. కలెక్టర్ డా. కృతికా శుక్లా సాన్నిధ్యం, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతమైంది.

## సత్తెనపల్లిలో నచ్చని వారి ఓట్లు తొలగించేందుకు కుట్ర

### - ఎన్యూమరేషన్ ఫారమ్లను కావాలనే తప్పుగా మ్యాపింగ్ చేస్తున్నారు

### - నాది, నా కుటుంబానికి చెందిన 8 ఓట్లు తొలగించేందుకు కుట్ర:

### - జొన్నలగడ్డ విజయ్కుమార్



**సత్తెనపల్లి (ఆగస్టు 14, ప్రభాతవార్త):** సత్తెనపల్లిలో నచ్చని వారి ఓట్లను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్కుమార్ ఆరోపించారు. ఎన్యూమరేషన్ ఫారమ్లను కావాలనే తప్పుగా మ్యాపింగ్ చేస్తూ ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. శుక్రవారం సాయంత్రం సత్తెనపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.1999 నుంచి 2024 వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో తాను ఓటు హక్కును వినియోగించుకున్నానని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని విజయ్కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఎస్ఐఆర్లో తన తల్లిదండ్రులకు, తనకు మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాలు ఉందనే కారణంతో సరైన ఆధారాలతో హాజరు కావాలని తనకు నోటీసు పంపారని చెప్పారు.2024 ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో తన వివరాలు, ఆధారాలు సక్రమంగా ఉన్నాయని, అప్పట్లో లేని వయస్సు వ్యత్యాసం సమస్య ఇప్పుడు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇది సాంకేతిక పొరపాటు కాదని, ప్రతిపక్ష నాయకులు, శ్రేణుల ఓట్లను తొలగించేందుకు పక్కా ప్రణాళికతో చేస్తున్న రాజకీయ కుట్రగా తాను భావిస్తున్నానని ఆరోపించారు.తనకు, తన కుటుంబానికి చెందిన మొత్తం ఎనిమిది ఓట్లను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని విజయ్కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, స్థానిక అధికారులు ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యతలో ఉన్నారని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, నియోజకవర్గంలోని సాధారణ ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్ల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని అన్నారు. తన విషయంలో జరిగిన మ్యాపింగ్ నోటీసు అంశాన్ని సంబంధిత ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించి న్యాయం చేయాలని జొన్నలగడ్డ విజయ్కుమార్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం

**రాజుపాలెం, ఆగస్టు 14 (ప్రభాత వార్త):**

రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం, సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు, యోగా శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయుష్ శాఖ డైరెక్టర్ శ్రీ రోణంకి గోపాలకృష్ణ, ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ ఎం. శేఖర్ రాజు ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీజన్ మారుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు, విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. ఆహార పదార్థాలను వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలని, రోడ్లపై లభించే తినుబండారాలు, శీతల పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, లేకుంటే దోమలు వృద్ధి చెంది ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా తదితర వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం కోట నెమలిపురిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఉచిత ఆయుర్వేద వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందించే ఈ సేవలను మండలంలోని గ్రామాల ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్. మస్తానమ్మ, మండల బీజేపీ అధ్యక్షుడు బబ్బూరి సంజీవరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రామకృష్ణ, ఆదిలక్ష్మి, రూత్ ఎలిజబెత్, ఏఎన్ఎం లక్ష్మీ తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు మాధవి, ధనలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

15 PLD 7ffff.qxd:15 PLD 7.qxd 01/01/2001 10:58 Page 1




## భారీ జాతీయ జెండాతో శివాని విద్యార్థుల ర్యాలీ



**గురజాల, ఆగస్టు 14 ప్రభాతవార్త :** పట్టణంలోని శివాని విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం 1500 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ జరిపారు. పట్టణ సీఐ మురళి, ఎంఈవో ఆకుల సత్యనారాయణలు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. స్కూల్ వద్ద నుంచి బ్రహ్మనాయుడు విగ్రహం, శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి గుడి, గాంధీ బొమ్మ సెంటర్, స్టేట్ బ్యాంకు మీదుగా ర్యాలీ సాగింది. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాని స్కూల్ డైరెక్టర్ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## శ్రావణమాస పూజలు



**గురజాల, ఆగస్టు 14 ప్రభాతవార్త :** శ్రావణమాస మొదటి శుక్రవారంను పట్టణ, మండల ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయాచోట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి కుంకుమపూజలు జరిపారు. అలాగే లలితా సహస్రనామ పారాయణం చేశారు. అలాగే శ్రీపాత పాటేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ కమిటి చైర్మన్ చీతిరాల సుబ్బారావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో కృష్ణ తేజ సహకారం మరువలేనిది : ప్రత్తిపాటి

**పలు శాఖల నుంచి నిధుల మంజూరుకు కృష్ణతేజ తనవంతు కృషి చేస్తున్నారు...**



చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్తనియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ సహకారం మరువలేనిదని, చిలకలూరిపేట అభివృద్ధి కోసం వివిధ శాఖల నుంచి నిధుల మంజూరులో ఆయన తనవంతు కృషి చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన పట్టణంలోని ఆర్.వీ.ఎస్, సీ.వీ.ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులతో కలిసి అదనపు తరగతి గదుల నిర్మాణం, క్రీడా మైదానాల ఏర్పాటు పనులను పరిశీలించిన ప్రత్తిపాటి.. విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన.. మౌలికవసతుల కల్పనపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నంతరం .మెరుగైన విద్యాబోధనతో పాటు.. విద్యార్థినీవిద్యార్థులకు అవసరమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ సహకారం, ఐఏఎస్ కృష్ణతేజ చొరవతో పాఠశాల పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మొత్తం రూ.3.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రధానంగా అదనపు తరగతి గదులు, విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, క్రీడా మైదానాలు, క్రీడా పరికరాలు సమకూరుస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. పనుల నాణ్యత బాగుందని, సకాలంలో పనులన్నీ పూర్తయితే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉండవన్నారు

**కృష్ణతేజ సహకారం వల్లే.**

.చిలకలూరిపేట అభివృద్ధికి ఐఏఎస్ అధికారి కృష్ణతేజ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఆర్.వీ.ఎస్, సీ.వీ.ఎస్ పాఠశాల అభివృద్ధికోసం ఆయన పలు మార్గాల్లో నిధులు సమకూర్చారని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికోసం తనవంతు కృషి చేస్తున్న కృష్ణతేజకు ప్రజల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్స్ కేటాయింపులో భాగంగా యూనియన్ బ్యాంక్ వారి నుంచి రూ.2.50 కోట్లు, రాజ్యసభ సభ్యుల అభివృద్ధి నిధుల నుంచి రూ.50వేలు, శాప్ విభాగం నుంచి రూ.25 లక్షలు మంజూరు చేయించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఆర్.వీ.ఎస్, సీ.వీ.ఎస్ పాఠశాలకు మంచి చరిత్ర ఉందని, పాఠశాల నుంచి భవిష్యత్ లో ఉత్తమ విద్యార్థులు సమాజంలోకి రావాలని ప్రత్తిపాటి ఆకాంక్షి ంచారు.అభివృద్ధి పనుల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట పాఠశాల కమిటీ సభ్యులు మైలవరపు శివానందం, తేళ్ల సుబ్బారావు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, మద్దిబోయిన శివ, పిల్లి కోటేశ్వరరావు, ఎస్.ఎస్. సుభాని, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి పాలన నుంచి విముక్తి... చిలకలూరిపేటకు నిజమైన స్వాతంత్రం“


**చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త:**“అభివృద్ధికి అరాచకానికి ఉన్న వ్యత్యాసం ఏమిటో చిలకలూరిపేట ప్రజలకు తెలిసినంతగా బహుశా మరెవరికీ తెలియదేమో“రేపు దేశమంతా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ... మన చిలకలూరిపేట ప్రజలు ఒక్కసారి గతాన్ని, వర్తమానాన్ని గుర్తు చేసుకోవాల్సిన సమయం ఇది2019 - 2024: చిలకలూరిపేట చరిత్రలో ఒక పీడకగత ఐదేళ్ల మాజీ మంత్రి విడదల రజని పాలనలో



నియోజకవర్గం చూసింది అభివృద్ధి కాదు... కేవలం అవినీతి, దౌర్జన్యాలు, అరాచకాలు మాత్రమే సరైన నాయకుడిని ఎన్నుకోకపోతే ఒక ప్రాంతం ఎంతటి తీవ్ర దుష్పరిణామాలను ఎదుర్కొంటుందో పేట ప్రజలు స్వయంగా అనుభవించారుగడచిన అయిదేళ్ల నియోజకవర్గం మొత్తం భయం గుప్పిట్లో, అరాచకం రాజ్యమేలింది చీకటి రోజుల్లో మగ్గిపోయింది2024 ఎన్నికలు చిలకలూరిపేటకు లభించిన “రెండో స్వాతంత్రం“2024లో ప్రజా తీర్పుతో ఆ అరాచక పాలన అంతమైంది ప్రజలంతా ఏకమై సాధించుకున్న స్వేచ్ఛ ఇదిఅభివృద్ధి అంటే ఇది... విజన్ అంటే “ప్రత్తిపాటిఖి“ ఒక స్పష్టమైన లక్ష్యంతో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించే దార్శనికుడు మన ప్రత్తిపాటి పుల్లారావు గారు2014 - 2019...నాడు ప్రత్తిపాటి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ (గిదిశి) హయాంలో చిలకలూరిపేటకు ఏకంగా ..4,000+ కోట్ల అభివృద్ధి పనులు2024 - 2026...తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండు సంవత్సరాలవ్యవధిలోనే ..1,350 కోట్ల అభివృద్ధి పనులతో నియోజకవర్గ రూపురేఖలు మార్చిన ఘనత ప్రత్తిపాటిదేమాటల ప్రభుత్వం వేరు... చేతల నాయకుడు వేరు నిజమైన ప్రజా నాయకుడి చేతుల్లో నియోజకవర్గం ఉంటే ప్రగతి పరుగులు పెడుతుందని నిరూపించిన ఘనత మన ప్రత్తిపాటిది 2024 ఎన్నికల్లో అరాచకంపై విజయం సాధించి, తిరిగి స్వేచ్ఛను, అభివృద్ధిని సాధించుకున్న చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుగడచిన ఆయుదేళ్ల మాజీ మంత్రి అరాచకం చూస్తే వెన్నులో వణుకు, చిలకలూరిపేట అభివృద్ధి పై స్పష్టమైన విజన్ తో ముంకెళ్తున్న ప్రత్తిపాటి నాయకత్వంలో భవిష్యత్తుపై ఆశలు.

## ఓటు వివరాలకు సంబంధించిన పత్రాలను అందించిన మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా

**చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త:**స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (శీ।శి) ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా˜నో లింకేజీ ఉన్న ఓటర్లకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, ఓటర్లు తమ ధ్రువపత్రాలను సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లను అందుబాటులోకి తెచ్చారు.నోటీసులపై స్పందించి పత్రాలు అందజేసిన మార్కెట్ యార్డు చైర్మన్ఈ ప్రక్రియలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా (టీడీపీ నాయకులు) ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించారు. తన ఓటు వివరాలకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత ఏఈఆర్వో (తినిళివీ) మొహిద్దీన్‌కు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా షేక్ కరిముల్లా మాట్లాడుతూ “ఓటర్లందరూ తమ ఓటు వివరాలను ఒకసారి సరిచూసుకోవాలి. ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా



అవసరమైన పత్రాలను నిర్ణీత సమయంలో సమర్పించి, ఓటరు జాబితాలో తమ పేర్లు సక్రమంగా నమోదయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు,టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవిక్లస్టర్ ఇన్‌చార్జి మద్దిబోయిన శివ,అజారుద్దీన్, కరిముల్లా, మజారుద్దీన్, దరియవలి, బడేమియా, కే. శ్రీనివాసరావు, శంకర్, అంజాద్ , పలువురు బి ఎల్ ఏ లు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్లలో స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ

**నాదెండ్ల,ఆగస్టు 14, ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి గురువారం ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన ఈ ర్యాలీలో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. రాణి, మండల ప్రత్యేక అధికారి కె. అమల కుమారి, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరావు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ప్రాధాన్యతను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు.



## వైసీపీది మోసకారీ సంక్షేమం..కూటమి ప్రభుత్వానిది నిజమైన ప్రజా సంక్షేమం ప్రత్తిపాటి

### బొప్పూడి, రాజాపేట, గోపాలంవారిపాలెం గ్రామాల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వంలా, ప్రజా సంక్షేమం అమల్లో కూటమిప్రభుత్వం ప్రజల్ని మోసగించడం లేదని, గత పాలకులు మోసకారీ సంక్షేమం అమలుచేస్తే.. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్6 పథకాలతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని వినూత్న సంక్షేమ పథకాల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు అందిస్తున్నారన్నారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేట మండలం బొప్పూడి, రాజాపేట, గోపాలంవారిపాలెంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పలువురి ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. స్థానికులతో మాట్లాడి, రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాల్ని వారికి వివరించారు. అనంతరం మూడు గ్రామాల్లో గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**20,25 మధ్య బొప్పూడికి రానున్న గవర్నర్...**

ఈ నెల 20-25 మధ్య బొప్పూడి గ్రామపర్యటనకు రావాలని రాష్ట్ర గవర్నర్ ను ఆహ్వానించామని, ఆయన పర్యటన త్వరలోనే ఖరారు అవుతుందని, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని ప్రత్తిపాటి తెలిపారు. బొప్పూడి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు సమకూర్చిన టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు కూడా గవర్నర్ కార్యక్రమానికి హాజరవుతారని ప్రత్తిపాటి చెప్పారు.

**ఆదాయం లేకున్నా.. కేంద్ర సహకారంతో అన్నివర్గాలకు మేలు..**

గత పాలకులు రాష్ట్రానికి లక్షలకోట్ల అప్పులు... ప్రజలకు విధ్వంస పాలనను కానుకగా అందించి, చేతులు దులుపుకొని వెళ్లిపోయారని, తన అనుభవం, సమర్థత, ముందుచూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు తక్కువ సమయంలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ లా మోసకారీ సంక్షేమం అమలు చేయకుండా, నిజమైన .. నిఖార్సైన సంక్షేమాన్ని చంద్రబాబు ప్రజలకు అందిస్తున్నారన్నారు. జగన్ చేసిన అప్పులకు వడ్డీలు కూడా కట్టలేని స్థితిలో రాష్ట్రం ఉందన్న ప్రత్తిపి... ఆదాయం తక్కువున్నా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నివర్గాలకు మేలు చేస్తూ, సంక్షేమ పథకాల్ని క్రమం తప్పకుండా అందిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. రూ.4 వేల నుంచి రూ.15వేల వరకు సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. స్త్రీశక్తి, దీపం2, అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం పథకాలతో ఆడబిడ్డలకు ఎనలేని మేలు కలుగుతోందన్నారు. త్వరలోనే ఇళ్లు, ఇళ్లస్థలాలు లేని వారికి ప్రభుత్వం ఉచితంగా ఇంటిస్థలాలు మంజూరు చేస్తుందన్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో ప్రభుత్వం కొత్త సామాజిక పింఛన్లు మంజూరు చేస్తుందన్నారు.

**ఆదాయం పెరిగితేనే.. మెరుగైన సంక్షేమం.. యువతకు ఉద్యోగాలు..**

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సాధించిన రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు కార్యరూపం దాలిస్తే, రాష్ట్రానికి రూ.7 నుంచి రూ.8 లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వస్తుందని ప్రత్తిపాటి



చెప్పారు. ఆ విధంగా రాష్ట్ర ఆదాయం పెరిగితే.. ప్రజలకు మరిన్ని పథకాలు, యువతకు మంచి ఉద్యోగాలు సమకూరుతాయని ప్రత్తిపాటి తెలిపారు. 15 ఏళ్ల పాటు కూటమిప్రభుత్వమే అధికారంలో ఉండాలని, అప్పుడే ప్రజలకు అందే సంక్షేమంలో ఎలాంటి లోటు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు, అంబటి సొంబాబు, పూసల హరిబాబు, గుంటూ కోటేశ్వరరావు, ఇబ్రహీం, గోపాలం సాగర్ బాబు, గోపాలం శ్రీనివాసరావు, చిన్నం రవి, కొత్తపల్లి వాసు, మద్దాలి వెంకట ప్రసాద్, హరిప్రసాద్, ఉప్పలపాటి సాంబశివరావు, తాళ్లూరి సాంబశివరావు, చిగురుపాటి రాజా, జకోబో రాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మానవహారం



**చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త:**ఇంజనీరింగ్ పూర్తి చేసిన షేక్ హాసీనా అని చిలుకలూరిపేటకు చెందిన యువతిని బాల సైదులు అనే వ్యక్తి కత్తితో పొడిచి హత్య చేసి పెట్రోలుతో తగలబెట్టిన సంఘటనకు నిరసనగా ఈరోజు శుక్రవారం కళామందిర్ సెంటర్లోని మర్కస్ మసీదు నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మానవహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది లోక్సత్తా కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న ఆడపిల్లలపై దాడులు ఆగలేదని ఇదే నెలలో రాజమండ్రిలో వైద్య విద్యార్థిని పై యాక్సిడెంట్ చేసి చంపారని అలాగే హాసీనాను చంపి తగలబెట్టారని ఇటువంటి హంతకులను కఠినంగా శిక్షి ంచాలని కఠినాతిమైన శిక్షలు పడినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని ప్రభుత్వం హాసీనా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆడపిల్ల జోలికి వస్తే అదే ఆఖరి రోజు అని ముఖ్యమంత్రి గారు అన్నారని అలాంటప్పుడు హాసీనాన్ని చంపిన బాల సైదుని కఠినాతి కఠినంగా శిక్షి ంచాలని హాసీనా కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు హాసీనా కుటుంబానికి న్యాయం జరగాలని హంతకున్ని ఉరితీయాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిపి ఐ సుభాని అధ్యాపకులు షేక్ అబ్దుల్ జబ్బార్ హిదాయతుల్లా యూసఫ్ నాసర్వలి ప్రముఖ న్యాయవాది జిలాని అనేకమంది పాల్గొన్నారు.

## విన్సెంట్ పాల్ కు భారత రత్న లెగసీ అవార్డు

**చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త:**పట్టణానికిచెందిన ప్రముఖ సంఘ సేవకులు డా. చుక్క విన్సెంట్ పాల్ కు భారత రత్న లెగసీ అవార్డు లభించింది. సమాజ సేవ విస్తృతంగా చేసేవారికి ఇచ్చే ఈ అవార్డును ఆయన శుక్రవారం ఒంగోలు లో జరిగిన ఓ కార్యక్రమంలో స్వీకరించారు. ఇండియన్ రెడ్ క్రాస్, వైయంసియే, లయన్స్, రైజ్ వంటి పలు ఇంటర్నేషనల్ సంస్థల ద్వార డా.పాల్ అనేక స్వంచద సేవల ం నిర్వహించినందుకు ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. దేశంలో అత్యున్నత ప్రమాణాలు కలిగిన జీవరన్ ఫౌండేషన్ ఇచ్చే ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు ను



విన్సెంట్ పాల్ స్వీకరించటం పట్ల పలువురు స్థానికులు ఆయనను అభినందించారు. రోటరీ అధ్యక్షులు లంక ఆదినారాయణ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఏవీ శివయ్య, మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు, డా.పీవీ సుబ్బారావు, బొంత అజయ్ బాబు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, అలవాల ఫ్యానికుమార్, దార్ల బుజ్జిబాబు, ఫెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఆయనను అభినందించిన వారిలో ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది : ప్రత్తిపాటి..

**చిలకలూరిపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త:** పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ఎప్పటికప్పుడు ప్రజల నుంచి వచ్చే వినతులపై అధికారులతో సమీక్షి స్తూ, సకాలంలో వాటిని పరిష్కరిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని పరిశీలించిన ప్రత్తిపాటి... ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడి.. సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం అర్జీదారులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.ప్రత్యేక డాష్ బోర్డ్ ద్వారా సకాలంలో సమస్యల



పరిష్కారం..తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ లు, వీధిలైట్లు, పారిశుధ్యం వంటి రోజువారీ సమస్యల పరిష్కారంలో మున్సిపల్ సిబ్బంది చురుగ్గా పనిచేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు రాకముందే పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, సమస్యల్ని గుర్తించి పరిష్కరించాలని ప్రత్తిపాటి సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ తయారు చేసిందని, ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా శాఖల ప్రధానాధికారులు ఎప్పటికప్పుడు ప్రజల వినతుల పరిష్కారంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తుంటారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరిముల్లా, సి.వి.ఏపీ యూనిట్ సయ్యద్ మహమ్మద్ అలీ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం తొలి శుక్రవారం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రత్యేక అలంకరణ

**సత్తెనపల్లి (ఆగస్టు 14, ప్రభాతవార్త):**

శ్రావణమాసం సందర్భంగా తొలి శుక్రవారం సత్తెనపల్లి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు



## నూజెండ్లలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ

**నూజెండ్ల, ఆగస్ట్14,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజండ్ల గ్రామంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయ ˜ులు హాజరై ర్యాలీ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి వీధుల్లో తిరంగా ర్యాలీలో పాల్గొని అనంతరం ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ప్రతీ ఒక రిలో దేశభక్తి పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమ న్నారు. ఎందరో దేశభక్తుల త్యాగంతో మనం స్వాతంత్రం పొందామన్నారు. విద్యార్థులు అదే స్ఫూరి తో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి పౌరుడు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని చెప్పారు. వికసిత్ భారత్,స్వర్ణఆంధ్ర కొరకు తమ వంతు కృషి చేయాలని చెప్పారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేరూరుపాడు గ్రామస్తులు తెదేపాలో చేరిక

**బొల్లాపల్లి, ఆగస్ట్14,ప్రభాతవార్త:** మండలంలోని పేరూరుపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి వైసిపికి చెందిన సుమారు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీ.వీ ఆంజనేయులు పార్టీలో నూతనంగా చేరిన వారికి తెదేపా కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జీవీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించి అండగా ఉండటం జరుగుతుందని భరోసా ఇచ్చారు. చేరిన ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంపై వైకాపా అసత్య ప్రచారాలు మానుకోవాలి

**చీఫ్‌విప్ జీ.వీ దమ్ముంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి**

**వైకాపా హయాంలో గ్రూప్ 1 నియామకాల్లో భారీ అవినీతి,అక్రమాలు**

**నూజెండ్ల, ఆగస్ట్14,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ చేపడుతున్న ప్రజా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు,మెగా డీఎస్సీపై గొడ్డలిపార్టీ వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం నూజెండ్లలో జరిగిన ప్రజా దర్బార్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ అంటూ ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలు పీకేసి నిరుద్యోగ యువతను దగా చేశాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు నేతృత్వంలో మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఓర్వలేని వైసిపి మెగా డీఎస్సీ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ విషం చిమ్మటం దుర్మార్గమన్నారు. నాడు గ్రూపు1 నియామకల్లో జగన్మోహన్ రెడ్డి భారీ అవినీతి అక్రమాలు,అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. అబద్ధాలు,అసత్యాలు,కుట్రలు, కుయుక్తులకు ఏదైనా ఒక అవార్డు ఉంటే వైసిపి నేతలకు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. ఎంతో పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీ పై చర్చించేందుకు దమ్ముంటే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని చీఫ్‌విప్ జీవి సవాల్ విసిరారు. ప్రతినెలా జీతాలు తీసుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. మాజీ సీఎం జగన్,వైసిపి ఎమ్మెల్యేలు నాయకులు చౌకబారు విమర్శలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని జీ.వీ హితవు పలికారు. సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం : చీఫ్‌విప్ జీ.వీ

**నూజెండ్ల, ఆగస్ట్14,ప్రభాతవార్త:**

మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వ హించారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుంచి సమస్యలతో కూడిన వినతిపత్రాలను జీ.వీ స్వీకరించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## బిఎస్ఎన్ఎల్ మెగా మేళా

**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని నెహ్రూ విగ్రహం సెంటర్‌లో శుక్రవారం బిఎస్ఎన్ఎల్ మెగా మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె బిఎస్ఎన్ఎల్ జెటివో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం రూపాయికి మాత్రమే బిఎస్ఎన్ఎల్ సిమ్ ఇస్తున్నట్లు చెప్పారు. నూతనంగా ఫైబర్ నెట్ సర్వీసు పొందే వినియోగదారులకు 3 నెలల వరకు బిల్లులో రూ.100 మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు. 6 నెలలు లేదా 12 నెలల బిల్లు ముందుగా చెల్లించే వారికి ఉచిత మోడెమ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి గౌస్, జీ నెట్‌వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో రేపల్లె నియోజకవర్గం ఆదర్శవంతం : మంత్రి అనగాని



**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కూటమి పాలనలో అభివృద్ధి పరంగా రేపల్లె నియోజకవర్గం ఆదర్శవంతంగా నిలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల సారధ్యంలో ప్రజల సంక్షేమం నెరవేరుతున్నదని పేర్కొన్నారు. రేపల్లె నియోజకవర్గంలో రూ.2 వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు నిర్వహించామని ఆయన వివరించారు. నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని 'అనేనేను' హ్యాష్‌ట్యాగ్ ద్వారా అమూల్యమైన సలహాలు, సూచనలివ్వాలని ఆయన కోరారు. ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు.

## బాపట్లలో ఘనంగా హార్ ఘర్ తిరంగా ర్యాలీ

బాపట్ల, ఆగస్టు14, ప్రభాతవార్త. ప్రతినిధి:



దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్లలో హార్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీ దేశభక్తి నినాదాలతో హోరెత్తింది. బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల (బీఈసీ)కు చేరుకుంది. అనంతరం అక్కడి నుంచి శ్రీ క్షీర భావనారాయణ స్వామివారి ఆలయం వరకు సాగి ముగిసింది. ర్యాలీలో యువత, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలోఅగ్రగామిగా ఎదుగుతోందన్నారు. కార్యక్రమంలో బాపుడా చైర్మన్, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర బాబు, బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్ కాపూరి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు చర్యలు

**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని అంకమ్మచెట్టు-పెనుమూడి రోడ్‌లో శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంపకం వలన ప్రయోజనం లభిస్తుందని రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి చెప్పారు. స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె మున్సిపాలిటీలో పచ్చదనం పెంపొందించడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, పర్యావరణాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కర్ర సాంబశివరావు, తేదేపా బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం మురహరి, రేపల్లె నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు వంతాని సాయికుమార్, రేపల్లె నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కొలసాని రాము, రేపల్లె పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దేవగిరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



**రేపల్లె ఐసిడిఎస్ ఆధ్వర్యంలో..**

పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో మామిడి, నిమ్మ మొక్కలను సిడిపివో ఎం.సుచిత్ర నాటారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు హిమబిందు, రాధిక, జ్యోతిలక్ష్మి, కార్యాలయ సిబ్బంది మణిశంకర్, సుమన్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేయాలి : కలెక్టర్

**బాపట్ల, ఆగస్టు14, ప్రభాతవార్త. ప్రతినిధి:** స్వాతంత్ర్య వేడుకలు జరగనున్న పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పోలీస్ కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించే ప్రాంగణాన్ని త్రివర్ణ పతాకాలతో నింపాలన్నారు. ఇక్కడ జరిగే వేడుకలు బాపట్ల జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉండాలన్నారు. సిద్ధం చేస్తున్న ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. వేదిక, కవాతు నిర్వహించే ప్రాంతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే ప్రాంగణం, అతిథులు, ప్రజలు కూర్చోవడానికి వీలుగా సీట్లు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలు అత్యంత నిక్కచ్చిగా సమయపాలనతో నిర్వహించాలన్నారు. స్టాల్స్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, బాపట్ల ఆర్డీవో హారికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఐలవరంలో హార్ ఘర్ తిరంగా వేడుకలు

**భట్టి ప్రోలు(రేపల్లె), ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హార్ ఘర్ తిరంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్‌సిసి విద్యార్థులు రూపొందించిన 60 అడుగుల జాతీయ పతాకాన్ని భట్టి ప్రోలు మండల విద్యాశాఖ అధికారి ఎన్.దేవరాజు ఆవిష్కరించారు. జాతీయత భావాన్ని స్నేహ భావాన్ని విద్యార్థులు విస్మరించరాదని దేశభక్తిని కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మండల పరిషత్ సభ్యుడు ఎం.శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ ఎ.ఏడుకొండలు, ప్రధానోపాధ్యాయుడు ఎం.మోహన్‌రావు, ఎన్‌సిసి అధికారి కె.దాదిమ్మ, సిహెచ్ తాండవకృష్ణ, పి.బాబు, ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పోలీస్ కవాతును మరింత అత్యుత్తమంగా నిర్వహించాలి

### -వేడుకలను తిలకించేందుకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి

బాపట్ల, ఆగస్టు14, ప్రభాతవార్త. ప్రతినిధి:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నిర్వహించే పోలీస్ కవాతును అత్యంత సుందరంగా, శోభాయమానంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ కవాతు రిహార్సల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై కవాతు



రిహార్సల్‌ను పరిశీలించారు. అనంతరం కవాతు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూవేడుకల రోజున తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ రిహార్సల్‌కు ఏఆర్ డీఎస్పీ పి. కృష్ణంరాజు పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించి కవాతును నిర్వహించారు. మైదానానికి చేరుకున్న ఎస్పీముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల కవాతును నిశితంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా పెరేడ్‌లో పాల్గొన్న సిబ్బందికి ,అధికారులకు కవాతును మరింత మెరుగ్గా నిర్వహించడానికి పలువిలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవాతు రిహార్సల్ ప్రదర్శన చాలా సుందరంగా జరిగిందని కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కవాతులో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ, ఐక్యతతో మరింత ఆకట్టుకునేలా ప్రదర్శన ఇవ్వాలని తెలిపారు. పోలీస్ జాగిలాల విన్యాసాలు చాలా బాగున్నాయని, ఇవి ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తాయని పేర్కొన్నారు. అలాగే శకటాలు సరైన వరుస క్రమంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసే అతిథులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మైదానంలో మరియు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.సుధాకర్, ఏఆర్ డీఎస్పీ పి. కృష్ణంరాజు ఎస్.బి. ఇన్స్పెక్టర్ జి. నారాయణచఆర్.ఐ.లు షేక్ మోలుద్దీన్, ప్రదీప్‌లు కవాతు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్,ఆసియా యూనివర్సిటీల మధ్య అవగాహన ఒప్పందం

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** అంతర్జాతీయ విద్యా సహకారాన్ని మరింత విస్తరించేందుకు చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, తైవాన్‌కు చెందిన ప్రముఖ ఉన్నత విద్యా సంస్థ ఆసియా యూనివర్సిటీల మధ్య అవగాహనా ఒప్పందం కుదిరిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా




నిర్వహించినా అవగాహనా ఒప్పందానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఒప్పందం ద్వారా రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యా, పరిశోధన, సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయనున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల సంయుక్త శిక్షణ, సహకార పరిశోధన కార్యక్రమాలు, ద్వంద్వ డిగ్రీ అవకాశాల రూపకల్పన, సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అంతర్జాతీయ సందస్సులు, వర్క్‌షాపులు, సెమినార్లు, పరిశోధన ప్రచురణలు, విద్యా విజ్ఞాన వినిమయం, సాంకేతిక బదిలీ, పరిశోధన నిధుల సమీకరణ వంటి రంగాల్లో ఉభయ సంస్థలు కలిపి పనిచేయనున్నట్లు ఒప్పందంలో పేర్కొన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆసియా యూనివర్సిటీతో ఏర్పడిన భాగస్వామ్యం ఉభయ విశ్వవిద్యాలయాల మధ్య సంయుక్త పరిశోధన, ఆవిష్కరణలు, అధ్యాపక-వద్యార్థి అంతర్జాతీయ సహకార కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని, భవిష్యత్తులో దీర్ఘకాలిక అకడమిక్ సహకారానికి ఇది బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. ఆసియా యూనివర్సిటీ డైరెక్టర్, ఎడ్యుకేషన్ డివిజన్, టీఈసీసీ మిస్ జిల్ లై మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో ఏర్పడిన అవగాహన ఒప్పందం భారత్-తైవాన్ విద్యా సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. విద్యార్థి, అధ్యాపక అంతర్జాతీయ సహకార కార్యక్రమాలు, సంయుక్త పరిశోధన, ఆవిష్కరణల ఆధారిత విద్యా కార్యక్రమాల ద్వారా రెండు సంస్థల మధ్య అకడమిక్ సంబంధాలు కొత్త స్థాయికి చేరుకుంటాయని, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా అవకాశాలను విద్యార్థులకు అందించేందుకు ఉభయ సంస్థలు సమన్వయంతో పనిచేయనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తైవాన్ ప్రతినిధి బృందం సభ్యులు డాక్టర్ చార్లెస్, సీఎన్ వాంగ్, డాక్టర్ చింగ్-హ్సియన్ హ్సు, డాక్టర్ యింగ్-రాంగ్ హో, విజ్ఞాన్స్ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, అడ్వైజర్, మాజీ డీజీపి మాలకొండయ్య, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మరు : జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హారిబాబు



**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి డిఎస్సీపై చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హారిబాబు అన్నారు. జీడీసి ఎమ్మెస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా నాయకులు డిఎస్సీపై చేస్తున్న ఆరోపణలు రాజకీయ దుష్ప్రచారంలో భాగమేనన్నారు. యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో 2024లో 6,100పోస్టులతో డిఎస్సీ చేపట్టగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 16,347పోస్టులను మెగా డిఎస్సీ ద్వారా భర్తీ చేయడం జరిగిందన్నారు. వైకాపాతో పోలిస్తే కూటమి ప్రభుత్వమే 10,247పోస్టులను అదనంగా ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో మెగా డీఎస్సీ జరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగావకాశాలు దక్కాయన్నారు. కష్టపడి చదివి ఉద్యోగాలు పొందిన అభ్యర్థులపై అనవసర అనుమానాలు సృష్టించడం సరికాదన్నారు. డిఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపించేవారు ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వైకాపా అసత్య ప్రచారాలు మానుకోకుంటే రానున్న రోజుల్లో వైకాపాను ఇంటికే పరిమితం చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

## నేడు త్రివర్ణపతాకం ఆవిష్కరణ



**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు సమీపంలోని శ్రీ మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయంలో శనివారం ఉదయం 8.30 గంటలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ప్రముఖ వ్యాపారవేత్త, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోపిదేవి శ్రీనివాసరావు ఆవిష్కరిస్తారని నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వైకాపా అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రైతులకు చివరి అవకాశం

**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** వరి పంటకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట బీమా చేయించుకునేందుకు శనివారం మాత్రమే చివరి అవకాశమని రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.మహేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రేపల్లె, నిజాంపట్నం మండలాల్లోని వరిసాగు రైతులు గడువు లోపల బీమా చేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన సమయంలో ఆర్థిక ప్రయోజనం లభించేందుకు పంట బీమా దోహదపడుతుందని చెప్పారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆయన కోరారు.



## పదో వార్డులో తెదేపా ప్రచారం

**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలోని పదో వార్డులో శుక్రవారం ఇంటింటికీ తెదేపా ప్రచారం నిర్వహించారు. రెండేళ్ళలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి గురించి చైతన్య వేదిక అధ్యక్షుడు, తెదేపా



సీనియర్ నేత కొండపల్లి వెంకటేశ్వరరావు వివరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తెదేపా సీనియర్ నేత అనగాని శివప్రసాద్‌లు రేపల్లె నియోజవకర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి అమర్‌నాథ్, షేక్ కరీముల్లా, కేసన కృష్ణారావు, గరికిపాటి అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** పొన్నూరు రూరల్ సెక్షన్ పరిధిలో 11కెవి కొత్త విద్యుత్ లైను పనులు జరుగుతున్నట్లు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు బోరుగడ్డ అశోక్‌కుమార్ తెలిపారు. నిర్మాణ పనుల సందర్భంగా మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు, మునిపల్లె, గోళ్ళమూడిపాడు, పచ్చలతాడిపర్రు, బ్రాహ్మణకోడూరు, దండమూడి, ఆరెమండ గ్రామాల పరిధిలో ఈ నెల 15వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

## బాలికల ఆశ్రమంలో అన్నదానం

**రేపల్లె, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ఇసుకపల్లిలోని దయానంద బాలికల ఆశ్రమంలో శుక్రవారం మానవత స్వచ్ఛంద సేవాసమితి, ఆలమూరి విక్రమ్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదానం, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ విద్యను మించిన సంపద మరొకటి లేదన్నారు. సమాజంలో ఉన్నత స్థితికి చేరటానికి విద్య దోహదపడుతుందని చెప్పారు. ప్రతి రోజూ యోగ, ధ్యానం, వ్యాయామం చేయడాన్ని అలవర్చుకోవాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరి విక్రమ్, మల్లెల రామచంద్రరావు, పద్మజ, వి.మస్తాన్‌రావు, కన్నా నటరాజ్, కె.శివశంకరరాజు, పివికె సాంబశివరావు, వై.బుచ్చిరావు, పి.శ్రీనివాసరావు, వార్డెన్ లక్ష్మీశిరీష తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పర్యటించిన అధికారులు

**చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 14,ప్రభాతవార్త:** ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తడంతో ప్రభుత్వం రైతులకు ధైర్యం చెప్పేందుకు, పంటలకు సంబంధించిన సూచనలు చేసేందుకు గ్రామాలకు అధికారుల బృందాన్ని పంపుతుంది. అందులో భాగంగా చేబ్రోలు మండల పరిధిలోని మంచాల, నారాకోడూరు, చేబ్రోలు, సుద్ధపల్లి, శలపాడు, శేకూరు గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించింది. ఈ బృందంలో పొన్నూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్(డిఆర్‌డిఎ) వి.విజయలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి జయలక్ష్మి, ఎంపిడిఓ ఊహారాణి, మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, పిఎసిఎస్ ఛైర్మన్ రియాజ్ తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో నేపథ్యంలో పంట సాగు చేసే రైతు సోదరులు, వారు సాగు చేసినటువంటి పంటకి ప్రధానమంత్రి ఫసల్ బీమా చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. మండల ప్రత్యేకాధికారి జయలక్ష్మి మాట్లాడుతూ వరి పంటకు రూ.800చెల్లించి రూ.40వేలు బీమా పొందే అవకాశం ఉంటుందన్నారు. మినుము పంటకు రూ.200చెల్లిస్తే రూ.20వేలు బీమా వర్తిస్తుందన్నారు. మిర్చిపంటకు రూ.2,700చెల్లిస్తే రూ.90వేలు బీమా వర్తిస్తుందన్నారు. రైతులు ఆలస్యం చేయకుండా ఈ నెల 15వ తేదీలోపు ప్రీమియం చెల్లించాలని కోరారు.



## భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** గుంటూరు పట్టణంలోని ఆర్ అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. మహిళలా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రావణ మాసం నెల రోజులు విశేషమైన రోజుల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. మొదటి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



## బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో మహిళలకు అరుదైన గౌరవం

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో మహిళామూర్తులకు అరుదైన గౌరవం దక్కిందని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీ తేజోద్భవం సేవా ట్రస్ట్ ఆద్వర్యంలో పలువురు మహిళలకు సేవా రత్నం అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పోతుల సునీత హాజరై అవార్డులను అందజేశారు. అసోసియేషన్‌కు సంబంధించిన తిరుమలశెట్టి ప్రసన్న, పోలిశెట్టి నాగలక్ష్మి,లకు మహిళా సేవా రత్నం అవార్డులు దక్కాయి. పోతీసుల సునీత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తూ, సామాజిక సేవా రంగంలో కూడా ప్రత్యేకతను చాటుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. అవార్డు గ్రహీతలను అసోసియేషన్ సభ్యులు, స్వర్ణపురి పట్టణప్రముఖులు అభినందించారు.



15-8Pg5exH_15-8Pg5exH.qxd 14/Aug/26 10:41 PM Page 1



# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న భారత్ క్రేజ్

## పాక్ మినహా అన్నింటా సానుకూల వైఖరి



**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** ప్రపంచదేశాల్లో భారత్‌పట్ల సానుకూల వైఖరి అత్యధికంగా కనిపిస్తోంది. భారత్‌లో అన్ని రంగాల వాతావరణం అనుకూలంగా ఉండటం వల్లనేదినదినాభివృద్ధి చెందుతున్నదన్న భావన విదేశీయుల్లో అత్యధికంగా కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ప్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. 36 దేశాల్లో 42 వేల మందికిపైగా అభిప్రాయాలను సేకరించిన ఈ సర్వేలో భారత్‌పై సానుకూలతే ఎక్కువగా కనిపించింది. ఈ దేశాల్లో భారత్‌పై సగటున 45 శాతం మంది సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. 41 శాతం మంది ప్రతికూలంగా స్పందించారు. భారత్‌కు అత్యధిక మద్దతు శ్రీలంకలో కనిపించింది. అక్కడ ఏకంగా 79 శాతం మంది భారత్‌పై సానుకూల అభిప్రాయం వెల్లడించారు. కేవలం 11 శాతం మందే వ్యతిరేకంగా స్పందించారు. 2024లో భారత్‌పై సానుకూలంగా ఉన్న శ్రీలంక వాసుల సంఖ్య 65 శాతం కాగా ఇప్పుడు అది 79 శాతానికి పెరిగింది. కెన్యాలో 71 శాతం, బ్రిటన్‌లో 71 శాతం, జర్మనీలో 63 శాతం, ఇజ్రాయెల్‌లో 60 శాతం, ఇటలీలో 56 శాతం, స్వీడన్‌లో 55 శాతం మంది భారత్‌పై సానుకూలంగా ఉన్నారు. జపాన్‌లో 55 శాతం, థాయ్‌లాండ్‌లో 55 శాతం, సింగపూర్‌లో 51 శాతం, ఇండోనేషియాలో 50 శాతం మంది భారత్‌ను సానుకూల దేశంగా భావిస్తున్నారు. అయితే పాకిస్థాన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. అక్కడ 91 శాతం మంది భారత్‌పై ప్రతికూల అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం 7 శాతం మందే సానుకూలంగా స్పందించారు. భారత్‌పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఫలితం పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. బంగ్లాదేశ్‌లో 42 శాతం మంది భారత్‌కు అనుకూలంగా ఉండగా 51 శాతం మంది వ్యతిరేకంగా ఉన్నారు.

అమెరికాలో అభిప్రాయాలు దాదాపు సమానంగా ఉన్నాయి. 50 శాతం మంది భారత్‌పై ప్రతికూలంగా స్పందించగా 45 శాతం మంది సానుకూలంగా ఉన్నారు. 2023లో భారత్‌పై సానుకూలంగా ఉన్న అమెరికన్ల సంఖ్య 51 శాతం ఉండగా 2026లో 45 శాతానికి తగ్గింది. మొత్తంగా చూస్తే ఆసియా, ఆఫ్రికాలో భారత్‌కు మంచి ఆదరణ కనిపించింది. యూరప్, అమెరికాలో మాత్రం అభిప్రాయాలు మిశ్రమంగా ఉన్నాయి. పొరుగు దేశాల్లో పాకిస్థాన్ అత్యంత ప్రతికూల వైఖరితో ప్రత్యేకంగా నిలిచింది.



## రాధాకృష్ణన్ వైద్యకళాశాలకు రూ.80 కోట్ల ఆస్తి దానం

### రిటైర్డ్ డాక్టర్ దంపతుల ఔదార్యం

**హమీర్‌పూర్, ఆగస్టు 14:** ఓ రిటైర్డ్ డాక్టర్ ఔదార్యాన్ని ప్రదర్శించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని డాక్టర్ రాధాకృష్ణన్ మెడికల్ కాలేజీకి సుమారు 80 కోట్ల విలువైన ప్రాపర్టీని రిటైర్డ్ సీనియర్ డాక్టర్ డాక్టర్ రాజేంద్ర కన్వర్ దానం చేశారు. ఆయన వయసు 77 ఏళ్లు. తనకు చెందిన మొత్తం స్థిర, చర ఆస్తులను ఆయన దానం చేశారు. 2021లో ఆయన దీనికి సంబంధించిన వీలునామా రాశారు. ఓ గిఫ్ట్ డీడ్‌తో ఆ ప్రక్రియను పూర్తి చేశారు. తనకు చెందిన భూమిని మెడికల్ కాలేజీ పేరు మీద మ్యుటేషన్ చేయించాడు. ఆయన సుమారు 33 ఏళ్ల పాటు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో వైద్యుడిగా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం నాదాన్ ఏరియాలో ఉన్న జోల్ సప్పార్ మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్నారు. పేదలకు, అవసరమైన వారికి ఆయన చికిత్స కొనసాగిస్తున్నారు. తన భార్య కృష్ణ కన్వర్‌తో కలిసి తన ఆస్తులను దానం చేసే నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ఆ జంటకు పిల్లలు లేరు. తాము ఆర్జించిన జీతం సమాజ సంక్షేమం కోసం వాడాలని వారికి కోరిక ఉన్నది. విద్యాశాఖలో సుమారు 32 ఏళ్ల పాటు కృష్ణ కన్వర్ పనిచేశారు. 2011లో ఆమె స్కూల్ ప్రిన్సిపాల్ హోదాలో రిటైర్ అయ్యారు. విరాళం ఇచ్చిన ప్రాపర్టీల్లో రెండు అంతస్తుల బిల్డింగ్, కోట్ల ఖరీదైన నగలు, ఇతర స్థిరాస్తులు ఉన్నాయి. తమ ఇంటిని ఓల్డేజ్ హోమ్‌గా మార్చాలని కోరారు. కృష్ణరాజేంద్ర ఓల్డేజ్ హోమ్ అని పేరు పెట్టాలన్నది. తన అవయవాలను కూడా ఆయన దానం చేశారు. మన సంపాదన వేరొకరి జీవితాలను సంతోషపెడితే అది ఉత్తమమైనదని ఆయన అన్నారు.

## కెవైసి కష్టాలపై నాగా మంత్రి కామెడి వీడియో

**ఇంఫాల్, ఆగస్టు 14:** బీజేపీకి చెందిన నాగాలాండ్ పర్యాటక, ఉన్నత విద్యాశాఖ మంత్రి టెమ్జెన్ ఇమ్నా అలోంగ్ సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. కేవైసీ కష్టాలపై కామెడీగా తీసిన ఒక వీడియోను మంత్రి కష్టాలు నిజం అనే క్యాప్షన్‌తో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో ఈశాన్య ప్రాంతంలోని ప్రజల బయోమెట్రిక్ వెరిఫికేషన్ ఇబ్బందులు, సవాళ్లను ప్రశ్నిస్తుంది. టెక్నాలజీపై చర్చకు దారితీసింది. ఈ వీడియోలో ఒక వ్యక్తి తన కేవైసీని పూర్తిచేసే క్రమంలో ఐరిస్ స్కాన్ చేయడానికి పదేపదే ప్రయత్నిస్తున్నారు. అయినా స్కాన్ కాకపోవడంతో అతని దోస్తులు అతడి కళ్లను పట్టుకుని తెరిచేందుకు కష్టపడుతున్నారు. ఎన్నిసార్లు చేసిన విఫలమవుతుండటంతో పక్కను ఉన్నవారు నవ్వుతున్నారు. దీన్ని కామెడీగా తీసినప్పటికీ డిజిటల్ సేవలకు సంబంధించిన కేవైసీ, బయోమెట్రిక్ ప్రామాణీకరణలపై ప్రజల్లో ఆందోళనను కలిగిస్తుంది.

జనాభాలో చాలామందికి శారీరక లక్షణాల్లో తేడాలు ఉంటాయి. వీరికి బయోమెట్రిక్ ఇబ్బందులు తలెత్తుతాయి. ఇలాంటివారు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యామ్నాయ ధ్రువీకరణ పద్ధతులను ఏర్పాటు చేయాలని ఈ పోస్ట్ చూసిన చాలామంది కోరుతున్నారు. ఇలాంటి సమస్యలున్నవారి కోసం చైనా, జపాన్, ఇతర ఆసియా దేశాలు ఏదైనా టెక్నాలజీని రూపొందించి ఉంటాయని, వాటిని పరిశీలించాలని సూచిస్తున్నారు. సమస్య టెక్నాలజీలో ఉంది, మనుషుల్లో కాదు అని అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. ఇలాంటి సమస్య ఉన్నవారికి ఎలాంటి ఐరిస్ స్కాన్ అందుబాటులో ఉందో చెప్పు అని సరదాగా చాట్‌బాట్ గ్రోక్‌కు ట్యాగ్ చేస్తున్నారు. దేశంలోని ఈశాన్య ప్రాంత ప్రజలు ఒకేలా కనిపిస్తారనే రూమర్ ఆధారంగా కామెడీగా ఈ వీడియో రూపొందించారు. మంత్రి హాస్యాన్ని జోడించి ఈ వీడియోను పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. ఈ వీడియో ఏకంగా 3.5 లక్షలకు పైగా వ్యూస్, పదివేలకు పైగా లైక్‌లను సంపాదించింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ షేర్ చేస్తూ అలోంగ్ ఫుల్ జోష్‌లో ఉన్నారని చమత్కరించారు. ఆయన గతంలో కూడా ఈశాన్య ప్రాంత కళ్లపై హాస్యాన్ని జోడించి మాట్లాడారు. చిన్న కళ్లు ఉంటే ధూళి ప్రవేశించదని, ఏదైనా కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు నిద్రపోయినా గుర్తుపట్టరని చమత్కరించారు.


# నేడు ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీనేతృత్వంలో ఢిల్లీలోని ఎర్రకోట వేదికగా ప్రసంగించనున్నారు. జాతీయ గీతం వందే మాతరానికి 150 ఏళ్ల ప్రత్యేక వారసత్వాన్ని స్మరించుకోవడంతో పాటు, 2047 నాటికి వికసిత్ భారత్ సాధనలో యువశక్తి ఉత్సాహం, ఆకాంక్షలు, కీలక పాత్రను ఈ వేడుకల్లో ప్రదర్శించనున్నారు. తొలిసారిగా ఎర్రకోట స్వాతంత్ర్య వేడుకల్లో వందే మాతరంను ప్రత్యేకంగా ఆలపించనున్నారు. శనివారం ఉదయం 7.30 గంటల నుంచి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లు వేడుకలను ప్రసారం చేయనుండగా, దూరదర్శన్ అధికారిక ప్రసారకర్తగా వ్యవహరిస్తుంది. ఎర్రకోటకు చేరుకున్న ప్రధాని మోడీకి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ స్వాగతం పలుకుతారు. అనంతరం ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ రాజేశ్ సేథీని ప్రధానికి పరిచయం చేస్తారు. ఆయన ప్రధాని మోదీని సెల్యూటింగ్ బేస్‌కు తీసుకెళ్లగా, త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసులతో కూడిన గార్డ్ ప్రధానికి జనరల్ సెల్యూట్ సమర్పిస్తుంది.ఆ తర్వాత ప్రధాని గార్డ్ ఆఫ్ ఆనర్‌ను పరిశీలిస్తారు. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమన్వయ బాధ్యతను భారత సైన్యం నిర్వహిస్తోంది. గార్డ్ ఆఫ్ ఆనర్‌కు లెఫ్టినెంట్ కల్నల్ అర్జున్‌సింగ్ నేతృత్వం వహించనున్నారు.గార్డ్ ఆఫ్ ఆనర్ పరిశీలన అనంతరం ప్రధాని ఎర్రకోట ప్రాకారాలపైకి చేరుకుంటారు. కెప్టెన్ సోనియా సింగ్ ప్రధాని సహాయంతో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అదే సమయంలో 1721 ఫీల్డ్ బ్యాటరీకు చెందిన సైనికులు 21 తుపాకుల వందనం సమర్పిస్తారు. స్వదేశీ 105ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌ను ఇందుకోసం వినియోగించనున్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం రాష్ట్రీయ సెల్యూట్ నిర్వహిస్తారు. ఒక జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్, 25 మంది ఇతర సిబ్బందితో కూడిన ఆర్మీ బ్యాండ్ వందే మాతరాన్ని ఆలపిస్తుంది. అనంతరం ఎర్రకోట వద్ద హాజరైన వారందరూ జాతీయ గీతాన్ని ఆలపిస్తారు.పతాకావిష్కరణ సమయంలో భారత వైమానిక దళానికి చెందిన రెండు హెలికాప్టర్లు పూల వర్షం కురిపించను న్నాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని, మరొకటి వందే మాతరంను సూచించేజెండాను మోసుకెళ్తుంది. ఈ కార్యక్రమాల అనంతరం ప్రధాని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

# విజయ్ సర్కారు నిర్ణయానికి సుప్రీంలో ఊరట





**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** కరూర్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తమిళనాడు సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయానికి సుప్రీంకోర్టు మద్దతు లభించింది. ఈ నియామకాలు చెల్లవు అంటూ ఇటీవల మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు శుక్రవారం స్టే విధించింది. ఈ మేరకు జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్ ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. తమిళనాడులో గత ఏడాది సెప్టెంబర్ 27న కరూర్ పట్టణంలో తొక్కిసలాట జరిగింది. టీవీకే అధినేత విజయ్ నిర్వహించిన బహిరంగ సభ సందర్భంగా జరిగిన ఈ తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన విజయ్ కరూర్ బాధితులైన పలువురి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు అందజేశారు. జూలై 10న సీఎం విజయ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రమాద మృతులకు ఏ ప్రాతిపదికన ప్రభుత్వ ఉద్యోగం ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారి ఉద్యోగ నియామకాల్ని రద్దు చేయాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు ప్రభుత్వ ఆదేశాలు చెల్లవని పేర్కొంది. ఈ ఉద్యోగ నియామకాల్ని రద్దు చేసింది. ఇలా చేస్తే, ఇదేతరహా విజ్ఞాపనలు ఇంకా పెరుగుతాయని పేర్కొంది. ఇలా పరిహారం కింద ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం చెల్లదని, ఎందరో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని హైకోర్టు పేర్కొంది. ఉద్యోగాలు అర్హతతో సాధించుకోవాలని సూచించింది. జస్టిస్ సీవీ కార్తికేయన్, ఆర్ శక్తివేల్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. తాము కల్పించిన ప్రభుత్వ ఉద్యోగాల్ని హైకోర్టు రద్దు చేయడంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.మీరు ప్రభుత్వ పాలసీనే ప్రశ్నిస్తారా కుటుంబానికి ఆదాయం అందించే వ్యక్తి మరణిస్తే వారి కొడుకుకు లేదా కూతురుకు ఉపాధి కింద ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వకూడదా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# స్టాండప్ కమెడియన్ సమయ్‌రైనాపై కేసు కొట్టివేత



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** యూట్యూబ్ కామెడీ షో ఇండియాస్ గాట్ లేటెంట్‌లో దివ్యాంగుల నుద్దేశించి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల కేసుకు సంబంధించి ప్రముఖ స్టాండప్ కమెడియన్ సమయ్ రైనాతో పాటు మరో నలుగురికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారీ ఉపశమనం లభించింది. వారిపై నమోదైన అన్ని క్రిమినల్ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో దివ్యాంగుల సంక్షేమం, నిధుల సమీకరణ, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు ఇచ్చిన ఆదేశాలను సమయ్ రైనా బృందం సమర్థవం తంగా అమలు చేయడాన్ని ధర్మాసనం ప్రశంసిం చింది. నిజాయతీతో కూడిన ప్రయత్నాలు చేసినప్పుడు కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయి. వీరంతా అత్యంత తెలివైన యువకులు. వీరు సానుకూల దిశలో పనిచేయడం ప్రారంభిస్తే, ఆ నిష్పత్తిలోనే మంచి ఫలితాలు వస్తాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సమయ్ రైనాతో పాటు విపుల్ గోయల్, బల్‌రాజ్ పరమ్‌జీత్ సింగ్ ఘాయ్, సోనాలి థక్కర్ నిశాంత్ జగదీష్ తన్వర్ లపై ఉన్న క్రిమినల్ వ్యవహారాలను పూర్తిగా ముగిస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. 2024 నవంబర్ 14న రికార్డై ఆ తర్వాత ప్రసారమైన ఇండియాస్ గాట్ లేటెంట్ ఎపిసోడ్‌లో దివ్యాంగులు, అరుదైన జన్యు వ్యాధి ఉన్న వారిని ఉద్దేశించి అనుచిత, అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో పలు స్వచ్ఛంద సంస్థలు కోర్టును ఆశ్రయించగా, ఈ కమెడియన్లపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత తప్పు తెలుసుకున్న ఈ యువ కమెడియన్లు దివ్యాంగుల కోసం నిధుల సమీకరణ కార్యక్రమాలు, చెస్ టోర్నమెంట్లు, చైతన్య సదస్సులు నిర్వహించి నిధులను సేకరించారు. కమెడియన్లపై ఉన్న కేసులను క్లోజ్ చేసినప్పటికీ, భవిష్యత్తులో డిజిటల్ లేదా ఆన్‌లైన్ కంటెంట్‌లో దివ్యాంగుల ఆత్మ గౌరవానికి భంగం కలగకుండా ఎలాంటి నిబంధనలు తీసుకోవాలో పరిశీలించేందుకు ఈ ప్రధాన అంశంపై విచారణ కొనసాగుతుందని సుప్రీంకోర్టు తెలిపింది.

# భారతీయ రైల్వేలపైనే ఐఎస్ఐ ఫోకస్

## ఇప్పటికే సమాచార సేకరణ కోసం ఏజెంట్ల నియామకం, ఐబి హెచ్చరికలు



న్యూఢిల్లీ, ఆగస్టు 14: దేశానికి జీవనాడి అయిన భారతీయ రైల్వే వ్యవస్థపై పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఐఎస్ఐ) భారీ కుట్రకు తెరలేపినట్లు భారత నిఘా వర్గాలు సంచలన విషయాలు వెల్లడించాయి. రైల్వేలు ఇటీవల కాలంలో ఉగ్రవాదుల ప్రధాన లక్ష్యంగా మారాయని, దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టించేందుకు ఐఎస్ఐ ఒక పక్కా వ్యూహంతో ముందుకెళుతోందని ఇంటెలిజెన్స్ బ్యూరో తన నివేదికలో హెచ్చరించింది. స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఈ హెచ్చరికలు తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఐఎస్ఐ తన గూఢచర్య కార్యకలాపాలను ప్రధానంగా భారత సైన్యం, రైల్వేలపైనే కేంద్రీకరించింది. ఇటీవలి కాలంలో ఈ వ్యూహంలో స్పష్టమైన మార్పు కనబడుతోంది. సైనిక స్థావరాలపై సమాచారం సేకరణ దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా ఉండగా, రైల్వేలపై మాత్రం తక్షణ దాడులు చేయాలనే ఉద్దేశంతో సమాచారాన్ని సేకరిస్తున్నారు. దేశ రవాణా వ్యవస్థకు రైల్వేలు వెన్నెముక అని, వాటిని దెబ్బతీస్తే ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టించవచ్చని ఐఎస్ఐ భావిస్తోంది. ఈ కుట్రలో భాగంగా ఐఎస్ఐ రెండు రకాల వ్యూహాలను అమలు చేస్తోంది. ఒకటి, రైల్వే స్టేషన్లు, ట్రాక్‌లపై నేరుగా దాడులు చేయడం. రెండోది, ప్రజలను మానసికంగా దెబ్బతీసేందుకు మైండ్ గేమ్స్ ఆడటం. ఇందుకోసం ప్రత్యేకంగా కొందరిని నియమించుకుని, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో బాంబు బెదిరింపుల వంటి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయిస్తున్నారు. ఈ కుట్ర కోసం గత ఏడాది కాలంగా ఐఎస్ఐ నిఘాను పదిరెట్లు పెంచింది. కేవలం రూ.3వేలు వంటి స్వల్ప మొత్తానికే కొందరు యువకులను ఏజెంట్లుగా నియమించుకుని, వారి ద్వారా రైల్వే స్టేషన్లలోని కీలక ప్రదేశాలను ఫొటోలు తీయించడం, భద్రతా ఏర్పాట్లను అంచనా వేయించడం వంటివి చేస్తోంది. మరింత పక్కాగా సమాచారం కోసం కొన్ని రైల్వే స్టేషన్లలో సోలార్ పవర్ ఆధారిత సీసీటీవీ కెమెరాలను కూడా రహస్యంగా ఏర్పాటు చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఒక్కో కెమెరా అమర్చినందుకు రూ.ఐదువేల నుంచి రూ.పదివేల వరకు చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడులకు ఇస్లామిస్ట్ గ్రూపులతో పాటు పంజాబ్, హర్యానాల్లో రైల్వేలను లక్ష్యం చేసుకునేందుకు బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బీకేఐ) వంటి సంస్థలను కూడా ఐఎస్ఐ వాడుకుంటోందని తెలిసింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలో భద్రతా బలగాలు ఢిల్లీపై ఎక్కువగా దృష్టి సారిస్తాయని, ఇదే అదనుగా రైల్వే వ్యవస్థపై దాడికి ఉగ్రమూకలు ప్రయత్నించవచ్చని ఐబీ హెచ్చరించింది. దీంతో ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్లలో హై అలర్ట్ ప్రకటించి భద్రతను కట్టుదిట్టం చేశారు.



# టన్నెల్‌లో ప్రమాదం ఏడుగురు మృతి, 22 మంది గల్లంతు

## రంగంలోకి ఎన్డీఆర్‌ఎఫ్

**డెహ్రాడూన్, ఆగస్టు 14:** ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న టన్నెల్‌లో ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా టన్నెల్‌లోకి నీరు, బురద ప్రవేశించడంతో ఏడుగురు మృతిచెందారు. పలువురు ఆ శిథిలాల్లో చిక్కుకున్నారు. చమోలీ జిల్లాలోని పిపల్‌కోట్‌లో ఉన్న తెహ్రీ హైడ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన టన్నెల్‌లో ఈ ఘటన జరిగింది. టీహెచ్‌డీసీ టన్నెల్ నుంచి సుమారు 19 మందిని బయటకు తీసుకువచ్చారు. దీంట్లో ఏడు మంది మృతిచెందినట్లు ధ్రువీకరించారు. 13 మంది పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నది. కొందర్ని శ్రీనగర్‌లోని బేస్ ఆస్పత్రికి తరలించారు. టన్నెల్‌లో చిక్కుకున్న మిగితా కార్మికుల కోసం ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ దళాలు రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టాయి.

టన్నెల్‌లోకి భారీ స్థాయిలో నీరు ప్రవేశించిందని ఎస్డీఆర్‌ఎఫ్ టీమ్ కమాండర్ అమృత్ లాల్ మీనా తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన తర్వాత టన్నెల్‌లో భారీగా నీరు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రత్యేక ఎక్విప్మెంట్ సహకారంతో మృతదేహాలను వెలికితీసినట్లు చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో టన్నెల్‌లో సుమారు 22 మంది ఉండి ఉంటారని టీహెచ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ శరద్ తెలిపారు.

## దేనికీ భయపడను..మనోధైర్యంతోనే ఉంటా: సుఖ్‌బీర్‌సింగ్ బాదల్

**ముంబయి, ఆగస్టు 14:** మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగిన దాడి ఘటనలో గాయపడిన పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం తన తొలి ప్రకటన విడుదల చేశారు. తాను దేనికీ భయపడేది లేదని, ఎల్లప్పుడూ చార్దీకళా ఉత్సాహంగా, ఉత్సాహభరితమైన మనోధైర్యంతో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. నాందేడ్‌లోని ముగట్ వద్ద ఉన్న గురుద్వారా మాతా సాహిబ్ దేవాన్ జీని తన కుటుంబంతో కలిసి దర్శించుకునేందుకు వెళ్లిన సమయంలో జస్పాల్ సింగ్ అనే వ్యక్తి కృపాణం (ఖడ్గం)తో హఠాత్తుగా బాదల్‌పై దాడికి యత్నించారు. అయితే ఆయనతో పాటు ఉన్న సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అడ్డుపడటంతో బాదల్ కుడి చేతికి గాయమైంది. ఈ క్రమంలో ఆయనను కాపాడిన సబ్ ఇన్‌స్పెక్టర్ కూడా గాయపడ్డారు. దాడి చేసిన నిందితుడిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకోగా, అతడు పుణెకు చెందిన వ్యక్తిగా, గత రెండేళ్లుగా ఆ గురుద్వారాలో సేవకుడిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై స్పందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేలు ఫోన్‌లో మాట్లాడి బాదల్ ఆరోగ్యం గురించి ఆరా తీశారు. సీఎంఆదేశాల మేరకు ఈ దాడిపై ఏటీఎస్, ఐబీ ఉన్నత స్థాయి విచారణ చేపట్టాయి.


## సావర్కర్‌పై వ్యాఖ్యలు: రాహుల్‌పై కేసు కొట్టేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను కూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో రాహుల్‌పై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలాలో పర్యటిస్తుండగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే లాయర్ రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు. స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# సంక్షిప్త వార్తలు

## ప్రతి నీటి బొట్టూ భారత్‌కు రెడ్‌లైన్: షెహబాజ్



**ఇస్లామాబాద్, ఆగస్టు14:** సింధూ జలాల ఒప్పందం విషయంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. సింధూ జలాల్లో తమకు దక్కాల్సిన ప్రతి నీటి బొట్టును రెడ్‌లైన్‌గా పరిగణిస్తామని ప్రేలాపనలు చేశారు. తమ నీటి హక్కులను కాలరాసేలా భారత్ ఎలాంటి చర్యలకు పాల్పడినా గట్టిగా బదులిస్తామని ప్రగల్భాలు పలికారు. పాక్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ హెహబాజ్ షరీఫ్ ఈ కవ్వింపు వ్యాఖ్యలు చేశారు.

## 'దయచేసి మా జోలికి రావద్దు': యుఎఇ



**అబుదాబి, ఆగస్టు 14:** అమెరికా-ఇరాన్ మధ్య సంఘర్షణతో తీవ్రంగా ప్రభావితమైన పశ్చిమాసియా దేశాల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) కూడా ఒకటి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగు తోన్న తరుణంలో యుఎఇ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ బ్యాంకుల్లో స్తంభిం పజేసిన ఇరాన్‌కు చెందిన పలు బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను విడుదల చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వీటిలో సుమారు 283 మిలియన్ డాలర్లు (భారత్ కరెన్సీలో రూ.2,700 కోట్లు) విలువైన దాదాపు రెండు టన్నుల బంగారం కూడా ఉందని వార్తలు వస్తున్నాయి.

## పంద్రాగస్టు వేళ ఢిల్లీలో బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దేశం ఒకపక్క స్వాతంత్ర్య దిన వేడుకలకు సిద్ధమవుతుంటే మరోపక్క దేశ రాజధానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీలోని ఎయిర్‌పోర్టు, ఎర్రకోట, హైకోర్ట్ సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందుకు సంబంధించి శుక్రవారం అధికారులకు ఒక ఈమెయిల్ వచ్చింది. దీనిలో ఢిల్లీలోని కోర్టులు, రైళ్లలో పేలుళ్లకు పాల్పడతామని హెచ్చరించారు. ఆగష్టు 15న ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో ఉంది. అందులోనూ ఢిల్లీ హైకోర్టును ఆగష్టు 15న మధ్యాహ్నం 2.11 గంటలకు పేల్చేస్తామని కూడా పేర్కొన్నారు. ఢిల్లీని ఖలిస్తాన్‌లో భాగంగా చేయాలనే లక్ష్యంతో ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో పేర్కొన్నారు.

## ఎయిమ్స్‌లో చేరిన ఆరోగ్యమంత్రి జెపినడ్డా



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జేపీ నడ్డా ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. జేపీ నడ్డా వయసు 65. ఈ నేపథ్యంలో ఆయనకు ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు అనేక రకాల పరీక్షలు నిర్వహించారు. వాటిలో కరోనరీ యాంజియోగ్రఫీ పరీక్ష కూడా ఉంది. ప్రస్తుతం జేపీ నడ్డా ఆరోగ్యం నిలకడగా ఉందని, కార్డియాలజీ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆస్పత్రివర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## సెప్టెంబర్‌లో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొంటారు. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్ 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది.

## త్వరలో భారత్‌లో పర్యటించనున్న బంగ్లా ప్రధాని తారిఖ్ రెహ్మాన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** బంగ్లాదేశ్ ప్రధాని తారిఖ్ రెహ్మాన్ వచ్చే వారంలోనే భారత్‌లో ద్వైపాక్షిక పర్యటనకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత్‌లో పర్యటనపై ఇప్పటికే ఆహ్వానం అందినట్లు భారత ప్రభుత్వ వర్గాలు కూడా వెల్లడించాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వ వర్గాల ప్రకారం తారిఖ్ రెహ్మాన్ వచ్చే వారంలో భారత్‌కు వచ్చే అవకాశం బలంగా ఉంది. అయితే పర్యటనకు సంబంధించిన తేదీలు, ఇతర అంశాలపై ఇరు దేశాలు ఇంకా చర్చలు జరుపుతున్నాయి. అధికారిక ప్రకటన మాత్రం వెలువడాల్సి ఉంది.

MN 10 finalffffffffff:MN 10 final 01/01/2001 09:53 Page 1



# ఎల్‌వీఆర్ క్లబ్ కార్యదర్శి పదవికి రేపు మధ్యంతర ఎన్నికలు

-రంగంలోకి దిగిన అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు -16 నెలల పదవీ కాలానికి హోరాహోరీ పోరు - త్రిముఖ పోటీలో నువ్వా నేనా అంటున్న అభ్యర్థులు

**గుంటూరు లీగల్, ఆగస్టు 14, ప్రభాతవార్త: :** దేశ వ్యాప్తంగా గుర్తింపు పొంది, దక్షిణాది రాష్ట్రాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతిగాంచిన, పెద్దల క్లబ్బుగా అందరూ ముద్దుగా పిలుచుకునే 128 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గల కొరిటపాడు, ఎల్‌వీఆర్ క్లబ్ కార్యదర్శి మృతి చెందడంతో ఖాళీ అయిన కార్యదర్శి పదవికి ఆదివారం మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తున్నారు. క్లబ్ సభ్యుల మధ్య ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుండగా, కార్యదర్శి పదవిని దక్కించుకునేందుకు అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. 1498 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకుని నూతన కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. గత డిసెంబర్ 7వ తేదీన, 202527 సంవత్సరాల రెండేళ్ల పదవీ కాలానికి గాను ఎన్నికలు నిర్వహించగా రెండు పదవులు మినహా ప్రధాన పదవులు అన్నీ ఏకగ్రీవం అయ్యాయి. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, అధ్యక్షులుగా నూకవరపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పతంగి జనార్దనరావు, కార్యదర్శిగా యర్రమనేని రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇలా ఉండగా



క్లబ్బులో అత్యంత ప్రాధాన్యత గల కార్యదర్శి పదవిలో ఉన్న యర్రమనేని రామకృష్ణ మే 24 న అకాల మరణం చెందారు. దీంతో బైలాస్ ప్రకారం ఎన్నిక నిర్వహించాల్సి వచ్చింది. ఈ అంశంపై పాలకవర్గం సమావేశం నిర్వహించి నార్నే బాబూజీరావును ఎన్నికల అధికారిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది.

**.. ఆశావహుల అలకలు!**

నోటిఫికేషన్ జారీ అయిన నాటినుండి అనేకమంది సభ్య ఆశావాహులు




పోటీపడ్డారు. కొందరిని బుజ్జగించి ఉపశమింపచేయగా, అంతిమంగా ముగ్గురు అభ్యర్థులు కార్యదర్శి ఎన్నికల బరిలో నిలిచారు. గొర్నేని స్వరాజ్యరావు, లావు వెంకట సుబ్బారావు, బాలినేని లక్ష్మీ తిరుపతి శ్రీనివాస్ (నాని)ల మధ్య త్రిముఖ పోటీ ఏర్పడింది.

**పేరుకే అభ్యర్థులు : పార్టీల మద్దతు**

క్లబ్బులో కార్యదర్శి పదవి అత్యంత ప్రాధాన్యత కలిగి ఉండటంతో అభ్యర్థులు పార్టీల మద్దతు కూడగట్టారు. స్వరాజ్యరావు, సుబ్బారావులకు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు, నేతలు మద్దతుగా నిలిచారు. ఒక విధంగా క్లబ్ లో కార్యదర్శి ఎన్నికను ప్రధాన పార్టీలు రెండూ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కార్యదర్శి గెలుపును పార్టీ గెలుపుగా స్వీకరించాయి. పలువురు తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎన్నికల ప్రక్రియలోకి దిగి తమ అభ్యర్థుల గెలుపు కోసం క్లబ్బు సభ్యుల మద్దతును కూడగడుతున్నారు. గత వారం రోజులుగా కార్యదర్శి అభ్యర్థులు పగలు, రాత్రి తేడా లేకుండా భారీ స్థాయిలో విందు ఏర్పాట్లు చేస్తున్నారు. విందు కార్యక్రమాల్లో సహజంగానే మద్యం ఏరులై పారుతుంది.

**పటిష్ట బందోబస్తుతో ఎన్నికల ప్రక్రియ: ఎలక్షన్ ఆఫీసర్**

పటిష్టమైన బందోబస్తుతో, అత్యంత పారదర్శకంగా క్లబ్ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎలక్షన్ ఆఫీసర్ నార్నే బాబూజీరావు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, సభ్యులంతా గుర్తింపు కార్డులతో ఓటు వేసేందుకు రావాలని సూచించారు. అదే రోజు సాయంత్రానికి ఫలితాలు వెల్లడిస్తామని బాబుజీరావు వివరించారు.

# ఎన్నారైలో ముగిసిన ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్

## ఎన్నారై విద్యార్థులే ఓవరాల్ ఛాంపియన్స్

**మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త** మంగళగిరి నగర పరిధిలోని చిన్నకాకాని ఎన్నారై మెడికల్ కాలేజీ, జనరల్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్ వేడుకలు ఆగస్టు 12 నుండి 14 వరకు ఘనంగా జరిగాయి.ఈ మూడు



రోజుల పోటీలలో మోడరన్ మెడికల్, డెంటల్ కళాశాలలకు చెందిన దాదాపు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సోలో సింగింగ్, గ్రూప్ డాన్స్, క్లాసికల్ డాన్స్, మోనోయాక్షన్, ఇన్‌స్ట్రుమెంట్ మ్యూజిక్, యోగా, క్విజ్ తదితర విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీలలో ఎన్నారై మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థులు పురుషులు, మహిళల విభాగాలలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. ముగింపు వేడుకలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారుముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులలో దాగివున్న కళాప్రతిభను వెలికితీయడంతో పాటు స్నేహభావం, టీమ్ స్పిరిట్, సృజనాత్మకతను పెంపొందించడమే ఈ సాంస్కృతిక ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. విద్యతో పాటు కళలు, సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు.



కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్నారై మేనేజ్‌మెంట్ బృందాన్ని అభినందించారు.ముగింపు వేడుకకు అదనపు హంగుగా అంతర్జాతీయ మిమిక్రీ ఆర్టిస్ట్ జె. రమేష్, గీత రచయిత రహమాన్, ఇండియన్ ఐడల్ ఫేమ్ ఎస్ .అనిరుధ్ పాల్గొని వారి ప్రత్యేక ప్రత్యేక ప్రదర్శనలతో ఆకర్షణగా నిలిచాయిఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌డాక్టర్ టి సాయి సుధీర్, సీనియర్ సైకియాట్రిస్ట్‌డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఎన్నారై అకాడమీ ఆఫ్ సైన్స్ సెక్రటరీ సోము కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ మణి అక్కినేని, డాక్టర్ ఉపేంద్రనాథ్ నిమ్మగడ్డ, డాక్టర్ పోలవరపు రాఘవరావు, ఫౌండర్ డైరెక్టర్లు డాక్టర్ ఎన్. లక్ష్మి డీన్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ఉచిత కంటి వైద్య శిబిరం

**తాడేపల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** కె.ఎల్. యూనివర్సిటీలోని నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ఎస్ ), సీఎస్ఐటీ విభాగాల ఆధ్వర్యంలో ప్యూర్ విజన్ హాస్పిటల్ వారి సహకారంతో వర్సిటీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ హబీబుల్లా ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద



సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. డాక్టర్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ, కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంటి సమస్యలను నిరక్ష్య్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా విద్యార్థులు, సిబ్బంది మరియు సమాజంలోని ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు అందించడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ కంటి చూపు సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు తీసుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. డాక్టర్ సుభాకర్ రాజు మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. ప్యూర్ విజన్ హాస్పిటల్కు చెందిన డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వైద్య బృందం పాల్గొన్న వారికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు మరియు సలహాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని సీఈఏ కోఆర్డినేటర్ డా. ఎస్. వెంకటేశ్వర్లు, డా. ఎన్. ప్రవీణ పర్యవేక్షించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ సమన్వయకర్త పి. శ్రీకాంత్ రెడ్డి ప్యూర్ విజన్ హాస్పిటల్కు చెందిన వైద్యులు, ఇతర సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

**అవయవదానంపై అవగాహన....**

మనిషి మరణానంతరం తన అవయవాలను దానం చేయడం ద్వారా పలువురి ప్రాణాలను కాపాడవచ్చని, మరణించిన తరువాత కూడా ఇతరుల జీవితాల్లో జీవించే అవకాశం అవయవదానం కల్పిస్తుందని కెఎల్ యూనివర్సిటీ ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పద్మ నందూరి అన్నారు. అవయవాలు విఫలమై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవయవ మార్పిడి ద్వారా కొత్త జీవితాన్ని అందించడం ఒక మహోన్నతమైన మానవతా సేవ అని ఆమె పేర్కొన్నారు. "అవయవదాన వారోత్సవాల్లో" భాగంగా శుక్రవారం కెఎల్ యూనివర్సిటీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ఎస్) మరియు ఎంబీఏ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవయవదాన అవగాహన కార్యక్రమంలో తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ వైద్యులు విద్యార్థులకు అవయవదాన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి కిడ్నీలు, గుండె, కాలేయం, ప్యాంక్రియాస్, పేగులు వంటి కీలక అవయవాలను అవసరమైన వారికి మార్పిడి చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. సహజ మరణం సంభవించిన సందర్భాల్లో గుండె కవాటాలు, కార్నియా, రక్తనాళాలు, చర్మం తదితర కణజాలాలను దానం చేయడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూర్చవచ్చని వివరించారు. అవయవదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సరైన సమయంలో అవయవాలు లభించకపోవడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో అవయవదానానికి మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజా అరవింద సాయి గోగినేని పేర్కొన్నారు. మరణానంతరం అవయవదానం చేయాలనే ఆసక్తి ఉన్నవారు "జీవన్‌దాన్" కార్యక్రమంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. యువత ముందుకు వచ్చి అవయవదానంపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలో చైతన్యం తీసుకురావాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ కె. రాజశేఖరరావు, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ కిషోర్ బాబు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, అసోసియేట్ డీన్ డాక్టర్ శాంతి శ్రీ, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వి.వి. రాజు, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్, యూనివర్శిటీ వైద్యాధికారి డాక్టర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

-రూ.499కే ఆదిత్య హెల్త్ కార్డు

-2,500 విలువైన వైద్య పరీక్షలతో పాటు ప్రత్యేక రాయితీలు

**గుంటూరు మెడికల్, ఆగస్టు 14:(ప్రభాతవార్త :** గుంటూరులోని ప్రముఖ బహుళ వైద్య విభాగాల ఆసుపత్రి అయిన ఆదిత్య మెడికేర్ హాస్పిటల్స్ లో ఆదిత్య హెల్త్ కార్డులను ఘనంగా




ప్రారంభించారు. బుడంపాడు సమీపంలోని జాతీయ రహదారి వద్ద ఉన్న ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ హాస్యనటుడు, పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం ముఖ్య అతిథిగా హాజరై ఆరోగ్య కార్డులను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మానందం మాట్లాడుతూ.. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సైతం తక్కువ ఖర్చుతో నాణ్యమైన కార్పొరేట్ వైద్య సేవలను అందించాలన్న ఆదిత్య మెడికేర్ హాస్పిటల్స్ ఆలోచన అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు.

ఆసుపత్రి సంచాలకుడు డాక్టర్ పాకనాటి కృష్ణ ప్రవంత్ మాట్లాడుతూ.. కేవలం రూ.499కే ఆదిత్య హెల్త్ కార్డు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్డు ద్వారా రూ.2,500 విలువైన వైద్య పరీక్షలను పొందడంతో పాటు ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాల్లో ప్రత్యేక రాయితీలను పొందే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ ఆరోగ్య కార్డును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్. అమూల్య, జనసేన నాయకురాలు పాకనాటి రమాదేవి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ బహిరంగవేలంలో టెండర్ దక్కించుకున్న ఎంజి ట్రేడర్స్

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 14(ప్రభాతవార్త):**

మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయ భవనం కూల్చివేతకు సంబంధించిన బహిరంగ వేలం ను శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ వేలం పాటలో స్థానికులు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన




114 మంది పాల్గొన్నారు. పోటా పోటీగా జరిగిన బహిరంగ వేలంలో హైదరాబాద్ కు చెందిన ఎంజీ ట్రేడర్స్ యజమాని షేక్ మహమ్మద్ గౌస్ రూ. 71 లక్షలకు వేలం పాట పాడి హెచ్చు పాటదారునిగా నిలిచి టెండర్ ను దక్కించు కొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, మున్సిపల్ ఇంజనీర్ పినప శ్రీకాంత్,ఆర్వో రాంప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనీ బహిరంగ వేలం ప్రక్రియను పర్యవేక్షి ంచారు.

# భట్టిప్రోలులో శ్రావణ మాసం పూజలు

**భట్టి ప్రోలు(రేపల్లె), ఆగస్టు 14, ప్రభాతవార్త:** శ్రావణ మాసం సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మి దేవిగా భావించి శుక్రవారం అర్చకులు ఎం.దుర్గాప్రసాద్ శర్మ,అగ్నిహోత్రం నరసింహ శ్రీనివాస్‌లు పూజా కార్యక్రమాలు



నిర్వహించారు.శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎం.ఉమామహేశ్వరి,ఎం.శైలజకుమారి,కె.అనూష,కె.యశోదాదేవి,శశికళ,ఎం.లక్ష్మీప్రణతి,బి.అరుణకుమారి,ఎం.ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

# కీటక జనితవ్యాధుల పై విద్యార్థులకు అవగాహన

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్టు14(ప్రభాతవార్త):**

నాజర్ పేట లోని దొడ్డపనేని ఇందిర మున్సిపల్ స్పెషల్ ఎలిమెంటరీ స్కూల్ నందు, శుక్రవారం కీటక జనితవ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని తెనాలి




మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమోళి నిర్వహించారు.దోమల వలన మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు వ్యాధులువస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వర్షాకాలం దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న వర్షపునీటిలో మడ్డి ఆయిల్ కానీ, వాడిన వంట నూనెను కానీ పిచికారి చేసినట్లయితే దోమల వృద్ధిని

నివారించవచ్చున్నారు. గృహాలలో నిల్వ ఉన్న నీటిలో డెంగ్యూ వ్యాధికి సంబంధించిన ఏడీస్ ఈజిప్టై అనే దోమలు అభివృద్ధి చెందుతాయని కావున ప్రతి శుక్రవారం వారానికి ఒకసారి తప్పకుండా నీటి నిల్వలను పారబోయాలని, ఈ విషయాలను విద్యార్థులు మీ తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు, ఇరుగుపొరుగు వారికి తెలియజేయాలని తెనాలి పట్టణ సబ్ యూనిట్ ఆఫీసర్ అందెబాలచంద్రమోళి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శీమకుర్తి శివనాగరాణి, ఉపాధ్యాయులు ఊసపర్తి సీతారామయ్య మలేరియా సూపర్వైజర్ బండారు మల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ ఆలావేణుగోపాల్, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి తన్నీరు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకోనలో తెదేపా ప్రచారం

**భట్టి ప్రోలు(రేపల్లె), ఆగస్టు 14, ప్రభాతవార్త:**


వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు ఆదేశాల ప్రకారం శుక్రవారం భట్టి ప్రోలు మండలంలోని పల్లెకోనలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.రెండేళ్ళ సుపరిపాలన,అభివృద్ధి,సంక్షేమం కరపత్రాలను పంపిణీ



చేశారు.ప్రభుత్వ విధానాలపై ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ రావూరి నవీన్,కో కన్వీనర్ పురమా నాగరాజు,యూనిట్ క్లస్టర్ కో కన్వీనర్,మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు,బొల్లెద్దు పాపారావు, చిక్కాల భాస్కరరావు,మల్లోలు నాంచారమ్మ,శేరు సుందరయ్య, పురమా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగస్త్యేశ్వర స్వామివారికి బంగారు హారం బహుకరణ..

**ప్రత్తిపాడు (కాకుమాను), ఆగస్టు 14, ప్రభాతవార్త :** కాకుమాను మండల కేంద్రంలోని అగస్త్యేశ్వర స్వామివారికి ఓ భక్తుడు ఖరీదైన బంగారు హారం కానుకగా శుక్రవారం దేవస్థాన కమిటీ సభ్యులు, ఈవో సమక్షంలో అందజేశారు. వివరాల్లోకెళ్తే హైదరాబాదుకు చెందిన కోమటినేని రాహుల్ శ్రీశ్రీశ్రీ అగస్త్యేశ్వర స్వామి వారిపై ఉన్న భక్తిభావంతో 100 గ్రాముల బంగారు హారాన్ని బహుకరించారు. ఈ హారాన్ని ప్రత్యేక సందర్భాల్లో స్వామివారలకు ప్రత్యేక అలంకరణకు వినియోగించాలని కోరారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ ఆచార ప్రకారం అధికారులు అంతరాలయంలో స్వామివారి దర్శనం కల్పించి, వారి గోత్రనామాలతో పూజలు జరిపించారు. స్వామివారి దర్శనం తర్వాత పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఈవో దాతను సాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ..100 గ్రాముల బంగారు హారాన్ని సమర్పించడం అనేది అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన విశేష కార్యమన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో భక్తులు ఇలాంటి కానుకలను సమర్పిస్తుంటారని వివరించారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు బోర్డు నెంబర్లు, ఆలయ ఈవో, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏటుకూరులో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి.

**ప్రత్తిపాడు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలంలోని ఏటుకూరు గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకల సందర్భంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు పలుకుతూ హర్ ఘర్ తిరంగా ర్యాలీని జనసేన పార్టీ నేతలు,



పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొరపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర లేబర్ బోర్డు మెంబర్ చింతా రేణుక రాజు, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ..స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి భారతీయుడు తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ఆదేశం మేరకు ఆగష్టు 14,15 తేదీలలో ప్రజలు తమ ఇళ్ళపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి పౌరుడు దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటే విధంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవాలని తెలియజేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని, సమగ్రతను కాపాడే దిశగా ప్రతి భారతీయ పౌరుడిలో జాతీయతా భావాన్ని పెంపొందించేందుకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని, వందేమాతరం గీతాన్ని గౌరవిస్తూ భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తిని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరారు. అనంతరం స్వాతంత్ర్య సమరంలో అశువులు బాసిన మహనీయులను స్మరించుకుంటూ ఘననివాళులు అర్పించారు. 200 మీటర్ల జాతీయ జెండాను గ్రామ ప్రధాన వీధుల్లో రెపరెపలాడించారు.కార్యక్రమంలో జనసేన పార్టి నాయకులు దేగల ఉదయ్ చంద్రరావు, యస్.శ్రీనివాసరావు, దాసరి వాసు, యన్.నవీన్, 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాసరి లక్ష్మి దుర్గ, ప్రధానోపాధ్యాయులు కె.బసవలింగరావు, జి.సత్యప్రభ, ఏ.వేణుగోపాల్, యం.డి.హసినా, కె.శ్రీనివాసరావు, యన్. మారుతి, సి.హెచ్.పద్మావతి, యస్.రాజ్యలక్ష్మి, పాఠశాల పిఈటి, పాల్గొన్నారు.

# పార్క్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచండి : మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 14(ప్రభాతవార్త):**

ప్రజలకు ఆహ్లాదం కల్గించే పార్కులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పట్టణం లోని సుల్తానాబాద్ మార్కెట్ యార్డు ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో చెత్త ఉండడాన్నీ గమనించి వెంటనే తొలగించాలని సానిటరీ సెక్రటరీని ఆదేశించారు. యార్డ్ ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఐతనగర్ లోని పార్కును సందర్శించి, పార్కు నిర్వహణను పరిశీలించి పార్క్ సూపర్వైజర్ కు పలు సూచనలు చేశారు .పార్క్ ఆవరణ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని చెప్పారు. కమీషనర్ వెంట శానిటరీ సెక్రెటరీ గీతిక, పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు అవగాహనలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 14,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15 ఉదయం 9.30గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడతాయని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరవుతారని,80సంవత్సరాలు దాటిన ముగ్గురు సీనియర్ సిటిజన్స్‌కి సత్కార కార్యక్రమం,దేశభక్తి గీతాలాపన కార్యక్రమాలు స్వాతంత్ర్య దినోత్సవ సందేశాలు ఉంటాయన్నారు.అవగాహన సంస్థ సభ్యులందరూ భాద్యతగా ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** పట్టణ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ర్యాలీ ఆర్టీసి డిపో నుండి బయలుదేరి, తెలగపాలెం, రామమందిరం సెంటర్, తాలూకా, గాంధీబొమ్మ సెంటర్, ఎస్పీపీరోడ్డు మీదుగా సాగింది. బిజెపి నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యరకమంలో బిజెపి నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, కలపాల శ్రీనివాసరావు, పరాశరం రంగవల్లి, కలపాల విజయలక్ష్మి, పాతూరి సోమేశ్వరరావు, పూల సుబ్రమ్మణ్యం, హరిబాబు, ఆకాష్, ఆరె వెంకట్రావు, కోటి వెంకటేశ్వర్లు, గురుబాలు, చిలకపాలి లక్ష్మణ్‌రామాచార్యులు, గండు శ్రీనివాసరావు తదితరులున్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలి

## - ఎమ్మెల్యే అరవింద బాబు

**నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల అధికారులు జారీ చేసే హియరింగ్ నోటీసులకు ప్రతి ఓటరు సాధారణ ఓటరుగా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తన ఓటరు వివరాల్లో సవరణ చేయించుకున్నానని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం



తప్పనిసరిగా స్పందించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే అరవిందబాబు నరసరావుపేట మున్సిపాలిటీ కార్యాయానికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనను కలిసి తన ఓటరు ధ్రువీకరణ ఫారాన్ని సమర్పించారు. తన ఓటరు కార్డులో తండ్రి పేరు విషయంలో ఉన్న చిన్నపాటి పొరపాటును సరిచేసుకు నేందుకు అధికారులు జారీ చేసిన హియరింగ్ నోటీసు మేరకు స్వయంగా కార్యాలయానికి హాజరై సవరణ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఒక హియరింగ్ నోటీసు అందిన ఓటరు స్వయంగా అధికారుల ఎదుట హాజరై అవసరమైన సవరణలు చేయించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎమ్మెల్యే అయినా, ఎంపీ అయినా ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. హియరింగ్ నోటీసులు అందిన ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే డా.అరవిందబాబు కోరారు.

# ఎన్ఈసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ భాషకు పీహెచ్‌డీ

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల (ఎన్ఈసీ) ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న షేక్ జుబేర్ బాషా పీహెచ్‌డీ ప్రొవిజనల్ పట్టా సాధించారు. విట్ఏపీ యూనివర్సిటీకి చెందిన ఎంబెడెడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ విభాగంలో "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ యాన్ అటానమస్ ఎలక్ట్రిక్ వెహికల్ యూజింగ్ ట్రాఫిక్ డెన్సిటీ స్పీడ్ రెగ్యులేషన్" అనే అంశంపై డా. సామినేని పెద్ద ఆష్ట, అసోసియేట్ ప్రొఫెసర్, విట్ఏపీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరిశోధన



చేశారు. పరిశోధన విజయ వంతంగా పూర్తి చేసినందుకు విట్ఏపీ యూనివర్సిటీ ఆయనకు పీహెచ్‌డీ ప్రొవిజనల్ పట్టాను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, సెక్రెటరీ మిట్టపల్లి రమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, డి. సునీల్ , ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డా. వి. వెంకటరావు తదితరులు షేక్ జుబేర్ బాషాను అభినందించారు.

# తెనాలి హెల్త్ హాస్పిటల్‌లో నూతన క్యాథ్ ల్యాబ్, కార్డియాక్ ఐ.సి.యు ప్రారంభించిన మంత్రి మనోహర్

**తెనాలి ఆగస్ట్ 14(ప్రభాతవార్త):** ప్రజలకు మెరుగైన గుండె వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, తెనాలి శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం తెనాలి పట్టణంలోని తెనాలి హెల్త్ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్



ల్యాబ్, కార్డియాక్ ఐ.సి.యు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మనోహర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్, కార్డియాక్ ఐ.సి.యు విభాగాలను పరిశీలించిన మంత్రి మనోహర్, ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన వైద్య సదుపాయాలు, అత్యవసర గుండె చికిత్స సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గుండె సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు సకాలంలో వైద్యం అందించడం అత్యంత కీలకమని, తెనాలి ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో మెరుగైన కార్డియాక్ వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. అత్యవసర సమయంలో రోగులకు వేగంగా స్పందించి, నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి

## -కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్

**పొన్నూరు, ఆగస్టు 14,(ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తరాఖండ్ బహిరంగ సభ తర్వాత అక్కడి బిజెపి శ్రేణులు సభావేదిక స్థలాన్ని శుద్ధి చేయడం ద్వారా బిజెపి దేశంలోని యావత్ దళిత జాతిని



అవమానించిందని, అందుకు బిజెపి దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ డిమాండ్ చేశారు. ఉన్మాద వైఖరితో బిజెపి నాయకులు రెచ్చిపోవడం ఇది కొత్తకాదన్నారు. 150సంవత్సరాల జాతీయ పార్టీ, జాతీయ అధ్యక్షుడికే ఇలా జరిగితే దేశంలోని మెజార్టీ జనాభా ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇది ఖర్గే ఒక్కడికే జరిగిన అవమానం కాదని దేశంలోని ప్రతి దళితుడికి జరిగిన అవమానమన్నారు. దేశంలో రెండు రాజ్యాంగ వ్యవస్థలు ఉన్నాయని, ఒకటి బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వ్యవస్థ పరిరక్షణ ధ్యేయమైతే మరొకటి ఆర్ఎస్ఎస్ ప్రేరేపిత మనువాద రాజ్యాంగమన్నారు. 2014నుంచి ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం దేశంలో వాడుకింద నీరులా విస్తరిస్తు నేడు దేశం గత 80ఏళ్ళుగా నమ్మకమైన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందన్నారు. మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠిన చట్టాలను చేయాలని డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## -ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి



బాబూరావు పిలుపునిచ్చారు. గ్రీన్ గుంటూరు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో పొలాల్లో మొక్కలను నాటాలని అంతేకాకుండా వాటిని పెంచే వరకు బాధ్యత తీసుకోవాలని కోరారు. టిడిపి జిల్లా రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎక్కడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు అవసరమైన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పసుపులేటి సీతారామయ్య, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మండె వెంకటేశ్వరరావు, గడిపిశెట్టి రామకృష్ణ, ఏపిఐ సుభాషిణీ, పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ స్ఫూర్తితో కూడిన ఆకృతులు హర్షణీయం

**గుంటూరు విద్య ఆగస్టు 14 ప్రభాతవార్త :** వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని రూపొందించిన ప్రత్యేక ప్రచారంలో కృతి శెట్టి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆదిత్య బిర్లాకు ఇండ్రియా బ్రాండ్ అంబాసిడర్‌గా కృతి శెట్టి నియామకం జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలతో ఆమెకున్న సాంస్కృతిక అనుబంధం, యువతలో ఉన్న ఆదరణ దృష్ట్యా ఈ బాధ్యతకు ఆమెను ఎంపిక చేసినట్లు సంస్థ తెలిపింది. పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఇండ్రియా రూపొందించిన ప్రత్యేక టెంపుల్ జ్యువెలరీ కలెక్షన్‌లో నక్షాషీ పనితనం, లక్ష్మీదేవి ప్రతిరూపాలు, కమలాలు, నెమళ్ళు, కాసుల డిజైన్లతో పాటు ఆలయ స్ఫూర్తితో కూడిన ఆకృతులను సమకాలీన శైలిలో రూపొందించారు. స్టేట్‌మెంట్ నెక్లెస్‌లు, చెవిపోగులు, గాజులు, దండ వంకీలు, వడ్డాణాలు, ఉంగరాలు ఈ కలెక్షన్‌లో ఉన్నాయి.

# రాష్ట్రస్థాయి ఉమెన్ కబాడీ పోటీలకు తిరుమల విద్యార్థులు ఎంపిక

**నరసరావుపేట టౌన్,ఆగస్టు 14ప్రభాతవార్త :** అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడల విభాగంలో భాగంగా నిర్వహించిన అండర్ 23 ఉమెన్స్ కబాడీ పోటీలలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. వివరాలను విద్యార్థుల అభినందన కార్యక్రమంలో శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ తెలియజేశారు. స్థానిక వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ పోటీలను నిర్వహించినట్లు వారు వివరించారు. తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పి ప్రశాంతి, నిషా యాదవ్ లు ఈ పోటీలలో మంచి ప్రతిభ చూపటంజరిగింద న్నారు. నిర్వాహకులు రాష్ట్రస్థాయి కబాడీ పోటీలకు తమ విద్యార్థులు ప్రశాంతి, నిషా



యాదవ్ ను ఎంపిక చేశారని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 19వ తేదీన తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయిలో పోటీలలో పాల్గొంటారని వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణతో పాటు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ హనుమంతరావు లు అభినందించారు.

# రాష్ట్ర స్థాయి షటిల్ పోటీలకు ఎం.ఏ.ఎం ఫార్మసీ విద్యార్థులు ఎంపిక

**నకరికల్లు, ఆగస్టు 14 ప్రభాతవార్త :** అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడల విభాగంలో భాగంగా నిర్వహించిన అండర్23 షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో నరసరావుపేట ఎం.ఏ.ఎం ఫార్మసీ కళాశాల విద్యార్థులు పి. యామిని, రమ్యల జోడీ ప్రథమ స్థానంలో నిలిచారు. వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 19వ తేదీన తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రోత్సహించి, శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు కే. సన్నీ డేనియల్‌ను కళాశాల



యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం ఆర్ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రసాద్‌రావు వివరాలు తెలిపారు. విద్యార్థులను అభినందిస్తూ, క్రమశిక్షణతో పాటు పట్టుదలను ప్రశంసించారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్‌లు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రీడలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులు చదువుతోపాటు ఇతర కార్యకలాపాల్లోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం తమ సంస్థ నిబద్ధత అని వారు తెలిపారు.

# ఏపీని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు సీఎం చంద్రబాబు కృషి

## -తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య

రసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ఆయన ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వం పి4 విధానం ద్వారా వివిధ వర్గాల ప్రజలను ఆదుకునేందుకు కృషి చేస్తోందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో సీఎం చంద్రబాబు నాయుడు,



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో నరసరావుపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో కొనసాగుతోందని కొల్లి బ్రహ్మయ్య పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు రోజుకు 20 గంటలకు పైగా శ్రమిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య విజ్ఞప్తి చేశారు.

# 1కే ఫ్రీ సిమ్.. బీఎస్ఎన్ఎల్ ఫ్రీడం 2.0 ఆఫర్

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు"ఫ్రీడం 2.0 ఆఫర్ ప్లాన్" పేరుతో బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఇందులో భాగంగా నీళిది1 ఆఫర్‌ను మరోసారి రీలాంచ్ చేశారు. కేవలం రూ.1కే ఫ్రీ సిమ్‌తో పాటు రోజుకు 1 జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు 24 రోజుల పాటు అందించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్ 12082026 నుంచి 12092026 వరకు అందుబాటులో ఉంటుంది. నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట ప్రాంతాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త బీఎస్ఎన్ఎల్ సిమ్ పొందాలని డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్, నరసరావుపేట) గుంటుపల్లి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా బీఎస్ఎన్ఎల్ నీగిగిబీ (ఫైబర్) వినియోగదారుల కోసం కూడా ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. రూ.499 ప్లాన్‌పై మొదటి క్యాలెండర్ నెల ఉచితంగా లభించడంతో పాటు, తదుపరి మూడు నెలలకు నెలకు రూ.100 చొప్పున డిస్కౌంట్ అందించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఈ ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చంద్రశేఖర్ కోరారు.

# గంజాయ్ కేసులో ముద్దాయికి శిక్ష

**నరసరావుపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:** గంజాయ్ కేసులో ముద్దాయికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు వన్టౌన్ సిఐ ఫిరోజ్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మొదటి అదనపు గుంటూరు కోర్టు జడ్జి సత్యవతి ముద్దాయి కొలికి చిరంజీవికి 4 సంవత్సరాల శిక్ష, పది రూపాయల జరిమానా విధించారన్నారు. 2017లో ఎస్సై ఏడుకొండలు, కానిస్టేబుల్స్ నరసింహారెడ్డి, శ్రీరామ్ ప్రసాదులు చిరంజీవిని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తును ఎస్సై నారాయణ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సిహెచ్ అశోక్ వాణి వ్యవహరించినట్లు సీఐ ఫిరోజ్ తెలిపారు. సిబ్బందిని డి.ఎస్.పి హనుమంతరావు అభినందించారు.

# చేతబడి భయంతో రూ.19 లక్షలు తిరిగిచ్చిన దొంగ!

**నరసరావుపేట క్రైమ్, ఆగస్టు 14 ప్రభాతవార్త ::** పట్టణంలోని బాలాజీ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన చోరీ కేసులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. గత నెలలో జక్కిరెడ్డి ఆదినారాయణరెడ్డి దంపతుల ఇంట్లో సుమారు 81 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20.50 లక్షల నగదు చోరీకి గురయ్యాయి. చోరీపై పోలీసులు దర్యాప్తు చేస్తున్న సమయంలో, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి ముందు సంచిలో రూ.19 లక్షల నగదుతో పాటు ఓ లేఖను వదిలి వెళ్లారు. "ఇది నా వాటాకు వచ్చింది.. తిరిగి ఇస్తున్నాను. బంగారం రాదు.. మిగతా డబ్బు ఖర్చు చేసుకున్నాం. కేసు జోలికి వెళ్లవద్దు.. చేతబడి చేయించవద్దు" అంటూ లేఖలో పేర్కొన్నారు. లేఖ, నగదును వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. అపార్ట్‌మెంట్‌లోని అనుమానితుల చేతిరాతను సేకరించి లేఖతో పోల్చే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కొల్లూరు మండల జడ్పిటిసి మృతి



**కొల్లూరు, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :** కొల్లూరు మండలానికి చెందిన వైసీపీ జడ్పిటిసి చొప్పర సుబ్బారావు (70)అనారోగ్యంతో మృతి చెందారు. సుబ్బారావు భౌతికకాయాన్ని కొల్లూరు ఇన్‌చార్జి ఎంపీడీవో నిరంజన్‌రావు సందర్శించి నివాళులర్పించారు. నిరంజన్‌రావు మాట్లాడుతూ సుబ్బారావు కొంత కాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. వైసిపి వైఎస్ ఎంపీపీ మురాల రాంబాబు సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు.

# ఆజాద్ ఇండియా డ్రాయింగ్,హ్యాండ్ రైటింగ్ పోటీలు

**గుంటూరు విద్య, ఆగస్టు 14 ప్రభాతవార్త** డా. శామా సుల్తానా ఆధ్వర్యంలోని హోప్ విన్ హాస్పిటల్స్ - సలామ్ నమస్తే గుంటూరు సొసైటీ ఆధ్వర్యంలో "ఆజాద్ ఇండియా" డ్రాయింగ్ మరియు హ్యాండ్ రైటింగ్ పోటీలు ఆగస్టు 7, 8 తేదీల్లో గుంటూరులోని ఆరు పాఠశాలల్లో నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్, జవహర్ స్కూల్, అక్సా స్కూల్, ఏపీఆర్ఎస్ స్కూల్‌తో పాటు రెండు ఉర్దూ పాఠశాలల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 450



మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డ్రాయింగ్ పోటీ విజేతలలో ప్రథమ బహుమతి నీ అఖిల్( అక్సా స్కూల్) అందుకున్నారు. ద్వితీయ బహుమతి లాస్య ( వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్), తృతీయ బహుమతి నిహాల్( ఉర్దూ స్కూల్,) దారియా వాలి అందుకున్నారు. కేటగిరి టు లో ప్రథమ బహుమతి అబ్దుల్ వహీద్ ( అక్సా స్కూల్), ద్వితీయ బహుమతి వసుంధర (ఏపీఆర్ఎస్ స్కూల్)తృతీయ బహుమతి ఎస్‌కే. షాహిద్ (జవహర్ స్కూల్)కేటగిరీ - 3 కింద ప్రథమ బహుమతి సంధ్యాబాయి (ఏపీఆర్ఎస్ స్కూల్) ద్వితీయ బహుమతి అఫీఫా ( జవహర్ స్కూల్)తృతీయ బహుమతి మాలక్ష్మి ( వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్) లు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, చందు శంభశివరావు, బుల్లెట్ భాస్కర్ తదితరులు, అలాగే జబర్దస్త్ టీమ్ సభ్యులు హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించి, వారిని సత్కరించారు. కార్యక్రమంలో 800 మందికి పైగా తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లూరు, ఆగస్టు 14 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వేమూరు శాసన సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తొలుత విద్యార్థులతో కలిసి బస్టాండ్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలు, వినతులు అభ్యర్థనలు స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగ రెవెన్యూ, పంచాయితీరాజ్, తాగునీరు,



రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించడమే మీ కోసం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, రపజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీవో నిరంజన్‌బాబు, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ పూర్ణకుమారి, వివిధశాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీబామ్ వారిచే విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

**మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మంగళగిరి శాస్త్రీబామ్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణ పరిధిలోని అన్ని మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 2 లక్షల రూపాయల విలువగల ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (జి.ఆర్) ఆవరణలో శుక్రవారం జరిగినఈ కార్యక్రమానికి టి.టి.డి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ



దేవి ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని శాస్త్రీబామ్ ఎం.డి ఉక్కడపు విద్య తెలిపారు. విద్యార్థుల చదువుకు చిన్న సహాయం అందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి. ఉషాకుమారి, ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి. కుమారి, బి.హెచ్.ఎల్ యు.పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఒ. ఏడుకొండలు, శాస్త్రీబామ్ ప్రతినిధులు రామనాథం వీరభద్రరావు తో పాటు పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం

**మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో అవయవ దానంపై అవగాహన కార్యక్రమాన్ని



శుక్రవారం నిర్వహించారు. కళాశాల ఫార్మకాలజీ, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, ఆల్ ఇండియా బాడీ అండ్ ఆర్గన్ డోనర్స్ అసోసియేషన్ సహకారంతో, జాతీయ సేవా పథకం మద్దతుతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఒక నిర్ణయం - అనేక ప్రాణాలకు ఆశ" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అవయవ దానం యొక్క ప్రాముఖ్యత, అవయవ దానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం, సమాజంలో అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్, మణిపాల్ హాస్పిటల్ డా. మనోజ్ కుమార్ హాజరై అవయవ దానం ప్రాముఖ్యతను వివరించారు.

అవయవ దానం ప్రాముఖ్యతను తెలియజేసే ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ డా. మనోజ్ కుమార్ ఫోటో ప్రదర్శనను ప్రారంభించి, అవయవ దానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం, అవయవ దానం యొక్క సామాజిక ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సావిత్రీబాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఆల్ ఇండియా బాడీ అండ్ ఆర్గన్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. రాధా రాణి, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రెవ. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి, ఫార్మకాలజీ, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగాధిపతి డా. ఎస్.కె. ఫైజాన్ అలీ, బి.ఫార్మసీ విభాగాధిపతి డా. ఎం. సుధీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నరేష్ బాబు, పీజీ కోఆర్డినేటర్ డా. లక్ష్మయ్య, డా. జోయెల్ నోథెమ్, డా. మహర్షి, డా. ప్రణీత, అలేఖ్య, శాంతి, శ్రీమతి కృష్ణవేణి, లక్ష్మీ శాంత, గుంటూరు జిల్లా ఏఐ బిఒ డిఏ కార్యదర్శి కె. నర్మద తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో జూపూడి రంగరాజుకు సముచిత స్థానం

**గుంటూరు విద్య ఆగస్టు 14 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు .పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పోరాటం, రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు. ఈ రాష్ట్ర కార్యవర్గంలో గుంటూరుకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులయ్యారు. పార్టీ పరంగా ఆయన విస్తృతమైన సేవలను అందిస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సీనియర్ నాయకురాలు యడ్లపాటి స్వరూపరాణి సీనియర్ నాయకులు



పాలపాటి రవికుమార్ లను నియమించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ జాతీయ స్పైసెస్ డైరెక్టర్ కొత్తూరి వెంకట సుబ్బారావు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ పలువురు బిజెపి నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్.వి.ఆర్‌జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**గుంటూరు విద్య ఆగస్టు 14 ప్రభాతవార్త** ప్రతి పౌరుడు తమ ఇంటిపై సగర్వంగా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని సందేశం అందించారు. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా



ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తి నినాదాలు చేస్తూ తిరంగా ర్యాలీని నిర్వహించారు. కళాశాల ఆవరణం నుండి పరిసర ప్రాంతాల మీదుగా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారతదేశ జాతీయ జెండా, స్వేచ్ఛ, సార్వభౌమత్వం, ఐక్యత, పురోగతి, త్యాగాలకు సూచిక అని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ గొప్పతనాన్ని వర్ణించడానికి జాతీయ జెండా ఒక అద్భుత సందేశాత్మక చిహ్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల యెన్.సి.సి మరియు యెన్.ఎస్.ఎస్ ఆఫీసర్స్, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

15-08pg10exHMNWJQEAB_15-08pg10exHMNWJQEAB.qxd 15/Aug/26 1:04 AM Page 1



# నేటి నుండి శ్రీలంకతో కీలకపోరు





**న్యూఢిల్లీ:** శ్రీలంక గడ్డపై ఈ నెల 15 నుండి టెస్టు సిరీస్ ఆడేందుకు భారత జట్టు సిద్ధమైంది. అయితే ఈసారి టీమిండియాకు ఇది కేవలం ఒక ద్వైపాక్షిక సిరీస్ మాత్రమే కాదు, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్‌కు శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్ అత్యంత కీలకం కానుంది. ఈ నెల 15 నుంచి గాలే వేదికగా ప్రారంభమయ్యే ఈసిరీస్‌లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు తప్పక మెరుగైన ఫలితం సాధించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 5వస్థానంలో ఉన్న టీమిండియాకు ఇక్కడ ప్రతి మ్యాచ్ గెలవడం అత్యంత కీలకంగా మారింది. దక్షిణాఫ్రికాతో జరిగిన గత సిరీస్‌లో 2-0 తేడాతో ఓడిపోవడంతో భారత్ పాయింట్ల పట్టికలో 5వ స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం ఫైనల్ బెర్త్ రేసులో ముందుండాలంటే శ్రీలంకను వారి సొంత గడ్డపై 2-0తో క్లీన్ స్వీప్ చేయడం ఒక్కటే మార్గం. ఈ సిరీస్ ముగిసిన వెంటనే భారత్ సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో 2 టెస్టులు, ఆతర్వాత ఆస్ట్రేలియాతో 5టెస్టుల సుదీర్ఘ బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ ఆడాల్సి ఉంది. అందుకే లంకపై విజయం సాధించి ఆత్మవిశ్వాసాన్ని నిలుపుకోవడం టీమిండియాకు ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో ఇక శ్రీలంక మ్యాచ్‌లో టీమిండియా వ్యూహాత్మకంగా ముందుకెళుతోంది. టీమిండియాలో కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా బరిలోకి దిగనుండగా, మూడో స్పిన్నర్ కోసం మానవ్ సుతార్, సరాన్ష్ జైన్ మధ్య పోటీ నెలకొంది. ఆఫ్ స్పిన్‌కు ప్రాధాన్యత ఇస్తే సారాన్ష్ జైన్ బరిలోకి దిగుతాడు. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగనున్నారు. అయితే ప్రసిధ్ కృష్ణకు గుర్నూర్ బ్రార్‌తో పోటీనెలకొంది. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ రేస్‌కు డూ ఆర్ డై

గాయంతో దూరమైన సాయి సుదర్శన్ స్థానంలో దేవదత్ పడిక్కల్ ఆడనుండగా, ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ బరిలోకి దిగనున్నారు. అలాగే నాలుగు, ఐదు స్థానాల్లో శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ ఆడనున్నారు. అయితే ఆరో స్థానంలో ఎవర్ని ఆడిస్తారు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ స్థానం కోసం సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. స్పిన్‌ను సమర్థవంతంగా ఆడే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. సర్ఫరాజ్ ఖాన్‌వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. కాగా 2008లో 2-1తో సిరీస్ గెలిచిన శ్రీలంక, ఆతర్వాత గత 18 యేళ్లుగా భారత్‌పై ఒక్క టెస్టు సిరీస్ కూడా గెలవలేకపోయింది. ఈ సారి ఎలాగైనా ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేయాలని చూస్తోంది. శ్రీలంక మ్యాచ్‌ను సమం చేసినా లేదా గెలిచినా టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ కల తీవ్రంగా దెబ్బతింటుంది.



# డ్యూరాండ్ కప్.. క్వార్టర్ ఫైనల్స్‌కు జంషెడ్‌పూర్

**న్యూఢిల్లీ:** డ్యూరాండ్ కప్ 2026 గ్రూప్ సి చివరి మ్యాచ్‌లో, జంషెడ్‌పూర్ ఎఫ్‌సి ద్వితీయార్థంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎఫ్‌టిపై 6-0 తేడాతో ఘన విజయం నమోదు చేసింది. నాలుగో నిమిషంలో రెడ్ మైనర్స్ తరఫున రేనియర్ ఫెర్నాండెజ్ తొలి గోల్ చేయగా, విరామం తర్వాత 17 యేళ్ల లామ్‌సాంగ్‌జువాలా రంగంలోకి దిగాడు. ఈ యువ ఆటగాడు రెండుసార్లు గోల్ చేయగా, అమన్ సి.కె. జంషెడ్‌పూర్ తరఫున నాలుగో గోల్ చేశాడు. ఆ తర్వాత 80వ నిమిషంలో లామ్‌సాంగ్‌జువాలా తన హ్యాట్రిక్‌ను పూర్తి చేయగా, రాయన్ సి.ఆరో గోల్‌తో ఈ ఘన విజయాన్ని ఖాయం చేశాడు. దీంతో జంషెడ్‌పూర్ క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించింది. అలాగే షిల్లాంగ్‌లో జరిగిన గ్రూప్‌ని చివరి మ్యాచ్‌లో, షిల్లాంగ్ లాజోంగ్, లాంగ్స్‌నింగ్ జట్లు 3-3తో ఆసక్తికరమైన డ్రాను నమోదు చేశాయి. ఈ ఫలితంతో, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలవడానికి అవసరమైన పాయింట్‌ను లాజోంగ్ దక్కించుకుంది. తొలి అర్ధభాగంలో లాజోంగ్ ఆధిపత్యం చెలాయించి, బ్రెజిలియన్ ఫార్వర్డ్ జోవో మొరైస్ రెండు గోల్స్ చేయడంతో 2-0 ఆధిక్యంతో వెళ్ళింది. లాంగ్స్‌నింగ్ బలంగా స్పందించి, కిర్మెన్స్ ఖెమ్ ముఖిమ్, వాడజీద్ కైన్సాయ్ గోల్స్ చేయడంతో 63వ నిమిషానికి స్కోరు 2-2తో సమమైంది. 82వ నిమిషంలో ఎవర్‌బ్రైట్‌సన్ సానా ద్వారా లాజోంగ్ మళ్లీ ఆధిక్యాన్ని సాధించింది. అయితే స్టాపేజ్ టైమ్‌లో సయ్యద్ అహ్మద్ గోల్ చేసి స్కోరును 3-3తో సమం చేయడంతో డ్రాను ఖాయం చేసుకుంది.

### మహిళల ఆసియా కప్, ఆసియా క్రీడల నుంచి..

# జెమిమా రోడ్రిగ్స్ నిష్క్రమణ

## ఆమె స్థానంలో ప్రతీకా రావల్





**న్యూఢిల్లీ:** భారత బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ రాబోయే మహిళల ఆసియా కప్, మహిళల ఆసియా క్రీడల టోర్నమెంట్లకు దూరమైందని బిసిసిఐ తెలిపింది. ఆగస్టు 3వ తేదీన ఇంగ్లాండ్‌లో జరిగిన ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో ఆడుతుండగా జెమీమా రోడ్రిగ్స్ కుడికాలి తొడ కండరానికి గాయమైంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బిసిసిఐ వైద్య బృందం ఆమెను క్లినికల్‌గా పరీక్షించగా, అది తీవ్రమైన కండర చీలిక అని నిర్ధారణ అయిందని తెలిపింది. ఫలితంగా, ఆమె యుఎఇలో జరగనున్న ఎసిసి మహిళల ఆసియా కప్ మరియు జపాన్‌లో జరిగే ఆసియా క్రీడల నుంచి తప్పుకుందని స్పష్టం చేసింది. సదరన్ బ్రేవ్ ఫ్రాంచైజీ తరఫున ఇంగ్లాండ్‌లో ఆడుతున్నప్పుడు 25 ఏళ్ల క్రీడాకారిణి కండరాల గాయానికి గురయ్యిందని నివేదికలు పేర్కొన్నాయి. దీంతో ఆసియా కప్ కోసం జెమీమా స్థానంలో ప్రతీకా రావల్‌ను బిసిసిఐ మహిళల సెలక్షన్ కమిటీ జట్టులోకి తీసుకువచ్చింది. కాగా భారత్ తన ఆసియా కప్ 2026 ప్రచారాన్ని ఈనెల 30న థాయిలాండ్‌తో ప్రారంభించనుంది. ఇందుకుగాను ఆసియా కప్ టీమిండియాలో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, భారతీ ఫుల్‌మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్‌కీపర్), జి. కమలిని (వికెట్‌కీపర్), అరుంధతి రెడ్డి, ప్రేమ రావత్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, నందిని శర్మ, ప్రత్ని గౌడ్ ఉన్నారు.



# షెల్టన్‌కు కెనడియన్ ఓపెన్ టైటిల్

**మాంట్రియల్:** ఫైనల్‌లో బ్రాండన్ నకాషిమాను ఓడించడం ద్వారా బెన్ షెల్టన్ కెనడియన్ ఓపెన్ టైటిల్‌ను సాధించాడు. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో నకాషిమాను 6-3, 7-6 (4) తేడాతో ఓటమి పాల్చేసి తన తోటి ఎడమచేతి వాటం ఆటగాడైన రఫెల్ నాదల్ తర్వాత వరుసగా రెండు కెనడియన్ ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్న మొదటి వ్యక్తిగా బెన్ షెల్టన్ నిలిచాడు.
మొదటి సెట్‌లో 3-3 స్కోరు వద్ద, షెల్టన్ ఒక మెరుపు రిటర్న్ విన్నర్‌తో నకాషిమాపై తన మొదటి సర్వ్ బ్రేక్‌ను సాధించిన తర్వాత, ఆ 23 ఏళ్ల ఆటగాడిని ఆపడం ఎవరికీ సాధ్యపడలేదు.
తన ఆధిపత్య సర్వింగ్ ప్రదర్శనతో షెల్టన్ ఆట గమనాన్ని శాసించాడు. మరియు తన ఫోర్‌హ్యాండ్ షాట్లతో నిలకడగా పైచేయి సాధించాడు. ఈ అమెరికన్ ఆటగాడు మ్యాచ్ పొడవునా ఒక్క బ్రేక్ పాయింట్‌ను కూడా ఎదుర్కోలేదు. అంతేకాకుండా తాను సంపాదించిన నాలుగు బ్రేక్ పాయింట్లలో రెండింటిని సద్వినియోగం చేసుకున్నాడు. అతను బిగ్ త్రీలోని మరో సభ్యుడైన నోవాక్ జొకోవిచ్‌తో సమానంగా నిలిచి, 10 సంవత్సరాల క్రితం ఆ సెర్బియన్ తర్వాత ఒక్క సెట్ కూడా కోల్పోకుండా టోర్నమెంట్ గెలిచిన మొదటి వ్యక్తిగా నిలిచాడు.
మాంట్రియల్‌లో తోటి అమెరికన్ నకాషిమాను ఓడించడం ద్వారా, వారిద్దరి మధ్య జరుగుతున్న ఏటీపీ హెడ్2హెడ్ సిరీస్‌లో షెల్టన్ తన ఆధిక్యాన్ని 6-0కి మెరుగుపరుచుకున్నాడు. ఈ విజయంతో, ఆండీ ముర్రే (2009-10), నోవాక్ జొకోవిచ్ (2011-12) మరియు నాదల్ (2018-19) తర్వాత కెనడా టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకున్న నాల్గవ వ్యక్తిగా షెల్టన్ ఈ శతాబ్దంలో నిలిచాడు.

# 153 రన్స్ భారీ ఆధిక్యంలో బంగ్లాదేశ్

## 198 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ పట్టు బిగించింది. తంజీద్ హసన్(197 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో (101) సెంచరీతో చెలరేగడంతో రెండో రోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 110 ఓవర్లలో 6 వికెట్లకు 351 పరుగులు చేసి 153 పరుగుల ఆధిక్యంలో ఉంది. నజ్ముల్ హొస్సేన్ షాంటో(126 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకం చేజార్చుకోగా, ముష్ఫికర్ రహీమ్(55 బంతుల్లో 5 ఫోర్లతో 36), మెహ్‌దీ హసన్ మీరాజ్(73 బంతుల్లో 3 ఫోర్లతో 32 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. హసన్ మహముద్(13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(2/66), జోష్ హేజిల్ వుడ్(2/66) రెండేసి వికెట్లు తీయగా, ప్యాట్ కమిన్స్, నాథన్ లయన్ చెరో వికెట్ పడగొట్టారు. ప్రస్తుతం బంగ్లాదేశ్ 153 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు ఆటలో మరో 50 పరుగుల ఆధిక్యం సాధించి..రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను తర్వగా ఆలౌట్ చేస్తే చారిత్రాత్మక విజయం సొంతమవుతుంది. అంతకుముందు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకు ఆలౌటైంది. బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహ్మూద్(6/55) ఆరు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించగా, టస్కిన్ అహ్మద్(2/55), ఎబాడన్ హొస్సేన్ (2/39) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బ్యాటర్లలో స్టీవ్ స్మిత్(109 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 71) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు.

# బిఎస్ఎన్ఎల్ నష్టం రూ.1,280 కోట్లు





**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్‌కు తొలి త్రైమాసికంలో రూ.1,280 కోట్ల నికర నష్టం నమోదైంది. గత యేడాది ఇదే కాలంలో నమోదైన రూ.1,007 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టం మరింత పెరిగింది. ఆదాయంతో పోలిస్తే ఖర్చులు అధికంగా పెరగడం ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. మార్చి త్రైమాసికంలో నమోదైన రూ.1,419 కోట్ల నష్టంతో పోలిస్తే తాజా త్రైమాసికంలో నష్టం తగ్గింది. భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్‌ను బీఎస్ఎన్ఎల్‌లో విలీనం చేసిన నేపథ్యంలో ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక గణాంకాలను సంస్థ పునఃప్రకటించింది. బిబిఎన్ఎల్‌ను మినహాయిస్తే మార్చి త్రైమాసికంలో బిఎస్ఎన్ఎల్ నికర నష్టం రూ.1,269 కోట్లుగా ఉంది. బిఎస్ఎన్ఎల్ మొత్తం వ్యయాలు యేడాది ప్రాతిపదికన 5.5 శాతం పెరిగి రూ.7,242.5 కోట్లకు చేరాయి. ఉద్యోగుల వ్యయం 1.8 శాతం పెరిగి రూ.1,974.5 కోట్లకు చేరుకోగా, నెట్‌వర్క్ వ్యయాలు ఏకంగా 28 శాతం పెరిగి రూ.1,761 కోట్లకు చేరాయి. తరుగుదల, అమోర్టైజేషన్ వ్యయాలు 9.6 శాతం పెరిగి రూ.2,394.5 కోట్లకు చేరాయి. మరోవైపు కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 4.2 శాతం, త్రైమాసిక ప్రాతిపదికన 2 శాతం పెరిగి రూ.5,306 కోట్లకు చేరింది. కన్స్యూమర్ మొబిలిటీ విభాగం ఆదాయం ఏడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగి రూ.2,282 కోట్లకు చేరినా, గత త్రైమాసికంతో పోలిస్తే 7.5 శాతం తగ్గింది. ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్ ఆదాయం 12 శాతం పెరిగి రూ.1,736 కోట్లకు చేరింది. కన్స్యూమర్ ఫిక్స్‌డ్ యాక్సెస్ విభాగం ఆదాయం వార్షికంగా 14.5 శాతం తగ్గి రూ.1,290 కోట్లకు చేరింది.
అయితే మార్చి త్రైమాసికంతో పోలిస్తే ఈ విభాగం ఆదాయం 29.5 శాతం పెరిగింది.దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ నెట్‌వర్క్ విస్తరణను బిఎస్ఎన్ఎల్ వేగవంతం చేస్తున్న సమయంలో ఈ ఫలితాలు వెలువడ్డాయి. ఢిల్లీలో 5జీ సేవల ప్రారంభానికి కూడా సంస్థ చర్యలు చేపట్టింది. బీఎస్ఎన్ఎల్ మొత్తం మొబైల్ చందాదారుల సంఖ్య సుమారు 9.3 కోట్లుగా ఉంది.

# భారత స్టాక్ మార్కెట్లకు బ్రేక్

## రెండు వారాల లాభాల పరంపరకు తెర




**ముంబయి, ఆగస్టు 14:** భారత స్టాక్ మార్కెట్ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ 50 వరుసగా రెండు వారాల పాటు నమోదైన లాభాలకు బ్రేక్ వేశాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లలో అప్రమత్తత పెరగడం, అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో ఈ వారం మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ 50లు ఈ వారం చెరో 0.6 శాతం క్షీణించాయి. శుక్రవారం నిఫ్టీ 50 29.85 పాయింట్లు తగ్గి 24,366 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 70.71 పాయింట్లు నష్టపోయి 78,009.25 వద్ద స్థిరపడింది. విస్తృత మార్కెట్లలోనూ అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీలు చెరో అర శాతం మేర పడిపోయాయి.రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్స్, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ ఆటో, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్స్ సూచీలు ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మీడియా సూచీ మాత్రం లాభాల్లో ట్రేడైంది. అంతర్జాతీయ మార్కెట్లుఅంతర్జాతీయ మార్కెట్లు మాత్రం లాభాల్లో కొనసాగాయి. అమెరికా స్టాక్ మార్కెట్లు గురువారం రాత్రి టెక్నాలజీ, కమ్యూనికేషన్ సర్వీసెస్ రంగాల ఆధారంగా పుంజుకున్నాయి. ఎస్అండ్‌పీ 500 రికార్డు స్థాయి ముగింపును నమోదు చేసింది. శుక్రవారం ఆసియా మార్కెట్లలో ఎక్కువ భాగం లాభాల్లో ఉన్నాయి. జపాన్, దక్షిణ కొరియా మార్కెట్లు ముందంజలో నిలిచాయి. నిక్కీ 225 1.4 శాతానికి పైగా పెరగగా, టాపిక్స్ 0.8 శాతం లాభపడింది. దక్షిణ కొరియా కోస్పీ 1.4 శాతం ఎగబాకింది. అయితే చిన్న కంపెనీల సూచీ కోస్‌డాక్ 1.5 శాతానికి పైగా పడిపోయింది. ఆస్ట్రేలియాకు చెందిన ఎస్అండ్‌పీ/ఏఎస్ఎక్స్ 200 సూచీ 0.6శాతం క్షీణించింది.క్యూ1 ఫలితాలు, ముడిచమురు ధరలపై దృష్టిదేశీయ మార్కెట్ల తదుపరి కదలికకు కొనసాగుతున్న ఆర్థిక ఫలితాల సీజన్, సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్లుఅమ్మకాలు, ముడిచమురు ధరల కదలికలు కీలకం కానున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల ధోరణి, వివిధ రంగాలకు సంబంధించిన పరిణామా లను కూడా ఇన్వెస్టర్లు నిశితంగా పరిశీలించనున్నారు.తాజా సమాచారం ప్రకారం బ్రెంట్ క్రూడ్ ధర స్వల్పంగా పెరిగి బ్యారెల్‌కు 87.20 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా డాలరుతో రూపాయి మారకం విలువలు 95.43గా నిలిచాయి. బంగారం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ ఒక్కింటికి 4355 డాలర్లుగా కొనసాగింది.

# టాటా సన్స్ చైర్మన్ రేసులో ముగ్గురి పేర్లు



**ముంబయి, ఆగస్టు 14:** టాటాసన్స్‌లో కీలక నాయకత్వ మార్పునకు రంగం సిద్ధమవుతోంది. ప్రస్తుత చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తన ప్రస్తుత పదవీకాలం 2027 ఫిబ్రవరితో ముగిసిన తర్వాత తిరిగి నియమించుకోవాలని తాను కోరుకోవడం లేదని స్పష్టం చేసిన నేపథ్యంలో, తదుపరి చైర్మన్ ఎంపిక ప్రక్రియ ప్రారంభ దశలోకి ప్రవేశించింది.అయితే, ఎంపిక కమిటీ తుది కూర్పు, తదుపరి చైర్మన్‌గా పరిగణనలోకి వచ్చే పేర్లపై ఇంకా అధికారిక నిర్ణయం వెలువడలేదు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం, వర్గాల ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రక్రియ ప్రారంభ దశలోనే ఉంది.సర్ దోరాబ్జీ టాటా ట్రస్ట్ కూర్పును పరిగణనలోకి తీసుకుంటే ఎంపిక ప్యానెల్‌లో నోయెల్ టాటా, దారియస్ ఖంబాటా, భాస్కర్ భట్ ఉండే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.ఇక చంద్రశేఖరన్ తర్వాత టాటా సన్స్ చైర్మన్ పదవికి అంతర్గత అభ్యర్థులుగా పలువురు సీనియర్ టాటా గ్రూప్ అధికారులు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రాథమికంగా జెఎల్ఆర్ సిఇఒ పిబి బాలాజీ, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ శైలేష్ చంద్ర, టాటా స్టీల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ టివి నరేంద్రన్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇవి ప్రస్తుతం వర్గాల స్థాయిలో వినిపిస్తున్న ప్రాథమిక పేర్లు మాత్రమేనని, తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థుల జాబితాలో మార్పులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.

# భారత ఫారెక్స్ ఖజానా కళకళ





**ముంబయి, ఆగస్టు 14:** భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు 7తో ముగిసిన వారంలో 14.136 బిలియన్ డాలర్లు పెరిగి 707.002 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం వెల్లడించిన డేటా ప్రకారం అంతకుముందు జూలై 31తో ముగిసిన వారంలోనూ విదేశీ మారక నిల్వలు 10.512 బిలియన్ డాలర్లు పెరిగి 692.866 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.ఈ యేడాది ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 728.494 బిలియన్ డాలర్ల ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరాయి. అనంతరం మధ్యప్రాచ్య ఘర్షణలు ప్రారంభం కావడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. దీంతో ఆర్‌బీఐ విదేశీ మారక మార్కెట్‌లో డాలర్ల విక్రయాల ద్వారా జోక్యం చేసుకోవాల్సి రావడంతో వరుసగా కొన్ని వారాల పాటు నిల్వలు తగ్గాయి.
విదేశీ కరెన్సీ ఆస్తులు ఆగస్టు 7తో ముగిసిన వారంలో 9.946 బిలియన్ డాలర్లు పెరిగి 574.625 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ మారక నిల్వల్లో ఎఫ్‌సిఎ ప్రధాన భాగంగా ఉంటుంది.డాలర్లలో లెక్కించే ఎఫ్‌సీఏలో యూరో, పౌండ్, యెన్ వంటి అమెరికాయేతర కరెన్సీల విలువల్లో చోటుచేసుకునే పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావం కూడా ఉంటుంది. మరిన్ని విదేశీ మారక నిధులను దేశంలోకి ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బిఐ జూలైలో ఎఫ్‌సీఎన్ఆర్ (బి) పథకం సహా పలు చర్యలను ప్రారంభించాయి. ఈ పథకాల ద్వారా ఇప్పటివరకు దేశానికి సుమారు 40 బిలియన్ డాలర్ల విదేశీ నిధులు వచ్చినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇక దేశ బంగారం నిల్వల విలువ 3.995 బిలియన్ డాలర్లు పెరిగి 108.738 బిలియన్ డాలర్లకు చేరుకుంది.స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ ఎస్‌డీఆర్‌లు 79 మిలియన్ డాలర్లు పెరిగి 18.745 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# 9.78 శాతంగా టోకు ద్రవ్యోల్బణం



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దేశీయ టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం జులైలో 9.78 శాతంగా నమోదైంది. అంతకుముందునెలలో నమోదైన 9.87 శాతంతో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాల ప్రకారం, అన్ని వస్తువులకు సంబంధించిన టోకు ధరల సూచీ జులైలో 110.0గా ఉండగా, జూన్‌లో ఇది 110.2గా ఉంది.ప్రధాన విభాగాల్లో మిశ్రమ ధోరణి కనిపించింది. ప్రాథమిక వస్తువులు, తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం పెరగగా, ఇంధనం-విద్యుత్ విభాగంలో ద్రవ్యోల్బణం తగ్గింది.ప్రాథమిక వస్తువుల ద్రవ్యోల్బణం పెరుగుదప్రాథమిక వస్తువుల విభాగంలో ద్రవ్యోల్బణం జూన్‌లోని 7 శాతం నుంచి జులైలో 8.52 శాతానికి పెరిగింది. ఆహారేతర వస్తువుల ద్రవ్యోల్బణం 11.07 శాతం నుంచి 17.66 శాతానికి, ఖనిజాల ద్రవ్యోల్బణం 9.45 శాతం నుంచి 13.28 శాతానికి పెరిగింది. ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం స్వల్పంగా తగ్గింది. జూన్‌లో 5.49 శాతంగా ఉండగా, జులైలో 5.44 శాతంగా నమోదైంది. ఇంధనం, విద్యుత్ విభాగంలో ద్రవ్యోల్బణం జూన్‌లోని 27.41 శాతం నుంచి జూలైలో 20.05 శాతానికి తగ్గింది.ఖనిజ నూనెల ద్రవ్యోల్బణం 46.48 శాతం నుంచి 32.4 శాతానికి, ముడి చమురు, సహజ వాయువు ద్రవ్యోల్బణం 34.75 శాతం నుంచి 26.99 శాతానికి తగ్గాయి.విద్యుత్ ద్రవ్యోల్బణం మాత్రం జూలైలో 1.09 శాతానికి సానుకూలంగా మారింది. జూన్‌లో ఇది 0.76 శాతంగా ఉంది.

# 57% తగ్గిన నాట్కో ఫార్మా నికర లాభం

**ముంబయి, ఆగస్టు 14:** హైదరా బాద్‌కు చెందిన ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ నాట్కో ఫార్మా తొలి త్రైమాసికంలో నిరాశాజనక ఫలితాలను ప్రకటిం చింది. తొలి త్రైమాసికంలో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం యేడాది ప్రాతిపదికన 57 శాతం తగ్గి రూ.207 కోట్లకు చేరింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.481 కోట్లుగా నమోదైంది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం కూడా 44.7 శాతం క్షీణించి రూ.735 కోట్లకు పడిపోయింది. గత యేడాది ఇదే కాలంలో ఇది రూ.1,329 కోట్లుగా ఉంది. కార్యాచరణ పనితీరు కూడా ఒత్తిడికి లోనైంది. వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయం 67.4 శాతం తగ్గి రూ.186 కోట్లకు చేరింది. దీంతో ఎబిడిటా మార్జిన్ కూడా గత యేడాది 43 శాతం నుంచి ప్రస్తుత త్రైమాసికంలో 25.3 శాతానికి భారీగా తగ్గింది. ఇదిలా ఉండగా, తొలిత్రైమాసికంలో ఒక్కో షేరుకు రూ.1.50 మధ్యంతర డివిడెండ్ చెల్లించేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ క్యూఐపి లేదా అనుమతించబడిన ఇతర మార్గాల ద్వారా గరిష్ఠంగా రూ.2,000 కోట్ల వరకు నిధులు సమీకరించే ప్రతిపాదనకు కూడా బోర్డు ఆమోదం తెలిపింది. ఇందుకు అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు పొందాల్సి ఉంటుంది.

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!

ప్రజా ప్రకటన

ఈ ప్రకటన, శూన్య నిల్వ ఉన్న మరియు గత మూడు సంవత్సరాలకు పైగా కస్టమర్ ద్వారా ఎటువంటి లావాదేవీలు జరగని నిష్క్రియ ఖాతాదారుల కోసం జారీ చేయబడింది. తమ ఖాతాను తిరిగి సక్రియం చేసుకోవడానికి KYC పత్రాలను సమర్పించి PNB శాఖను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ ప్రకటన తేదీ నుండి ఒక నెలలోపు ఖాతాను సక్రియం చేయనట్లయితే, తదుపరి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అటువంటి నిష్క్రియ ఖాతాలను మూసివేయబడతాయి.
ఏవైనా ప్రశ్నలు/సహాయం కోసం దయచేసి మీ శాఖను సంప్రదించండి.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
తేదీ: 15.08.2026 అధీకృత సంతకందారు

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14